RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 25, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 26 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-



## లోక్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను పరామర్శించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. విజయవాడలోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవలే స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను పరామర్శించిన చంద్రబాబు, ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకుని, విధులకు హాజరు కావాలని ఆకాంక్షించారు. అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరిన గవర్నర్, చికిత్స అనంతరం కోలుకుని లోక్ భవన్‌కు తిరిగి వచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆయన్ను పరామర్శించేందుకు వెళ్లారు. ఈ భేటీ కేవలం మర్యాదపూర్వక పరామర్శ మాత్రమేనని అధికార వర్గాలు తెలిపాయి.




★ఇబ్బంది పడుతున్న వాహనదారులు, రైతులు

★సమస్యను వెంటనే పరిష్కరించాలని సీఎస్, పౌర సరఫరా అధికారులకు సీఎం ఆదేశం

★పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తో మాట్లాడిన సీఎం

★ఆయిల్ కంపెనీలు, పెట్రోల్ బంకుల యజమానులతో మాట్లాడాలని

అధికారులకు సూచన

అమరావతి: రాష్ట్రంలోని ఉమ్మడి గోదావరి, కర్నూలు, నంద్యాల వంటి జిల్లాల్లో పెట్రోల్ బంకులు ఒక్కొక్కటిగా మూతపడుతున్నాయి. 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు సీఎం చంద్రబాబు అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించి, కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగతా..2లో




## కేసీఆర్ పాలనలో భాగస్వామినైనందుకు సిగ్గుపడుతున్నా.. తెలంగాణ ప్రజలు నన్ను క్షమించాలి

హైదరాబాద్: కేసీఆర్ పాలనలో ఆశించిన ఫలితాలు రాలేదని, ఆనాడు పరిపాలించిన కుటుంబంలో తాను భాగస్వామినైనందుకు తెలంగాణ ప్రజలు తనను క్షమించాలని తెలంగాణ రాష్ట్ర సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోరారు. సామాజిక తెలంగాణ కోసం అవతలివాడు మనవాడైనా యుద్ధం చేయడానికి పాంచజన్యం పూరిస్తామని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్,




## చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ వైకాపా విషప్రచారం

- విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ ద్వారా వివరణ ఇచ్చినా వైకాపా బుద్ధి మారలేదు
- చదువుకున్న వ్యక్తికి ఆటో కొనిపెడతారట' అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- ఇలా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం"

అమరావతి: ఇటీవల తిరుపతి జిల్లాలో జరిగిన టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా ఓ లబ్ధిదారుకు సీఎం చంద్రబాబు ఇచ్చిన మిగతా..2లో

## అమెరికాతో ప్రత్యక్ష చర్చలు లేవు.. పాక్ ద్వారానే మా వైఖరి చెబుతాం: ఇరాన్




అమెరికా, ఇరాన్ మధ్య చర్చల కోసం రంగంలోకి పాకిస్థాన్

అమెరికా ప్రతినిధులను ప్రత్యక్షంగా కలిసేది లేదని స్పష్టం చేసిన ఇరాన్

ఇరాన్ నుంచి కీలక ప్రతిపాదన రాబోతోందన్న డొనాల్డ్ ట్రంప్




### మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ

- పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ

- పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు.




## ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం

### జనగణన తెలంగాణ డైరెక్టర్

- తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామన్న తెలంగాణ డైరెక్టర్
- ఒక భవనంలో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడి
- 2027 ఫిబ్రవరి నుంచి రెండో దశ జనగణన

హైదరాబాద్: జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికెరె జనాభా లెక్కల సేకరణ మిగతా..2లో




## అందుకే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బయటకు వచ్చాం: రాఘవ్ చద్దా

కేజ్రీవాల్ విధానాల కారణంగానే బయటకు వచ్చామన్న రాఘవ్ చద్దా

ఆమ్ ఆద్మీ పార్టీ ప్రస్తుతం సరైన మార్గంలో వెళ్లడం లేదని వ్యాఖ్య


పార్టీ కోసం కష్టపడిన వారు వీడాల్సి వస్తోందన్న రాఘవ్ చద్దా

## పశ్చిమ బెంగాల్‌లో రాహుల్ గాంధీ..

- వివాదం తర్వాత నేడు ఎన్నికల ప్రచారం




- కోల్‌కతా, సెరంపూర్‌లలో రెండు ఎన్నికల సభలు
- మొదట అనుమతి నిరాకరించడంతో వాయిదా పడిన ర్యాలీలు




## శ్రీహరికోటకు విక్రమ్-1 రాకెట్.. జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

- 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవడమే తెలంగాణ లక్ష్యం
- ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుంది
- రాకెట్‌ను పూర్తిగా హైదరాబాద్‌లోనే రూపొందించి, అభివృద్ధి చేయడం ఎంతో గర్వకారణం
- 2023-24, 2024-25 మధ్య ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9% అత్యధిక వృద్ధిని నమోదు చేసింది మిగతా..2లో




## మండుతున్న ఎండలు.. క్విక్ కామర్స్‌లో వీటిని తెగ ఆర్డర్ చేస్తున్నారట!

దేశవ్యాప్తంగా పెరిగిన ఎండలతో క్విక్ కామర్స్ వేదికల్లో భారీగా ఆర్డర్లు

ఐస్‌క్రీమ్‌లు, కూల్ డ్రింకులు, మామిడి పళ్ల అమ్మకాల్లో రికార్డు వృద్ధి

హైడ్రేషన్ ఉత్పత్తులు, సన్‌స్క్రీన్, ఫ్యాన్ల కోసం ఆన్‌లైన్‌లో వెల్లువెత్తిన ఆర్డర్లు

బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ నగరాల్లో అత్యధికంగా నమోదవుతున్న అమ్మకాలు

★తెలంగాణ ఆత్మను కాపాడేందుకే కొత్త పార్టీ

★ కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పింది

★ సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైంది




## కేసీఆర్ ఇప్పుడు మనిషి కాదు.. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన రారు

★తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ కోల్పోయిందని ఎద్దేవా

★కేసీఆర్ ఒక మర మనిషి అంటూ ఘాటు వ్యాఖ్యలు

తెలంగాణ: తెలంగాణ రాజకీయ యవనికపై ఒక భారీ విస్ఫోటనం సంభవించింది. బీఆర్ఎస్ పార్టీకి కొంత కాలం క్రితం రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత, తెలంగాణ రాజకీయాల్లో తన ప్రయాణాన్ని అధికారికంగా ప్రారంభించారు. తన తండ్రి కేసీఆర్ పైనే తిరుగుబాటు జెండా ఎగురవేసి సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా మిగతా..2లో

## జస్టిస్ లీసా గిల్‌తో సీఎం చంద్రబాబు భేటీ



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ లీసా గిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ లీసా గిల్‌కు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్‌లో ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఆమె ప్రమాణం చేయనున్నారు.

## కేసీఆర్ ఇప్పుడు మనిషి కాదు.. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన రారు

మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా జనసముద్రం సాక్షిగా ఆమె తన కొత్త పార్టీ 'తెలంగాణ రాష్ట్ర సేన' పేరును ప్రకటించి, రాజకీయ వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఈ బహిరంగ సభలో బీఆర్ఎస్ ను కవిత పూర్తిగా టార్గెట్ చేశారు. కేసీఆర్ నేతృత్వంలోని ఉద్యమ రథం దారితప్పిందని, సామాజిక తెలంగాణ రథచక్రం ఎక్కడో విరిగి ముక్కలైందని ఆమె ఆరోపించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి 12 ఏళ్లయినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి కేసీఆర్ ను ఉద్దేశించి కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు.. "కేసీఆర్ గారు ఇప్పుడు మన మనిషి కాదు.. ఆయనో మరమనిషి. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆయన బయటకు రారు. తెలంగాణ ఆత్మను బీఆర్ఎస్ పూర్తిగా కోల్పోయింది" అని కవిత అన్నారు. ప్రజలకు ఏ చిన్ని కష్టం వచ్చినా ఆనాటి కేసీఆర్ బయటకు వచ్చేవారని... ఈనాటి కేసీఆర్ ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో చేనేత కార్మికులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న సమయంలో వారి కోసం కేసీఆర్ జోలె పట్టిన సందర్భాన్ని కవిత ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ లో మార్పు వస్తుందేమోనని తాను చాలా కాలంగా ఎదురు చూశానని... ఆయనలో మార్పు రాకపోగా, తననే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఆత్మను కాపాడేందుకే తాను కొత్త పార్టీ పెట్టానని చెప్పారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు అంగీకరించాం

హైదరాబాద్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు , అధికార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి చిరకాల స్వప్నమైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లకు అంగీకరించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మంత్రుల బృందం సుమారు 15 గంటలు చర్చించి వారి సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల అంశాలపై ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్ సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణ, ఉద్యోగులకు 11 శాతం పీఆర్సీ ప్రకటనతో పాటు మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కార్మికులు 55 రోజుల పాటు సమ్మె చేస్తే గత ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆ రోజు సమ్మె సమయంలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వానికి శత్రుత్వం ఉండదని, వారు కూడా కుటుంబ సభ్యులే అన్నారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరికాదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మనం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ నియామకాలు, కారుణ్య నియామకాలు, సర్వీసు నుంచి తొలగించిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.

## ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన తెలంగాణకు వస్తారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఎంఎంటీఎస్ ఫేజ్-2ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌ను జాతికి అంకితం చేసే అవకాశముంది. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసే అవకాశముంది. కాగా, మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా తెలియాల్సి ఉంది.

## కేసీఆర్ పాలనలో భాగస్వామినైనందుకు సిగ్గుపడుతున్నా.. తెలంగాణ ప్రజలు నన్ను క్షమించాలి

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై ఆమె తీవ్ర విమర్శలు గుప్పించారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ ఎలా ఉందంటే, ఫామ్ హౌస్‌లో పెద్దసారు ఉండాలి, చిన్నసారు ముఖ్యమంత్రి కావాలనే విధంగా ఉందని కేసీఆర్, కేటీఆర్‌లను ఉద్దేశించి విమర్శించారు. మన యుద్ధం మూడు పార్టీలపై ఉంటుందని అన్నారు. ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేస్తామని అన్నారు. నాడు ఉపఎన్నిక కోసమే దళితబంధు ప్రకటించారని ధ్వజమెత్తారు. జీహెచ్ఎంసీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో టీఆర్ఎస్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఏ కలలతో మనం తెలంగాణను సాధించుకున్నామో అవి నిజం కాలేదని ఆమె అన్నారు. ఈరోజు నా జీవితంలో మరిచిపోలేని రోజు అని అన్నారు. తెలంగాణ భవిష్యత్తు రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పిందని విమర్శించారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైందని అన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రంలో ఏం పనులు జరగాలో కేసీఆర్ పాలనలో అవి జరగలేదని ఆరోపించారు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించామని, కానీ రైతులకు బేడీలు పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అంతా నిఘా నీడలో ఉందని అన్నారు. కేసీఆర్ పాలనలో తానూ భాగస్వామినైనందుకు సిగ్గుపడుతున్నానని, అందుకే ప్రజలను క్షమించమని కోరుతున్నానని అన్నారు. తెలంగాణ సాధించినందుకు గర్విస్తున్నాను కానీ పాలన సమయంలో తప్పులో భాగస్వామినైనందుకు ఆవేదనగా ఉందని అన్నారు. అందుకు తాను కేవలం క్షమాపణ చెబితే సరిపోదని, సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలని అన్నారు.

## ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం జనగణన తెలంగాణ డైరెక్టర్

హైదరాబాద్: జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికెరె జనాభా లెక్కల సేకరణ వివరాలను శనివారం మీడియాకు వివరించారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామని ఆమె వెల్లడించారు. ప్రతి నిర్మాణాన్ని లెక్కలోకి తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె, అద్దె భవనం ఇలా అన్నింటి గణన జరుగుతుందని వెల్లడించారు. అలాగే ఒక భవనం లేదా కాంప్లెక్స్‌లో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన మొదలయ్యేలోగా అన్నీ సిద్ధం చేస్తామని తెలిపారు. రెండో దశ జనగణనలో భాగంగా 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తామని తెలిపారు. మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కింగ్ చేస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి జనగణనకు సంబంధించిన యాప్ ద్వారా 33 ప్రశ్నలను అడిగి వాటిని పూరిస్తారని చెప్పారు. జనగణనకు సంబంధించి ఒక ఇంటి నుంచి ఒక మొబైల్ నెంబర్ తీసుకుంటామని చెప్పారు. భాషను, ఇంటి పెద్దల వివరాలు సరిగ్గా ఇవ్వాలని సూచించారు. మొబైల్ నెంబర్, భాష, ఇంటి పెద్ద పేర్లను ఒకసారి నమోదు చేస్తే, వాటిని మార్చడానికి వీలుండదని తెలిపారు.

ఏపీలోని పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత..

## రంగంలోకి దిగిన చంద్రబాబు!

మొదటి పేజి తరువాయి

కీలక ఆదేశాలు జారీ చేశారు. వరి కోతల సమయంలో డీజిల్ దొరక్కపోవడంతో యంత్రాలు పొలాల్లోనే నిలిచిపోయాయి. అటు ఆక్వా రైతులు కూడా ఏరియేటర్ల నిర్వహణకు డీజిల్ లేక తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాల వల్ల అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడంతో ఆయిల్ కంపెనీలు సరఫరాను నియంత్రించాయి. దీనికి తోడు కంపెనీలు క్రెడిట్ ఆప్షన్‌ను రద్దు చేయడం, పాత బకాయిలు ఉన్న బంకులకు స్టాక్ నిలిపివేయడం ఈ సంక్షోభానికి ప్రధాన కారణాలుగా తెలుస్తోంది. పెట్రోల్, డీజిల్ సమస్య తీవ్రతరం అవుతుండటంతో, సీఎం చంద్రబాబు రంగంలోకి దిగారు. సమస్యను తక్షణం పరిష్కరించాలని సీఎస్, పౌరసరఫరాల అధికారులను సీఎం ఆదేశించారు. పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ తో కూడా మాట్లాడారు. స్టాకు లేని బంకుల వివరాలను వెంటనే అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్ కంపెనీలు, పెట్రోల్ బంకుల యజమానులతో మాట్లాడాలని సూచించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని, వినియోగదారులు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని చెప్పారు. మరోవైపు, పెట్రోల్ స్టాక్ సమస్య ఉంటే వెంటనే ఆ బంక్ వారు 1967 టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేయాలని కమిషనర్ సూచించారు.

## చంద్రబాబు వ్యాఖ్యల్ని వక్రీకరిస్తూ వైకాపా విషప్రచారం

అమరావతి: ఇటీవల తిరుపతి జిల్లాలో జరిగిన టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా ఓ లబ్ధిదారుకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీని వక్రీకరిస్తూ వైకాపా వాళ్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ దుయ్యబట్టారు. దీనిపై ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెక్ ద్వారా వివరణ ఇచ్చినా వైకాపా బుద్ధి మారలేదని ఎక్స్ వేదికగా మండిపడ్డారు. "అంబిక అనే లబ్ధిదారు కష్టసుఖాలు తెలుసుకున్న చంద్రబాబు.. ఆమె భర్త ఆటో డ్రైవర్ కావడంతో ఆటో ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలిచ్చారు. సీఎం ఆ లబ్ధిదారు ఇంట్లోంచి బయటకొచ్చాక మరో మహిళ తన కుమారుడికి ఉద్యోగం ఇప్పించాల్సిందిగా కోరారు. అంబికతో సీఎం మాట్లాడిన వ్యాఖ్యల్ని రెండో మహిళతో అన్నట్టు వైకాపా నాయకులు ఎడిటింగ్ చేసి.. 'చదువుకున్న వ్యక్తికి ఆటో కొనిపెడతారట' అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. ఇలా చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం" అని లోకేశ్ పేర్కొన్నారు.

## అందుకే ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి బయటకు వచ్చాం: రాఘవ్ చద్దా

ఢిల్లీ: తనతో సహా ఏడుగురు ఎంపీలు భయంతో ఆమ్ ఆద్మీ పార్టీని వీడలేదని, కేజ్రీవాల్ విధానాల కారణంగా బలవంతంగా బయటకు రావాల్సి వచ్చిందని బీజేపీలో చేరిన రాఘవ్ చద్దా అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రస్తుతం సరైన మార్గంలో వెళ్లడం లేదని విమర్శించారు. పార్టీ కోసం నిత్యం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడాల్సి వస్తోందని వ్యాఖ్యానించారు. మరికొందరు నాయకులు కూడా పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆమ్ ఆద్మీ పార్టీలో ఉండటానికి చాలామందికి ఇష్టం లేదని అన్నారు. నిరాశ, నిస్పృహ, అసహ్యం వల్లే బయటకు వచ్చామని అన్నారు. అద్దాల మేడ కారణంగా ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతిష్ఠ దెబ్బతిన్నదని అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి ప్రధాన కారణం అదేనని తెలిపారు. అవినీతిపరులు, రాజీపడని వారి చేతుల్లోకి పార్టీ వెళ్లిపోయిందని ఆరోపించారు. కష్టపడి పనిచేసేవారికి పార్టీలో అవకాశాలు లేకుండా పోయాయని వాపోయారు.

## కవితవి పిట్టల దొరసాని మాటలు.. బీజేపీనే ఆమెకు రాజకీయ సమాధి కట్టింది: ఎంపీ ధర్మపురి అర్వింద్

హైదరాబాద్: కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ పార్టీని ఈరోజు ప్రారంభించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పేరుతో ఆమె పార్టీని ప్రకటించారు. కవిత పార్టీపై నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ఆమె చేసిన విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. 'పిట్టల దొరసాని' అంటూ కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. గతంలో పిట్టల దొరను చూశారని, ఇప్పుడు కొత్త పార్టీ పేరుతో వస్తున్న 'పిట్టల దొరసాని'ని ప్రజలు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ గడ్డపైనే కవితకు బీజేపీ రాజకీయ సమాధి కట్టిందని అర్వింద్ గుర్తు చేశారు. ఇప్పుడు కొత్త పార్టీ పెట్టినా ఆమెకు పుట్టగతులు ఉండవని వ్యాఖ్యానించారు. బీజేపీ మద్దతు లేకుండానే తెలంగాణ వచ్చిందా? అని కవితను ప్రశ్నించారు. విభజన ప్రక్రియను బీఆర్ఎస్ నేతలు సరిగ్గా నిర్వహించక పోవడం వల్లే అనేక మంది బలిదానాలు జరిగాయని ఆరోపించారు. ఇదే విషయాన్ని ఎంపీ తేజస్వి సూర్య పార్లమెంటులో కూడా ప్రస్తావించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో సామాజిక తెలంగాణ రాలేదు కాబట్టే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి బీజేపీని గెలిపించారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ అదృష్టం బాగుందని, అందుకే ఆయన మంత్రి, ఎమ్మెల్సీ కాగలిగారని అర్వింద్ పేర్కొన్నారు. గవర్నర్ కోటాలో ఆయనకు లబ్ధి చేకూరిందని అన్నారు.

## శ్రీహరికోటకు విక్రమ్-1 రాకెట్.. జెండా ఊపి ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: ప్రముఖ ఎరోస్పేస్ సంస్థ స్కైరూట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన విక్రం-1 ఆర్బిట్ రాకెట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హైదరాబాద్ నుంచి అంతరిక్షం పేరుతో స్కైరూట్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , సంస్థ ప్రతినిధుల సమక్షంలో ముఖ్యమంత్రి విక్రం-1 రాకెట్ హార్డ్‌వేర్‌ను ప్రారంభించారు. ఏరోస్పేస్ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవాలన్న తెలంగాణ లక్ష్య సాధనలో ఇదొక కీలక మైలురాయిగా నిలుస్తుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అన్నారు. జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించడంతో ఈ రాకెట్‌ను శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ప్రయోగశాలకు బయలుదేరుతుంది. హైదరాబాద్ మామిడిపల్లిలోని జీఎంఆర్ ఏరోస్పేస్ -- ఇండస్ట్రియల్ పార్క్‌లో నెలకొల్పిన స్కైరూట్‌కు చెందిన మాక్స్-క్యూ డిజైన్ ఫెసిలిటీలో విక్రం-1 రాకెట్‌ను రూపొందించారు. దేశ అంతరిక్ష పరిశోధనలో ప్రైవేటు రంగంలో రూపొందించి అభివృద్ధి చేసిన మొట్టమొదటి రాకెట్ కావడం గమనార్హం. ఈ సందర్భంగా స్కైరూట్ బృందాన్ని ముఖ్యమంత్రి గారు అభినందించారు. ఈ రాకెట్‌ను పూర్తిగా హైదరాబాద్‌లోనే రూపొందించి, అభివృద్ధి చేయడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి గారు ముందుగా స్కైరూట్ సంస్థ ప్రతినిధులతో సమావేశమై విక్రం-1 ఆర్బిట్ రాకెట్ వివరాలను తెలుసుకుని వారితో మాట్లాడారు. సంస్థ ప్రతినిధులు రాకెట్ పనితీరును వివరించారు. స్కైరూట్ ఫెసిలిటీ సెంటర్ పరిశీలించారు. "ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకువెళ్లేందుకు భారతదేశపు మొట్టమొదటి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్‌ను స్కైరూట్ అభివృద్ధి చేసింది. ఈ సంస్థ 2022లో తన తొలి రాకెట్‌ను ప్రయోగించగా, ఇంత తక్కువ సమయంలోనే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం ఒక అద్భుతమైన విజయం" అని ముఖ్యమంత్రి గారు అభినందనలు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో దేశంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు ఇప్పటికే మన రాష్ట్రంలో ఉన్నాయని గుర్తుచేశారు. ఏరోస్పేస్‌ను కీలక వృద్ధి రంగంగా పరిగణిస్తూ, 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచ అగ్రగామిగా నిలవడమే తెలంగాణ లక్ష్యమని చెప్పారు. డిసెంబర్ 2023 నుంచి ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ అసాధారణ ప్రతిభ కనబరిచిందని ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. "కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం, 2023-24, 2024-25 మధ్య ఇంజనీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9% అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. ఈ వృద్ధికి విమాన విడిభాగాలు, రక్షణ పరికరాలు ప్రధానంగా దోహదపడ్డాయి." అని చెప్పారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక దిగ్గజాలతో భాగస్వామ్యాల ద్వారా ఏరోస్పేస్ రంగం కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. పటిష్టమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభ, చైతన్యవంతమైన పర్యావరణ వ్యవస్థతో స్కైరూట్ వంటి కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రతిభావంతులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి నొక్కిచెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (×ాఖ), అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ాజం) మరియు త్వరలో ఆధునీకరించనున్న పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను వివరించారు. పాఠ్యప్రణాళిక పరిశ్రమల ఆధారితంగా, అన్ని కోర్సులలో ఏకరూపంగా ఉండేలా చూసేందుకు, ాజ లు, పాలిటెక్నిక్ కళాశాలలు రెండింటినీ ×ాఖ పరిధిలోకి తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రణాళికలను వెల్లడించారు. "ఈ సంస్థలలోని శిక్షకులకు అత్యుత్తమ శిక్షణ ఇవ్వడంపైనే మా దృష్టి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ాజ ల్లోని యువతకు టాటా టెక్నాలజీస్ శిక్షణ అందిస్తోంది" అని ముఖ్యమంత్రి గారు వివరిస్తూ హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఉన్న ఏటీసీలను సందర్శించాల్సిందిగా స్కైరూట్ నాయకత్వాన్ని ఆహ్వానించారు. ముఖ్యమంత్రి గారి ప్రతిపాదనపై స్కైరూట్ ఏరోస్పేస్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు పవన్ కుమార్ చందన స్పందిస్తూ, ×ాఖతో కలిసి పనిచేయడానికి ఆసక్తితో ఉన్నట్టు తెలిపారు. "స్కిల్స్ యూనివర్సిటీ ఆలోచన ప్రత్యేకమైంది. మా ప్రతిభావంతుల అవసరాలకు ఇది సరిగ్గా సరిపోతుంది. మేము ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య నైపుణ్య శిక్షణే. ×ాఖతో భాగస్వామ్యం కావడం మాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది" అని అన్నారు. అంతరిక్ష సాంకేతిక రంగంలోని స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ గతేడాది ముఖ్యమంత్రి గారు దావోస్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. విక్రం-1 ఆర్బిట్ రాకెట్ తేలికైనదే కాకుండా అత్యంత దృఢమైనదిగా రూపొందించారు. బహుళ ఉపగ్రహాలను ప్రయోగించగలిగే సామర్థ్యం ఈ రాకెట్ కలిగిఉంది. స్కైరూట్ సీఈఓ పవన్ కుమార్ చందన గారు, సహ వ్యవస్థాపకుడు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నాగ భరత్ దాకా గారు, గ్రీన్ కో వ్యవస్థాపకుడు అనిల్ కుమార్ చలమలశెట్టి గారు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్ రెడ్డి గారితో పాటు స్కైరూట్‌కు చెందిన ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమెరికాతో ప్రత్యక్ష చర్చలు లేవు.. పాక్ ద్వారానే మా వైఖరి చెబుతాం: ఇరాన్

ఢిల్లీ: అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను తగ్గించి, నిలిచిపోయిన శాంతి చర్చలను పునరుద్ధరించేందుకు దౌత్య ప్రయత్నాలు మళ్లీ ఊపందుకున్నాయి. ఈసారి కూడా పాకిస్థాన్ మధ్యవర్తిగా కీలక పాత్ర పోషిస్తోంది. ఇందులో భాగంగా ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం శుక్రవారం ఇస్లామాబాద్ చేరుకుంది. అయితే, ఈ పర్యటనలో అమెరికాతో ఎలాంటి ప్రత్యక్ష చర్చలు ఉండబోవని ఇరాన్ ముందుగానే స్పష్టం చేసింది. పాకిస్థాన్ ద్వారా తమ ఆందోళనలను, వైఖరిని పరోక్షంగా వాషింగ్టన్‌కు తెలియజేస్తామని పేర్కొంది. ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయి మాట్లాడుతూ.. అమెరికా ప్రారంభించిన దురాక్రమణ యుద్ధానికి ముగింపు పలికి, ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించే లక్ష్యంతో పాకిస్థాన్ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలలో భాగంగా తాము ఇస్లామాబాద్‌లో పర్యటిస్తున్నామని తెలిపారు. ఇరాన్ ప్రతినిధుల బృందం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌తో సమావేశం కానుంది. మరోవైపు ఈ చర్చల్లో పాల్గొనేందుకు అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, జారెడ్ కుష్నర్ కూడా ఇస్లామాబాద్ రానున్నారు. పాకిస్థాన్ ఈ చర్చలకు వేదికగా నిలుస్తోందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ధృవీకరించారు.

ఇరాన్ ఆఫర్‌పై ట్రంప్ వ్యాఖ్యలు

ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, తమ డిమాండ్లను నెరవేర్చేందుకు ఇరాన్ ఒక ప్రతిపాదనను సిద్ధం చేస్తోందని అన్నారు. "వారు ఒక ఆఫర్ ఇస్తున్నారు, దానిని మనం చూడాలి" అని రాయిటర్స్‌తో మాట్లాడుతూ ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని పూర్తిగా వదులుకోవాలని, హర్మ్యూజ్ జలసంధి గుండా చమురు నౌకల స్వేచ్ఛా రవాణాకు హామీ ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు. ఇరాన్ నుంచి స్పష్టమైన ప్రతిపాదన వచ్చేవరకు ఆ దేశ ఓడరేవులపై అమెరికా సైనిక దిగ్బంధనం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

హర్మ్యూజ్ జలసంధిలో ప్రతిష్టంభన

ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు, చర్చలు నిలిచిపోవడానికి హర్మ్యూజ్ జలసంధిలో నెలకొన్న పరిస్థితులే ప్రధాన కారణం. ప్రపంచ ఇంధన రవాణాలో కీలకమైన ఈ జలమార్గాన్ని గత ఎనిమిది వారాలుగా ఇరాన్ దాదాపుగా మూసివేసింది. తన నౌకలను తప్ప ఇతర ఏ దేశ నౌకలను అనుమతించడం లేదు. దీనికి ప్రతిగా అమెరికా కూడా ఇరాన్ షిప్పింగ్‌పై దిగ్బంధనం విధించింది. ఈ దిగ్బంధనం ఎత్తివేస్తేనే చర్చల గురించి ఆలోచిస్తామని ఇరాన్ చెబుతోంది. ఈ ఉద్రిక్తతల కారణంగా రోజుకు సగటున 130 నౌకలు ప్రయాణించే ఈ మార్గంలో గత 24 గంటల్లో కేవలం 5 నౌకలు మాత్రమే ప్రయాణించినట్లు షిప్పింగ్ డేటా వెల్లడిస్తోంది. ఒకవైపు దౌత్యపరమైన ప్రయత్నాలు జరుగుతున్నా, ఇరు దేశాలు తమ ప్రధాన డిమాండ్ల విషయంలో పట్టుదలగా ఉండటంతో పరిస్థితి ఉద్రిక్తంగానే కొనసాగుతోంది. ఇరాన్ విదేశాంగ మంత్రి తన పర్యటనలో భాగంగా పాకిస్థాన్ తర్వాత మస్కట్, మాస్కోలలో కూడా పర్యటించనున్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో రాహుల్ గాంధీ..

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ నేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. పోలీసుల అనుమతి నిరాకరణతో వాయిదా పడిన ఆయన సభలకు తాజాగా మార్గం సుగమమైంది. ఈ రోజు కోల్‌కతా, సెరంపూర్‌లలో రాహుల్ గాంధీ బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. వాస్తవానికి ఈ నెల 23న కోల్‌కతా, సెరంపూర్‌లలో రాహుల్ గాంధీ ర్యాలీలు జరగాల్సి ఉంది. అయితే, చివరి నిమిషంలో పోలీసులు అనుమతి నిరాకరించడంతో అవి రద్దయ్యాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వ ఒత్తిడి వల్లే తమ సభలకు అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ పరిణామంతో ఇరు పార్టీల మధ్య ఉద్రిక్తత పెరిగింది. అయితే, ఈ వివాదం కొద్దిసేపటికే సద్దుమణిగింది. ఏప్రిల్ 22న అధికారులు తాజాగా అనుమతులు మంజూరు చేయడంతో వాయిదా పడిన సభలను ఏప్రిల్ 25న నిర్వహించాలని నిర్ణయించారు. దీని ప్రకారం, ఈ రోజు మధ్యాహ్నం 2:30 గంటలకు కోల్‌కతాలోని చారిత్రక షహీద్ మినార్ మైదానంలో, ఆ తర్వాత హుగ్లీ జిల్లాలోని సెరంపూర్‌లో జరిగే బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తారు. ఇటీవల తృణమూల్, బీజేపీలపై రాహుల్ గాంధీ విమర్శల దాడి పెంచారు. "మమతా బెనర్జీ స్వచ్ఛమైన పాలన అందించి, బెంగాల్‌ను విభజించకుండా ఉండుంటే, బీజేపీ ఇక్కడికి వచ్చేందుకు ఆస్కారమే ఉండేది కాదు" అని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏప్రిల్ 23న తొలి విడత పోలింగ్ ముగియగా, ఏప్రిల్ 29న రెండో విడత పోలింగ్ జరగనుంది.

## కేదార్‌నాథ్‌కు పోటెత్తిన భక్తులు.. మూడు రోజుల్లో 90 వేల మంది దర్శనం

ఢిల్లీ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్న తర్వాత భక్తుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఈ యాత్రా సీజన్‌లో ఆలయం తెరిచిన మొదటి మూడు రోజుల్లోనే 90,000 మందికి పైగా యాత్రికులు స్వామివారిని దర్శించుకున్నారని జిల్లా అధికారులు వెల్లడించారు. ఈ నెల 22న బుధవారం హిమాలయాల్లోని ఈ ఆలయ తలుపులు భక్తుల కోసం తెరుచుకున్న విషయం తెలిసిందే. కేదార్‌పురిలోని యాత్రా ఏర్పాట్లను సమీక్షించిన అనంతరం రుద్రప్రయాగ్ ఎస్పీ నిహారికా తోమర్ ఈ వివరాలను వెల్లడించారు. "ప్రారంభ రోజుల్లో భక్తుల్లో భారీ ఉత్సాహం కనిపించింది. ఇప్పటివరకు 90 వేల మందికి పైగా యాత్రికులు దర్శనం పూర్తి చేసుకున్నారు" అని ఆమె తెలిపారు. అధికారిక గణాంకాల ప్రకారం తొలి రోజైన ఏప్రిల్ 22న అత్యధికంగా 38,000 మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. రెండో రోజు 25,000 మందికి పైగా, మూడో రోజైన శుక్రవారం మరో 30,000 మందికి పైగా యాత్రికులు కేదార్‌నాథ్ చేరుకున్నారు. భక్తుల భారీ తాకిడి నేపథ్యంలో ఆలయం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు. జనసందోహాన్ని నియంత్రించేందుకు స్థానిక పోలీసులతో పాటు కేంద్ర పారామిలిటరీ బలగాలను కూడా మోహరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు ఫైర్ సర్వీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డీఆర్ఎఫ్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్‌డీఆర్ఎఫ్) బృందాలను కూడా సిద్ధంగా ఉంచారు. అంతకుముందు జిల్లా మేజిస్ట్రేట్ విశాల్ మిశ్రా, ఎస్పీ నిహారికా తోమర్‌తో కలిసి ఆలయ ప్రాంగణాన్ని తనిఖీ చేశారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు తీసుకుంటున్న చర్యలను వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యాత్రికులకు వారు కీలక సూచనలు చేశారు. ప్రయాణానికి సంబంధించిన కచ్చితమైన సమాచారం కోసం కేవలం పోలీసులు, జిల్లా యంత్రాంగం తాలూకు అధికారిక సోషల్ మీడియా ఖాతాలను మాత్రమే అనుసరించాలని వారు విజ్ఞప్తి చేశారు. తప్పుడు సమాచారాన్ని నమ్మి ఇబ్బందులు పడొద్దని సూచించారు.

## కేజ్రీవాల్ తన ఇంటి నుంచి వెళ్లిన గంటల్లోనే రాజీనామా చేసిన అశోక్ మిట్టల్

ఢిల్లీ: ఏడాది క్రితం ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు తన నివాసంలోకి ఘన స్వాగతం పలికిన అశోక్ మిట్టల్, నిన్న కేజ్రీవాల్ తన నివాసాన్ని ఖాళీ చేసిన గంటల్లోనే పార్టీ మారి అధినేతకు షాకిచ్చారు. శుక్రవారం రాఘవ్ చద్దా సహా ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఎంపీలు ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేశారు. రాజీనామా చేసిన వారిలో అశోక్ మిట్టల్ కూడా ఉన్నారు. ఢిల్లీ మద్యం కేసులో కేజ్రీవాల్ గత సంవత్సరం బెయిల్‌పై విడుదలైన తర్వాత ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. అప్పుడు ఆయన సీఎం నివాసం నుంచి బయటకు వచ్చారు. అశోక్ మిట్టల్ కేజ్రీవాల్ కుటుంబాన్ని తన నివాసంలోకి ఆహ్వానించారు. దీనితో ఏడాది కాలంగా కేజ్రీవాల్, ఆయన కుటుంబం మండీ హౌస్ సమీపంలోని రాజ్యసభ ఎంపీ అశోక్ మిట్టల్ అధికారిక నివాసంలో ఉంటోంది. ఏప్రిల్ 24న కేజ్రీవాల్ ఆయన నివాసం నుంచి వెళ్లిపోయారు. జాతీయ పార్టీ అధినేత హోదా కింద లోధి ఎస్టేట్‌లోని బంగ్లాను కేజ్రీవాల్‌కు కేటాయించారు. దీనితో నిన్న ఆయన ఈ భవనంలోకి మారారు. కేజ్రీవాల్ తన భవనం నుంచి వెళ్లిపోయిన కొన్ని గంటల్లోనే అశోక్ మిట్టల్ ఆమ్ ఆద్మీ పార్టీకి రాజీనామా చేయడం గమనార్హం. నిన్న రాజీనామా చేసిన వారిలో రాఘవ్ చద్దా, అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్, హర్భజన్ సింగ్, రాజిందర్ గుప్తా, విక్రమ్ సాహ్నీ, స్వాతి మాలీవాల్ ఉన్నారు.

## మండుతున్న ఎండలు.. క్విక్ కామర్స్‌లో వీటిని తెగ ఆర్డర్ చేస్తున్నారట!

ఢిల్లీ: భారతదేశ వ్యాప్తంగా భానుడు భగభగమంటున్నాడు. రికార్డు స్థాయిలో నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఈ తీవ్రమైన వేడి నుంచి ఉపశమనం పొందేందుకు నగరవాసులు క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లపై ఆధారపడుతున్నారు. దీంతో స్విగ్గీ ఇన్‌స్టామార్ట్, జెప్టో, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ వంటి సంస్థల్లో కూలింగ్, హైడ్రేషన్ ఉత్పత్తుల అమ్మకాలు అమాంతం పెరిగిపోయాయి. ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ అమ్మకాల్లో భారీ పెరుగుదలను గమనించింది. మార్చి చివరి వారంతో పోలిస్తే, సీజనల్ ఉత్పత్తుల అమ్మకాలు ఏకంగా నాలుగు రెట్లు పెరిగాయని సంస్థ తెలిపింది. ముఖ్యంగా కోల్డ్ కాఫీ, మామిడి పళ్ల అమ్మకాలు 10 రెట్లు పెరగడం విశేషం. ఐస్‌క్రీమ్, శీతలపానీయాలు, పుచ్చకాయలు, మామిడి పళ్లతో పాటు పెరుగుకు కూడా విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దేశవ్యాప్త ఐస్‌క్రీమ్ అమ్మకాల్లో ఒక్క బెంగళూరు నగరమే 14 శాతం వాటాను కలిగి ఉండగా, మామిడి పళ్ల ఆర్డర్లలో మూడింట ఒక వంతు వాటాతో అగ్రస్థానంలో నిలిచింది. బెంగళూరు తర్వాత చెన్నై, హైదరాబాద్ నగరాలు ఉన్నాయి. జీరా మసాలా సోడా వంటి ఉత్పత్తుల అమ్మకాలు కూడా 10 రెట్లు పెరిగాయని స్విగ్గీ వెల్లడించింది. మరోవైపు జెప్టో ప్లాట్‌ఫారమ్‌లో ఐస్‌క్రీమ్‌లు, సన్‌స్క్రీన్, ఇన్‌స్టంట్ డ్రింక్ మిక్స్‌లు, టాల్కమ్ పౌడర్ వంటి వాటికి బలమైన డిమాండ్ కనిపిస్తోంది. వేడి నుంచి రక్షణ కోసం ఫ్యాన్లు, గొడుగులు కూడా నిత్యావసరాలుగా మారాయని సంస్థ పేర్కొంది. ఫ్లిప్‌కార్ట్ మినిట్స్ కూడా ఇదే తరహా ట్రెండ్‌ను నివేదించింది. ఏప్రిల్ 2025 నుంచి చేతి విసనకర్రల (హ్యాండ్ ఫ్యాన్లు) అమ్మకాలు 44 రెట్లు పెరిగాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. దీంతోపాటు హైడ్రేషన్ డ్రింక్స్ 12 రెట్లు, స్విమ్‌వేర్ 8 రెట్లు, ఏరేటెడ్ డ్రింక్స్ 2.5 రెట్లు, కీటక నివారిణులు (ఇన్‌సెక్ట్ రిపెల్లెంట్) రెట్టింపునకు పైగా అమ్ముడయ్యాయి. అమెజాన్ నౌ, టాటా గ్రూప్‌కు చెందిన బిగ్‌బాస్కెట్ కూడా ఇదే బాటలో పయనిస్తున్నాయి. బిగ్‌బాస్కెట్‌లో ఐస్‌క్రీమ్‌ల అమ్మకాలు గతేడాదితో పోలిస్తే 100 శాతం వృద్ధిని సాధించాయి. మజ్జిగ, లస్సీ, సాఫ్ట్ డ్రింక్స్, ఫ్యాన్లు, కొబ్బరి నీళ్లు, మామిడి పళ్లు డబుల్ డిజిట్ వృద్ధిని చూశాయి. దేశంలోని చాలా ప్రాంతాల్లో హీట్ వేవ్ రోజుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరించడం ఈ డిమాండ్‌కు ప్రధాన కారణంగా నిలుస్తోంది. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా తగ్గకపోవడంతో ప్రజలు ఉపశమనం కోసం 24 గంటలూ చల్లదనాన్ని అందించే ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. మొత్తంమీద, పెరుగుతున్న వేసవి తాపం భారతీయుల షాపింగ్ అలవాట్లను మార్చేస్తోంది. తక్షణ ఉపశమనం కోసం, కేవలం 10-20 నిమిషాల్లో డెలివరీ చేసే క్విక్ కామర్స్ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ వంటి మహానగరాలతో పాటు కొచ్చి, మధురై వంటి చిన్న నగరాల్లో కూడా ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది.

## మంజుల కలం -ఆకలిపై అక్షర యజ్ఞం

పగలు పూట పండుగలతో మెరిసే వీధులు
రాత్రి పడగానే నిశ్శబ్దంగా మారిపోతే
ఆ నిశ్శబ్దంలో వినిపించే ఆకలి మౌన అరుపుతో
మంజుల కలం కన్నీరు పెడుతూ
కవితలు రాస్తున్నాయి..!

హోటల్ వెలుగుల వెనుక
చెత్త బుట్టల దగ్గర అన్నం కోసం వెతికే చేతులు కనిపించినప్పుడల్లా
ఆమె గుండె ఇంకో కవితగా మారుతున్నాయి..!

బాల్యం బొమ్మలతో ఆడుకోవ్వాలి
కాని వీధి మూలలో చేతులు చాచినప్పుడు
ఆకాశానికే ప్రశ్న వేసే ఆ చిన్నారుల కళ్ల కోసం
మంజుల అక్షరాల రూపంలో పురుడు పోసుకుంటున్నాయి..!

ఉన్నవారి ఇంటిలో పండుగల పళ్లెంలో
మిగిలిన అన్నం పడేస్తుంటే...
పక్క వీధిలో ఖాళీ పాత్రలతో
ఒక్క బుక్క దొరుకుతుందా..
అని ఎదురు చూస్తున్న
వారి ఆకలి కేకల బాధ వినిపించిన ప్రతిసారి
మంజుల హృదయం నుండి
కవిత రూపంలో బయటకు వస్తున్నాయి...

పొయ్యి మౌనంగా ఉన్న ఇళ్లలోని బాధగాలి తాకి ఆమె అక్షరాలు పొగలై పైకి ఎగసి..వారి క్షుద్బాధను
ప్రపంచానికి చెబుతుంది...

ఆకలి అంటే కేవలం కడుపు నొప్పి కాదు
మనసు చిదిమే మౌన అరుపు అని
ప్రతి కవితలో ప్రపంచానికి చెబుతుంది...

ప్లేట్లో మిగిలిన ఒక్క గింజలో
ఎవరో ఒకరి ప్రాణం దాగి ఉందని
చెత్తలో పడేసిన అన్నం
ఎవరో ఒకరి ఆకలి తీరుతున్నది
అని కవితల రూపంలో గుర్తుచేస్తుంది...

గింజ పండించే రైతు చెమటలో
భూమి గుండె చప్పుళ్లు వినిపిస్తాయని
మన ప్లేట్లో మిగిలిన ప్రతి ముద్దలో
అతని కన్నీటి రుచి ఉంటుందని
ప్రపంచానికి గుర్తు చేస్తుంది...

చిల్లిగవ్వ లేని చేతుల్లో
నమ్మకం గింజలు నాటుతుంది...

ఆకలి లేని ఉదయం రావాలని
ప్రతి కవితలో ప్రార్థిస్తుంది మంజుల
ప్రతి పంక్తిలో ఒక వాగ్దానం ---
"పంచే చేతులు పెరిగితే
ఆకలి కేకలు మౌనమవుతాయి అని చెబుతుంది...

రచన మంజుల పత్తిపాటి( కవయిత్రి)
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218



## (రాగి అంబలి)పంపిణీ చేసిన (గట్టు)రాఘవేందర్

**-వెల్జాల్ చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణి -గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేంద్రర్ గౌడ్.. ఆధ్వర్యంలో రాగి అంబలి పంపిణి**




నేటిశుభోదయ:తలకొండపల్లి (ఏప్రిల్:25):రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి ఆలోచనతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజీగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. అనంతరం (పిఎసిఎస్) సహకార సంఘం గోదాం దగ్గర హమాలీ కార్మికులకు రైతులకు రాగి అంబలి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తిరుమణి రాఘవేందర్ గౌడ్,శ్రీశైలం గౌడ్, విజయ్ యాదవ్, భాస్కర్, సుభాన్, షఫీ, గణేష్, వినోద్, పృధ్వి, గ్రామస్తులు యువకులు )తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖమ్మం లో నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మాద్ జావేద్ సంతాప సభ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆదివారం ఖమ్మంలో నగర కాంగ్రెస్ కమిటీ నగర మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావీద్ సంతాప సభ ఏర్పాటు చేశామని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 26 న ఆదివారం సాయంత్రం 04.00 గంటలకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అండ్ నగర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మాద్ జావేద్ సంతాప సభ కార్యక్రమము కలదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వర్యులు,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మట్టా రాగమయి, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు తదితర ముఖ్య నాయకులు పాల్గొంటారు అని తెలిపారు. పార్టీ శ్రేణులు అందరు సకాలంలో విచ్చేసి కార్యక్రమమును జయప్రదం చేయగలరు అని తెలిపారు.

## మూగ జీవాలను ఆదుకోవాలి

**టి ఎన్ జి ఓస్ నేతలు**



ఖమ్మం, నేటి శుభోదయ ::: వరల్డ్ వెటర్నరీ డే సందర్భంగా శ్రీ కృష్ణ గోశాల గొల్లగూడెం నందు తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీ అసోసియేషన్, క్లాస్ ఫోర్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టి ఎన్ జి ఓస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ నోరులేని జంతువులకు పశుసంవర్ధక శాఖ అధికారులు,సిబ్బంది చేస్తున్న సేవ ఎంతో గొప్ప దని, ముందస్తుగా సీజన్ బట్టి అనేక రకమైన టీకాలు, వేయించి వాటి ఆరోగ్య సంరక్షణ కొరకు పాటుపడుతున్నారు అన్నారు.క్లాస్ ఫోర్త్ జిల్లా అధ్యక్షులు బిక్కు మాట్లాడుతూ మానవాళికి జంతువుల నుండి సంక్రమించే జోనటిక్ వ్యాధుల పట్ల ప్రత్యేకమైన శిబిరాలు ఏర్పాటుచేసి మీరందిస్తున్న సేవలు మరవరానివన్నారు. గోశాల నిర్వహకులు హనుమంతరావు మాట్లాడుతూ అంటువ్యాధులు జిల్లా, రాష్ట్ర సరిహద్దులు దాటి వ్యాప్తి చెందకుండా, వీరు చేస్తున్న సేవ అభినందనీయం అని తెలియ చేస్తూ, జంతు సంక్షేమ అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి వరల్డ్ వెటర్నరీస్ డే శుభాకాంక్షలు,అని తెలియజేశారు. టి ఎన్ జివిఏ , క్లాస్ ఫోర్త్ సంఘం తరపునుండి గోశాల కు దాన కట్టలు, ఫీడ్ సప్లిమెంట్స్ అందించి , నిర్వాహకులకు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ జి ఓస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీధర్ సింగ్, క్లాస్ ఫోర్త్ సెక్రటరీ వెంకటరమణ, పట్టణ సహ అధ్యక్షులు రఫీ పాల్గొన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసినటువంటి టి ఎన్ జి వి ఏ జిల్లా అధ్యక్షులు డివి సత్యనారాయణ, సెక్రటరీ విజయరాణి, అసోసియేట్ ప్రెసిడెంట్ వాల్యా నాయక్, ట్రెజరర్ నాగేంద్ర కుమార్, జిల్లా బాధ్యులు, సభ్యులు క్లాస్ ఫోర్త్ జిల్లా అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, ట్రెజరర్ గిరి, అవుట్సోర్సింగ్ క్లాస్ ఫోర్త్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- ప్రతి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి**

**- ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనం**

**- ప్రజాదర్బార్‌లో సమస్యలు స్వీకరించి త్వరితగతిన పరిష్కారం**

**- నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




ఖమ్మం, నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.శనివారం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లకు పైగా కాలంగా ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు.గతంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగే వారని, ప్రస్తుతం ఇందిరమ్మ పాలనలో అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసమే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమే పరిమితమని, అనంతరం ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై పారదర్శకంగా వివరాలు తెలియజేస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రజా దర్బార్ లో వచ్చిన ఫిర్యాదులను వారం, నెల, మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకుంటా మని మంత్రి తెలిపారు. ఏప్రిల్ 27 నుంచి ప్రతి ఉమ్మడి జిల్లా పరిధి లో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి రెవెన్యూ, హౌజింగ్ శాఖల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.వేసవి కాలంలో త్రాగునీరు, విద్యుత్ సమస్యల నివారణకు చర్యలు తీసుకున్నామని, ప్రతి గ్రామంలోని సమస్యలనుపరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.న్యాయమైన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని మంత్రి భరోసా ఇచ్చారు.ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మంత్రివర్యులు, వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై ప్రజల ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను గ్రామ వారీగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నా మని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.రాయిగూడెం, అజయ్‌తండా, చెరువు మాదారం, మంగాపురం తండా, అప్పల నరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి ముఖాముఖి భేటీ అయ్యారు. ప్రజాదర్బార్ లో సమస్యలువింటూ అర్జీలు స్వీకరించారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, క్లస్టర్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. క్లస్టర్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను అదే చోట పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, పెండింగ్ పెన్షన్లు, తదితర అంశాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ ధ్యేయమని, గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇళ్లలు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం తొలి దశలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని, త్వరలో మరొక దశ ఇళ్లు మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు. భూభారతి ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరించామని, మిగిలిన సాదాబైనామా సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి. సీతారాములు, మండల ప్రత్యేక అధికారి, వివిధ శాఖల ఉన్నతాధికారుకు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

**రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి - న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ**



ఖమ్మం, నేలకొండపల్లి (రాయిగూడెం), నేటి శుభోదయ ::: ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.

**- పారదర్శక పాలన - ప్రజల ముంగిటకే యంత్రాంగం**

గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**- క్లస్టర్ల వారీగా క్షుణ్ణంగా పరిష్కారం**

ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

"రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**- శాఖల వారీగా సమీక్షలు**

ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

**- ప్రజల ఆశీస్సులే నా బలం**

"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ, మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.



## మున్నూరుకాపు సంఘం ఖమ్మం జిల్లా బాధ్యత స్వీకరించిన ఆవులకు అభినందనలు తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



ఖమ్మం, నేటి శుభోదయ ::: మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల రామారావు ఖమ్మం జిల్లా బాధ్యులుగా నియమితులయ్యారు.ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని సంఘం గౌరవాధ్యక్షులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నుంచి శనివారం స్వీకరించారు. ఖమ్మం జిల్లాలో మున్నూరు కాపులందరిని మరింత సమన్వయం చేస్తూ,వారి సంక్షేమానికి, ఉన్నతికి,సంఘం బలోపేతానికి కృషి చేయాల్సిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్ర ఆయనకు పలు సూచనలు చేసి, సలహాలిచ్చారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు రౌతు కనకయ్య, రమేష్ హజారీ,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు,పలుగుల శ్రీనివాస్,సిలిగిరి విక్రమ్ తదితరులు ఉన్నారు.

## స్వీయ గణన సదుపాయం వినియోగించాలి

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- 2027 జన గణనలో భాగంగా ఇండ్ల జాబితా తయారీకి పకడ్బందీ చర్యలు**

**- ఆన్‌లైన్ స్వీయ గణనకు ప్రత్యేక వెబ్‌సైట్ వినియోగించాలని సూచన**

ఖమ్మం, నేటి శుభోదయ ::: జనగణన--2027లో భాగంగా స్వీయ గణన సదుపాయం వినియోగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జన గణన 2027 మొదటి దశ ప్రక్రియ అయిన ఇండ్ల జాబితా తయారీ కార్యక్రమం 2026 మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఈ గణనలో భాగంగా మొట్ట మొదటి సారిగా స్వీయ గణన సదుపాయాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని, ఈ సదుపాయం 2026 ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు 15 రోజుల పాటువెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.జిల్లా ప్రజలు తమ మొబైల్ నెంబర్‌తో పోర్టల్‌లో లాగిన్ అయి, తమ గృహాన్ని జియో-ట్యాగ్ చేసి అవసరమైన వివరాలను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

నమోదు ప్రక్రియ పూర్తయిన తర్వాత "హెచ్" అక్షరంతో ప్రారంభమయ్యే 11 అంకెల సెల్ఫ్ ఇనూమీరేషన్ ఐడి (ఎస్ ఈ ఐడి ) జనరేట్ అవుతుందని తెలిపారు.ఈ ఎస్ ఈ ఐడి ను ఫీల్డ్ వెరిఫికేషన్ కోసం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్‌కు అందజేస్తే గణన ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని పేర్కొన్నారు.

జిల్లా ప్రజలు అందరూ ఈ స్వీయ గణన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆ ప్రకటనలో కోరారు.

## మెడికల్, ఫార్మా రంగాల్లో ప్రపంచం హైదరాబాద్ వైపు చూస్తోంది

**ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**




హైదరాబాద్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి :హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరుగుతున్న ఇండియా ఫార్మా ఎక్స్‌పో-2026 కార్యక్రమానికి ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎక్స్‌పోలో ఏర్పాటు చేసిన ఫార్మా, అనుబంధ కంపెనీల స్టాళ్లను మంత్రి సందర్శించారు.వివిధ రంగాల్లో విజేతలుగా నిలిచిన సంస్థలకు మంత్రి అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఫార్మా కంపెనీల ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు.మంత్రి స్పీచ్ పాయింట్స్:తెలంగాణ ఔషధ రంగానికి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. మన రాష్ట్రం ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల్లో అగ్రగామిగా నిలిచి ప్రపంచానికి నాణ్యమైన మందులు, వ్యాక్సిన్లు అందిస్తోంది.తెలంగాణలో 1500కు పైగా యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇన్‌గ్రిడియెంట్స్ బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, మెడికల్ డివైసెస్‌తదితర తయారీ యూనిట్ల బలమైన వ్యవస్థ ఉంది. 80కు పైగా టెస్టింగ్ సెంటర్లు, 50 వేలకుపైగా మెడికల్ షాపులు ఉన్నాయి. కోవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ ప్రపంచానికి మందులు, వ్యాక్సిన్లు సరఫరా చేసి తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది.వ్యాధుల చికిత్సలో, ఔషధ తయారీలోనూ హైదరాబాద్ ప్రపంచానికి విశ్వసనీయ కేంద్రంగా నిలిచింది.మన రాష్ట్రంలో ఉన్న ప్రతిభావంతులైన వైద్యులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు ఈ విజయానికి బలమైన ఆధారం.మెడికల్, ఫార్మా రంగాల్లో ప్రపంచం హైదరాబాద్ వైపు చూస్తోంది.ఈ విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మనందరి బాధ్యత. నాణ్యత, భద్రత, పారదర్శకత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. ఔషధ రంగంలో చిన్న నిర్లక్ష్యం కూడా అంతర్జాతీయ స్థాయిలో మనపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అందుకే అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి.నకిలీ మందులు, నాసిరకం ఔషధాలు ప్రజారోగ్యానికి పెద్ద ముప్పు. దీనిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా కట్టుదిట్టమైన పర్యవేక్షణ, చర్యలు కొనసాగుతున్నాయి.ఫార్మా ఎక్స్‌పో వంటి వేదికలు కొత్త ఆలోచనలు, భాగస్వామ్యాలు, పరిశోధనలు, పరిశ్రమ--ప్రభుత్వ సహకారానికి దోహదపడాలి.తెలంగాణలో ఫార్మా రంగం మరింత విస్తరించేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన అన్నిరకాల సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తాం.



## ఆళ్ళ వెంకటరెడ్డి కి నివాళి అర్పించిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల వెంకటరెడ్డి దశదిన కార్యక్రమం ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉప మేయర్ ఫాతిమా జోహారా ముక్తర్ లు హాజరై నివాళులర్పించారు. గ్రానైట్ వ్యాపారవేత్త పారా నాగేశ్వరరావు రామకృష్ణారెడ్డి, జాబిశెట్టి శ్రీనివాసరావు, కన్నం ప్రసన్న కృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొని ఆళ్ళ వెంకటరెడ్డి సేవలను స్మరించుకున్నారు. ఆయన పార్టీకి, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆళ్ల వెంకటరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



ఆందోల్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి :ఆందోల్ నియోజకవర్గం - రేగోడు మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆరాధన మహోత్సవాలలో ముఖ్యఅతిథిగా



పాల్గొన్నారు. దేవాలయంలో ఆలయ పూజారులు మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాను. అనంతరం మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా రాజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దిగంబర్ రావు, భాస్కర్ రెడ్డి, మారెల్లి సంగమేశ్వర్, గ్రామ సర్పంచ్ పర్వీన్ చోటుమియా, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటన

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు. పేదలు సొంతింటిలో ఆత్మగౌరవం తో బతకాలి. అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు**



అందోల్ నియోజకవర్గం రేగోడు ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి :ఈ పర్యటన లో రేగోడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు అందోల్ మహేష్ కుటుంబ సభ్యులతో కలసి గృహ ప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పేదలు సొంతింటిలో ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ వారికి సొంత ఇంటి కల ను నెరవేరుస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదలందరికీ దశలవారీగా ఇళ్లను మంజూరు చేస్తున్నట్లుగా మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు మున్నూరు కిషన్, డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దిగంబర్ రావు, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సంగమేశ్వర్, సర్పంచ్ పర్విన్ చోటు మియా, పిర్యా నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ సుగ్గులవారి తోట, చర్చి కాంపౌండ్లో జరుగుతున్న అభివృద్ధి పనులను నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో కొనసాగుతున్న రోడ్లు,డ్రైనేజీ, అభివృద్ధి పనుల పురోగతిని మేయర్ సమీక్షించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కార్పొరేషన్ కట్టుబడి ఉందని మేయర్ తెలిపారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మునిరాబాద్‌లో కవితక్క సభ హోరాహోరీ

**భవిష్యత్తులో సీఎం కవితక్కే: పాండురంగా రెడ్డి**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... పాండు రంగారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్క ఏర్పాటు చేయనున్న నూతన పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి తెలంగాణ జాగృతి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు శనివారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు.మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో జరుగుతున్న ఈ సభకు మహేశ్వరం శ్రేణులు ఉత్సాహంగా,పండుగ వాతావరణంలో బయలుదేరాయి.ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కవితక్కకు పేద ప్రజల అండదండలు ఉన్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో కవితక్క రాష్ట్ర పగ్గాలు చేపట్టి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం, ప్రజల ఆకాంక్షల మేరకే కవితక్క ఈ నూతన పార్టీని ఏర్పాటు చేశారని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజల ఆశలను నెరవేర్చలేదని విమర్శించారు.నూతన పార్టీ ఆవిర్భావం అనంతరం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తామని కప్పాటి పాండురంగా రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కర్నాటి చంద్రకాంత్,రాయకంటి జగన్ శివరామకృష్ణ, ఇందిరమ్మ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుమ్మలూరులో మగ్గం వర్క్ ఉచిత శిక్షణ కేంద్రం శ్రీలత చేత ప్రారంభం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరము మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో మగ్గం వర్క్ శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమం యూనియన్ బ్యాంక్,జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్,స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది.ఈరోజు జరిగిన ప్రారంభోత్సవానికి డి.ఆర్.డి.ఓ శ్రీలత ముఖ్య అతిథిగా హాజరై,స్థానిక సర్పంచ్ తుమ్మటి అండాలుతో కలిసి మగ్గం వర్క్ శిక్షణా సెంటర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు అప్రాన్‌లు,నోట్‌బుక్స్,పెన్ క్యాప్స్ పంపిణీ చేశారు.ప్రతి బ్యాచ్‌లో 35 మంది పాల్గొంటారు.శిక్షణ సమయం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది.అభ్యర్థులకు భోజనం మరియు స్నాక్స్ సదుపాయం కల్పించబడుతుంది.శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్ కూడా అందజేయబడుతుంది.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ శ్రీలత, సర్పంచ్ తుమ్మటి అండాలు,ఉప సర్పంచ్ సంగారెడ్డి,ఏపీడి జోజప్ప,ఆర్ఎస్ఈటిఐ డైరెక్టర్ సురేంద్ర బాబు,ఏపీఎం సంతోష్ కుమార్,సిసి సరోజ మరియు వివోఏ లు పాల్గొన్నారు.మొత్తం 30 రోజులపాటు ఉచితంగా ఈ శిక్షణ అందించబడుతుంది. 18 సంవత్సరాలు పూర్తి చేసి,కనీసం పదవ తరగతి విద్యార్హత కలిగిన వారు ఈ శిక్షణలో పాల్గొనవచ్చు.శిక్షణ అనంతరం స్వయం ఉపాధి ప్రారంభించాలనుకునే వారికి సంఘాల ద్వారా ఆర్థిక సహాయం కూడా అందించబడుతుంది.దీని ద్వారా వారికి సుస్థిరమైన జీవనోపాధి పొందే అవకాశం కలుగుతుంది.

# గవర్నర్ కోట ఎమ్మెల్సీలుగా మంత్రి అజారుద్దీన్ ప్రొఫెసర్ కోదండరాం నియామకం అభినందనీయం

**మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా**



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కోటాలో ఇద్దరు ఎమ్మెల్సీలు తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజరుద్దీన్. మరియు ప్రొఫెసర్ కోదండరాం లను నియామకాన్ని ఆమోదం తెలిపిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల కి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి కి మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ తరఫున కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపారు. మంత్రి అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్‌ల అభ్యర్థిత్వాలను ఖరారు చేస్తూ లోక్‌భవన్ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ 30తో మంత్రి అజారుద్దీన్ ఆరు నెలల గడువు ముగియనున్న తరుణంలో.. ఈ నియామకం ఆయన పదవిని కాపాడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా గవర్నర్‌ను కలిసి చేసిన విజ్ఞప్తి ఈ ప్రతిష్టంభనను తొలగించడంలో కీలక పాత్ర పోషించింది.తెలంగాణ రాష్ట్ర కేబినెట్ నామినేట్ చేసిన ఇద్దరు ఎమ్మెల్సీల అభ్యర్థిత్వాలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదం తెలిపారు. దీంతో ప్రొఫెసర్ కోదండరామ్, మంత్రి అజారుద్దీన్ ఎమ్మెల్సీలుగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. గత ఏడాది ఆగస్టు 30న పంపిన ఈ ఫైల్ గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటంతో ప్రభుత్వంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అయితే సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా లోక్ భవన్‌కు వెళ్లి గవర్నర్‌తో చర్చలు జరపడంతో ఈ ప్రతిష్టంభనకు తెరపడింది.ముఖ్యంగా ఏ సభలోనూ సభ్యుడిగా లేకుండానే గతేడాది నవంబర్‌లో మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్‌కు కాంగ్రెస్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వటంతో అక్కడ టికెట్ ఆశించిన అజారుద్దీన్‌కు ఏకంగా మంత్రి పదవి ఆఫర్ చేశారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు నెలలలోపు అంటే ఏప్రిల్ 30 లోగా ఏదైనా ఒక సభకు ఆయన ప్రాతినిధ్యం వహించాల్సి ఉంది. ఒకవేళ ఈ గడువులోగా ఎమ్మెల్సీగా నియామకం జరగకపోతే ఆయన తన మంత్రి పదవిని కోల్పోయే ప్రమాదం ఉండేది. సీఎం రేవంత్ రెడ్డి ఈ నియామకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గడువు ముగియడానికి కేవలం ఐదు రోజుల ముందే గవర్నర్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో మంత్రి అజారుద్దీన్‌కు లైన్ క్లియర్ అయింది.కాగా, బీఆర్ఎస్ హయాంలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ పేర్లను సిఫార్సు చేశారు. అయితే వారి నియామకాన్ని అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. కొత్తగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ప్రతిపాదించగా ఇన్నాళ్లూ ఆ ఫైల్ పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలోనే వారం రోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా లోక్‌భవన్ వెళ్లి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాతో సమావేశమయ్యారు. అజారుద్దీన్, ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీలుగా నియమించే ఫైల్‌ను క్లియర్ చేయాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన గవర్నర్ తాజాగా వారిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమిస్తూ ఆమోదం తెలిపారు. గవర్నర్ ఆమోదంతో త్వరలోనే గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఆ వెంటనే వీరిద్దరూ ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా ఈ ప్రకటనలో తెలిపారు.

## చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ చేసిన లయన్స్ సభ్యులు




వైరా, నేటి శుభోదయ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కొత్తబస్టాండ్ లో కొబ్బరి బొండాలు అమ్ముకుంటున్న ధనలక్ష్మికి, సోడా వ్యాపారం చేస్తున్న బొడ్డు మోహన్రావుకు ఎండ వేడిమి తట్టుకొని వ్యాపారం చేసుకునే విధంగా ఈరోజు రెండు గొడుగులను లయన్స్ క్లబ్ సభ్యులు అందించారు. ఈ సందర్భంగా రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర రావు 12 వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వివిధ రకాలుగా వీధి వ్యాపారాలు చేసుకుంటున్న ప్రతి చిరు వ్యాపారలకు ప్రతి సమ్మర్లో మమ్మల్ని సంప్రదించిన వీధి వ్యాపారులందరికీ గొడుగులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అవసరం లేనిచో తిరిగి ఇంకొకరికి ఇచ్చే విధంగా గొడుగులు భద్రపరిచి వేరే వారికి అందిస్తామని అన్నారు. ఇప్పటివరకు దాదాపు ఈ రెండు నెలల కాలంలో పది గొడుగులను అందించామని వారు తెలిపారు.గొడుగు రెండు రకాలుగా ఉపయోగపడుతుందని ఎండ వేడిమి కి వర్షానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. గొడుగును ఉపయోగించని వారిని గుర్తించి మరల వెనక్కి తీసుకొని వేరే వారికి అందిస్తామని కూడా ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ క్లబ్ సభ్యులు మిట్టపల్లి రాఘవరావు సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం షేక్ బాబు మియా కూతురి వివాహానికి హాజరైన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం షాహినగర్ రాయల్ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మహేశ్వరం గ్రామానికి చెందిన షేక్ బాబు మియా గారి కూతురి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా మరియు మహేశ్వరం గ్రామ 5 వ వార్డ్ మెంబర్ షేక్ ఆజం. గ్రామ ముస్లిం పెద్దలు షేక్ యూసుఫ్ . స్టార్ టైలర్స్ వ్యవస్థాపకులు షేక్ యూనుస్. మహేశ్వరం గ్రామ మస్జిదే మన్నాన్ ఖాన్ ఇమామ్ సహాబ్ హాఫీజ్ మొహమ్మద్ సజ్జత్ అన్వర్. సరస్వతి గూడా గ్రామ మజీద్ ఇమామ్ సహాబ్ హాఫీజ్ మహమ్మద్ ఖాబిల్. మహేశ్వరం గ్రామ అక్బర్ బేకరీ ప్రొపైటర్ షేక్ శనవాస్. రామచంద్రగూడ గ్రామ మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జహంగీర్ తదితరులు పెండ్లి కుమారుడు మహమ్మద్ ఫహీం కి శుభాకాంక్షలు తెలియజేశారు

## మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేత

**-వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్**




నేటిశుభోదయ :తలకొండపల్లి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని నీరడి లక్ష్మి దేవి ఆనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సుభాన్,నాయకులు,శ్రీశైలం గౌడ్,ఆంజనేయులు గౌడ్,రాచమల్ల భాస్కర్,సుదర్శన్,యాదగిరి,రాము, తదితరులు పాల్గొనడం జరిగింది.

## హజ్ అనేది ముస్లింలకు అత్యంత పవిత్రమైన తీర్థయాత్రగా భావిస్తారు

**-ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య**




వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 25 నేటి శుభోదయ: ఇస్లాం మతంలో హజ్ యాత్రను అత్యంత ముఖ్యమైన మతపరమైన బాధ్యతగా పరిగణిస్తారని మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య పేర్కొన్నారు.శనివారం హజ్ సొసైటీ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో వరంగల్,పోచమ్మ మైదాన్ ప్రాంతంలోని ఎల్బీనగర్ నందు,ఏ1 ప్రైయివేట్ ఫంక్షన్ హాల్ లో హజ్ యాత్రికుల సదస్సును ఏర్పాటు చేశారు.ఈ హజ్ యాత్రికుల సదస్సుకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య విచ్చేసి యాత్రికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సెక్యులర్ ప్రభుత్వం అని అన్ని మతాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నదని, హజ్ యాత్రకు వెళ్లే ప్రయాణికుల బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్నదని, మైనారిటి వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబడి ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హజ్ యాత్రకు వెళ్లే యాత్రికులు (అల్లా) భగవంతుడిని సందర్శించుకుని,క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ సదస్సు లో అధ్యక్షులు సర్వర్ మోహియుద్దీన్ ఘాజి, సెక్రటరీ మహమ్మద్ మాజిద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాజా అజిముద్దీన్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సైఫుద్దీన్ అజ్గర్, పిసిసి సభ్యులు నల్లగొండ రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోరంటల రాజు,హజ్ సందర్శనకు వెళ్తున్న యాత్రికులు,పలువురు మైనార్టీ నాయకులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లి గ్రామంలో రేషన్ షాప్ సీజ్

**-ఏళ్ల తరబడి జరుగుతున్న అక్రమ రవాణాకు అడ్డుకట్ట**



నేటి:శుభోదయం తలకొండపల్లి :ఏళ్ల తరబడి జరుగుతున్న అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసిన గ్రామస్తులు. తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో రేషన్ డీలర్‌షిప్‌ను రద్దు చేసి,స్థానిక నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరుతున్న గ్రామస్థులు.గురువారం ఆర్ ఐ శ్రవణ్ కుమార్,జీపీవో నర్సింహా 21. 50 క్వింటల రేషన్ బియ్యం




పట్టుకొని డీలర్ వసంత పై 6ఏ కేసు నమోదు చేసి రేషన్ షాప్ ని సీజ్ చేయడంతో గ్రామస్తుల ఆనందం వ్యక్తం చేశారు. చాలా కాలంగా జరుగుతున్న ఈ అక్రమ రవాణాకు చెక్ పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ముఖ్య డిమాండ్:సదరు రేషన్ డీలర్ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని, ఆ స్థానంలో గ్రామంలోని నిరుద్యోగ యువతకు రేషన్ డీలర్‌షిప్ ఇచ్చి ఉపాధి కల్పించాలని ,గ్రామస్తులు అధికారులను కోరారు.

## సుందరయ్య నగర్ కాలనీ రోడ్ నెంబర్ 8లో సిసి రోడ్ వేయాలి

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 25:తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జిహెచ్ఎంసి ఆదిభట్ల సర్కిల్ తొర్రూర్ వార్డ్ కమ్మగూడ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీలో రోడ్డు నెంబర్ 8లో సిసి రోడ్ వేయాలని డ్రైనేజ్ లైన్ పొడిగించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి గారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ సుందరయ్య నగర్ కాలనీ రోడ్ నెంబర్ 8 సీసీ రోడ్డు వేయాలని కమిషనర్ గారిని కోరడం జరిగింది కమ్మగూడ పరిధిలోని మస్కతి డైరీ, రాజ్ రంజిత్ కాలనీ, సాయి ప్రియ, టీచర్స్ కాలనీ కమ్మగూడ వివిధ కాలనీలలో నుంచి వచ్చే మురుగునీరు, డ్రైనేజీ లక్ష్మీనగర్ సుందరయ్య కాలనీ దగ్గరలో వదిలేయడం జరుగుతుంది దీనివల్ల సుందరయ్య నగర్ కాలనీవాసులు అనేకమంది విష జ్వరాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మురుగునీరు పైపులైన్ ను తొర్రూర్ రోడ్ వరకు పొడిగించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ, తుర్క యాంజాల్ మున్సిపల్ కార్యదర్శి డి కిషన్ మున్సిపల్ కమిటీ సభ్యులు మండల సత్యనారాయణ, ఇల్లూరి భాస్కర్ పార్టీ శాఖ కార్యదర్శి ఐ కృష్ణ పార్టీ నాయకుల కే సత్యం, మాధవరెడ్డి , శంకర్ నాయక్ కే రవి నాయక్ సామెల్ కే ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపేటలో ఘోరం: భార్యను హతమార్చి.. భర్త ఆత్మహత్య!

రిపోర్టర్: ఉల్లిగడ్డల శివకుమార్ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అక్రమ సంబంధం ఉందనే అనుమానంతో ఓ వ్యక్తి తన భార్యను దారుణంగా హత్య చేసి, ఆపై తానూ ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.సదాశివపేట పట్టణంలోని 7వ వార్డులో ఈ దారుణ ఘటన వెలుగుచూసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భార్యపై అనుమానంతో భర్త ఆమెతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ఆగ్రహంతో ఊగిపోయిన అతను, ఇంట్లోని రోకలి బండతో భార్య రాణి (40) తలపై బలంగా బాదాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. ?భార్య మరణించిందని నిర్ధారించుకున్న భర్త రాజు (43), తర్వాతి కొద్దిసేపటికే తీవ్ర మనోవేదనతో ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ ఆధారాలు సేకరిస్తోంది. ప్రాథమికంగా అనుమానమే ఈ హత్యకు కారణమని భావిస్తున్నప్పటికీ, దీని వెనుక మరేవైనా ఇతర కారణాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.ఒక్క నిమిషం ఆవేశం రెండు నిండు ప్రాణాలను బలిగొనడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న సదాశివపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు

## తలకొండపల్లిలో 108 అంబులెన్స్‌పై ఆకస్మిక తనిఖీ



నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను ప్రోగ్రామ్ మేనేజర్ జాన్ షాహిద్, జిల్లా ఇ ఎం ఇ రాజబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో అత్యవసర పరిస్థితులకు అవసరమైన మందులు,వైద్య పరికరాలు సమృద్ధిగా ఉన్నాయా అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించారు. సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సిబ్బందికి సూచనలు అందించారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు వేగవంతమైన,నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ తనిఖీలో (ఇ ఎం ఇ ) కే. చంద్రయ్య, పైలట్ పరశురాం పాల్గొని తమ సేవలను వివరించారు. 108 అంబులెన్స్ లో రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

ఆదివారం - 26 - ఏప్రిల్ - 2026

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో మ్యాపింగ్ కాని, ఓటర్ల వివరాల నమోదుపై ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.సమావేశంలోని ముఖ్య అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్ళాలని నిర్ణయించారు. బూత్ వారీగా జాబితాను పూర్తి చేయాలి అని తెలిపారు. మ్యాపింగ్ పూర్తికాని ఓటర్ల జాబితాను పోలింగ్ బూత్‌ల వారీగా సూపర్‌వైజర్లకు అందజేయడం జరుగుతుంది.బీఎల్‌ఓల బాధ్యతను కూడా గుర్తు చేశారు. మ్యాపింగ్ ఎందుకు కాలేదనే అంశంపై ప్రతి ఓటరుకు సంబంధించి 'ఇండివిజువల్ రిమార్క్స్' తప్పనిసరిగా సమర్పించాలని బీఎల్ఓ లను ఆదేశించారు. సూపర్‌వైజర్ల తనిఖీల్లో భాగంగా బీఎల్‌ఓలు సమర్పించిన రిమార్క్‌ను సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, ధృవీకరించాల్సి ఉంటుంది అని తెలిపారు. గడువును ఈ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని, వచ్చే బుధవారం నాటికి దీనిపై తదుపరి సమీక్షా సమావేశం ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు.ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు లేకుండా, ప్రతి ఒక్కరినీ మ్యాపింగ్ చేయడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర పాలక సంస్థ కు చెందిన ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యతోనే ప్రత్యేక పిల్లల అభివృద్ధి సాధ్యం

**:విద్యావేత్త డాక్టర్ దాసరి సునీత**




నేరెడ్ మెట్ , ఏప్రిల్ 25:ప్రత్యేక అవసరాలున్న పిల్లల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక విద్య కీలకమని, వారి సామర్థ్యాలను వెలికితీయడంలో సమగ్ర విద్య విధానం అత్యంత అవసరమని విద్యావేత్త డాక్టర్ దాసరి సునీత పేర్కొన్నారు. హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించిన పునరావాస విద్యా శిక్షణా శిబిరంలో ఆమె ప్రసంగించారు.ప్రత్యేక పిల్లల పట్ల సమాజం మరింత బాధ్యతాయుత దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ప్రతి పిల్లవాడికి సమాన విద్యావకాశాలు కల్పించడం ద్వారా వారి ప్రతిభను పెంపొందించవచ్చని, ఇందుకు అనుకూల వాతావరణం, అవసరమైన సదుపాయాలు కల్పించడం అత్యంత ముఖ్యమని వివరించారు. పాఠశాలలు, తల్లిదండ్రులు, పునరావాస నిపుణులు సమన్వయంతో పనిచేస్తేనే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.పునరావాస రంగంలో పనిచేస్తున్న నిపుణులు తమ జ్ఞానాన్ని నిరంతరం అభివృద్ధి చేసుకుంటూ సేవల ప్రమాణాలను పెంచాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. ప్రత్యేక విద్యను సాధారణ విద్యతో కలిపి అమలు చేసే విధానం ద్వారా ప్రత్యేక పిల్లలు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ఎదగగలరని ఆమె అభిప్రాయపడ్డారు.రెండు రోజులపాటు నిర్వహించిన ఈ శిక్షణా శిబిరంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పునరావాస రంగానికి చెందిన నిపుణులు పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నారు. ప్రతి సెషన్‌ను ఆసక్తిగా వినడంతో పాటు అనుభవాలను పంచుకుంటూ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు.కార్యక్రమం లో డాక్టర్ ఆర్ముగం, శ్రీమతి శైలజ, డాక్టర్ శశిధర్ రెడ్డి తదితరులుపాల్గొన్నారు.



## అభివృద్ధి జోరు.. రూ.2 కోట్ల 15 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం అభివృద్ధికి రూ.2 కోట్ల 15 లక్షల వరాలు.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి ఏప్రిల్ 25:ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం నమోదు అయ్యింది .ఇబ్రహీంపట్నం మండలంలో రూ.2 కోట్ల 15 లక్షలతో నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్, పోల్కంపల్లి గ్రామాలలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిశ్రీకారం చుట్టారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, విద్యా మరియు మౌలిక వసతుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే తమ సంకల్పమని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భారీ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులు మండల రూపురేఖలను మార్చనున్నాయని అన్నారు.ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తూ ఇబ్రహీంపట్నాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్యామ్ రావు తండాలో ఉచిత గుండె వైద్య శిబిరం ఘనంగా



కేశంపేట, నేటి శుభోదయ: కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామ పంచాయతీ శ్యామ్ రావు తండాలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. షాద్ నగర్ విజయ కార్డియాక్ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ చందూలాల్ రాథోడ్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించగా, తండా ప్రజలకు ఉచితంగా గుండె సంబంధిత వైద్య పరీక్షలు చేశారు. పలువురు గ్రామస్తులు పాల్గొని తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ చందూలాల్ రాథోడ్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. రోజువారీ జీవితంలో వ్యాయామం అలవాటు చేసుకోవడం ఎంతో ముఖ్యమని, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. మద్యపానం, ధూమపానం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులను నివారించవచ్చని ఆయన వివరించారు.ఈ వైద్య శిబిరం గ్రామస్తులకు ఎంతో ఉపయోగకరంగా మారిందని, ఇటువంటి కార్యక్రమాలు మరింత నిర్వహించాలని స్థానికులు కోరారు. శిబిరం నిర్వహించిన వైద్య బృందానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు రమేష్, నాగరాజు, చంద్రయ్య, చెన్నయ్య, వెంకటమ్మ, మల్లయ్య, రిజ్వానా బేగం మోహిజ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం

**- క్రమశిక్షణే ఆభరణం - విజయమే గమ్యం - స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో - గురుకుల విద్యార్థులకు స్వేరో నెట్వర్క్ ఘన వీడ్కోలు**



ఖమ్మం, నేటి శుభోదయ :::గురుకులాల ప్రగతిలో గురువుల పాత్ర అమోఘం అని, ఖమ్మం జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో విద్యా సంవత్సరాన్ని అత్యంత క్రమశిక్షణతో, ఉత్తమ ఫలితాలతో పూర్తి చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు స్వేరో జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో శనివారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తగరం శ్రీకాంత్ స్వేరో మాట్లాడుతూ విద్యార్థులను కేవలం పాఠాలకే పరిమితం చేయకుండా, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతున్న జోనల్ ఆఫీసర్ అలివేలు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్‌కు, అహర్నిశలు శ్రమిస్తున్న ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు, విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో వారు చూపిస్తున్న చొరవ అభినందనీయమని కొనియాడారు.-



సెలవుల్లోనూ 'లక్ష్యం' వీడొద్దు వేసవి సెలవుల కోసం ఇళ్లకు వెళున్న విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే కొత్త నైపుణ్యాలను పెంపొందించుకోవాలని స్వేరో నెట్వర్క్ ఆకాంక్షిస్తుందన్నారు. సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి బంగారు భవిష్యత్తుకు పునాది వేసేలా సముచిత మార్గదర్శకత్వం అందించాలని కోరారు. కొత్త లక్ష్యాలతో, రెట్టింపు ఉత్సాహంతో తదుపరి విద్యా సంవత్సరానికి సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా స్వేరో జిల్లా కమిటీ తరుపున విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.

## మాతృ మరణాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు అవసరం

**: జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఉమాగౌరి**



మల్కాజిగిరి, ఏప్రిల్ 25:మాతృ మరణాల నివారణకు సమయోచిత వైద్య సేవలు, ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమాగౌరి పేర్కొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో నిర్వహించిన మాతృ మరణాల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అమీనా బేగం, శ్రీరంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సమీనా ఖాతూన్, కుత్బుల్లాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆలమ్ జహాన్‌కు సంబంధించిన మూడు ఘటనలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఘటనలో చోటుచేసుకున్న పరిస్థితులను విశ్లేషిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు.గర్భిణీ స్త్రీలకు సమయానికి వైద్య సేవలు అందించడం, ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించడం, అవసరమైన సమయంలో ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు తరలించే విధానాన్ని బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మాతృ మరణాలను తగ్గించేందుకు అన్ని స్థాయిల వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవ అంచనా తేదీల పట్టికను ఏర్పాటు చేసి, అధిక ప్రమాద గర్భిణులను ప్రత్యేక గుర్తులతో సూచిస్తూ ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కార్డు ద్వారా గర్భిణీ సంరక్షణ సేవలను సమర్థంగా అమలు చేయాలని, రక్తహీనత వంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించాలని సూచించారు.అలాగే గృహ సందర్శనల ద్వారా గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తూ, పోషకాహారం, సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించడం ద్వారా మాతృ మరణాలను నివారించవచ్చని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, వైద్యులు, పర్యవేక్షకులు, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు, డాక్టర్ గీతా, డాక్టర్ సత్యవతి, డాక్టర్ మాధవిలత, వసంత, సునంద, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ ప్రతిభ గాయత్రి, డాక్టర్ సౌషీల్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు గుర్తింపు నమోదు తప్పనిసరి

**: జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ**




మేడ్చల్--మల్కాజిగిరి, ఏప్రిల్ 25:జిల్లాలోని ప్రతి రైతు తప్పనిసరిగా రైతు గుర్తింపు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ సూచించారు. రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు నమోదు వ్యవస్థలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.రైతు గుర్తింపు సంఖ్య ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధులు నేరుగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పత్తి, వరి కొనుగోళ్లు, పంట రుణాల మంజూరు వంటి అంశాల్లో ఈ నమోదు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అదనంగా బీమా, సబ్సిడీలు, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలు వేగంగా అందేలా ఈ విధానం సహాయపడుతుందని పేర్కొన్నారు.నమోదు ప్రక్రియకు అవసరమైన పత్రాలుగా ఆధార్ కార్డు, భూమి పట్టా పాస్‌బుక్, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ తీసుకురావాలని తెలిపారు. ఓటీపీ ధృవీకరణ కోసం మొబైల్ నంబర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.మండలాల వారీగా రైతులు తమ పరిధిలోని వ్యవసాయ సహాయక అధికారులను సంప్రదించి రైతు వేదికలలో లేదా సమీప సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవచ్చని చెప్పారు.రైతులందరూ ముందుకు వచ్చి తమ వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వ పథకాల లబ్ధిని పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ పిలుపునిచ్చారు.

## వేసవి యోగా శిక్షణా తరగతులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఖమ్మం ఆధ్వర్యంలో స్థానిక కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల లో మే 1వ తారీకు నుండి 15వ తారీకు వరకు వేసవి యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు క్యాంప్ డైరెక్టర్ యోగాసన నేషనల్ జడ్జి నేషనల్ కోచ్ ఎండవ రమేష్ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు యోగా శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని జిల్లా యోగాసన కోఆర్డినేటర్ కమర్తపు గోపాలరావు తెలిపారు. వయోపరిమితి 10 సంవత్సరాలనుండి ఆ పైవారు పాల్గొనవచ్చునని ఆయన చెప్పారు. ఈ శిక్షణ తరగతులకు సంబంధించిన కిట్లు, మ్యాట్లు, వాటర్ బాటిల్స్ అభ్యర్థులే తెచ్చుకోవాలి. వివరాలకు 9 55 37 6 44 30, 79 899 78 0 12 లకు సంప్రదించాలని యోగా మాస్టర్ ఎన్ కోదండరావ్ తెలిపారు.

## కృత్రిమ మేధస్సే భవిష్యత్ వ్యాపార దిశకు దిక్సూచి

**సాయి కుమార్, మోహన్ ఎస్ రావు**




నేటి శుభోదయ ::శామీర్ పేట,ఏప్రిల్ 25:దేశ అభివృద్ధి లక్ష్యాల సాధనలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్ వ్యాపార వ్యవస్థలను సాంకేతికత ఆధారంగా పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని సాయి కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ మోహన్ ఎస్ రావు అభిప్రాయపడ్డారు. నగరంలోని విశ్వ విశ్వాని వ్యవస్థలు నిర్వహణ విద్యాసంస్థలో రెండు రోజులపాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో వారు ప్రసంగించారు.డిజిటల్ మార్పులు, కృత్రిమ మేధస్సు, స్థిర అభివృద్ధి అంశాలు పరస్పర అనుసంధానమై భవిష్యత్ ఆర్థిక వ్యవస్థకు పునాది వేస్తాయని వారు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవాలంటే సాంకేతిక పురోగతిని బాధ్యతాయుత అభివృద్ధితో మిళితం చేయాల్సిన అవసరం ఉందన్నారు.సదస్సులో దేశ విదేశాల నుంచి వచ్చిన విద్యావేత్తలు, పరిశ్రమ నిపుణులు, పరిశోధకులు పాల్గొని కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యాపార వ్యూహాలు, వృత్తాకార ఆర్థిక వ్యవస్థ, పునరుత్పాదక శక్తి, స్మార్ట్ నగరాల అభివృద్ధి, పచ్చ తయారీ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భవిష్యత్ భారత నిర్మాణంలో స్థిర అభివృద్ధి లక్ష్యాలను వ్యాపార విధానాలతో అనుసంధానించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.పాల్గొన్నవారి నుంచి విశేష స్పందన లభించి వందలాది పరిశోధన పత్రాలు సమర్పించబడటం సదస్సు ప్రాధాన్యతను చాటిచెప్పింది. యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం విశేషంగా నిలిచింది.సదస్సు ద్వారా ప్రపంచ స్థాయి సహకారానికి వేదిక కల్పించడంతో పాటు ఆవిష్కరణలకు దారితీసే చర్చలు జరిగాయని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమం లో మనోజ్ సిరామ్, డాక్టర్ ఎం. మదన మోహన్, డాక్టర్ శ్రీకాంత్, జి.ఎస్.ఎస్. వెంకటేశ్వరరావు, శ్రీరామకృష్ణ చిన్నం తదితరులు పాల్గొన్నారు.25ఎస్ ఎమ్ పి టి 2విక్షిత్ భారత్ ఏ2047 కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ సాయికుమార్, డాక్టర్ మదన్ మోహన్, వి వి ఐ ప్రెసిడెంట్ జి ఎస్ ఎస్ వెంకటేశ్వరా రావు తదితరులు

## భూకబ్జాకు యత్నం.. 13 మంది రిమాండ్




శామీర్‌పేట, ఏప్రిల్ 25:మండలంలోని బొమ్మరాసిపేట్‌లో భూవివాదం ఉద్రిక్తతకు దారితీసింది. వివాదాస్పద స్థలాన్ని అక్రమంగా ఆక్రమించేందుకు యత్నించిన 13 మందిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఘటనలో ఉపయోగించిన నాలుగు కార్లు, రెండు క్రేన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 24న సుమారు 50 నుంచి 60 మంది వ్యక్తులు గుంపుగా బొమ్మరాసిపేట్ గ్రామ పరిధిలోని వివాదాస్పద భూమిలోకి అక్రమంగా ప్రవేశించారు. అక్కడ విధుల్లో ఉన్న వాచ్‌మన్, కార్మికులను బలవంతంగా బయటకు పంపించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కంటైనర్‌ను క్రేన్ల సహాయంతో తొలగించి, తమకు సంబంధించిన మరో కంటైనర్‌ను ఉంచి భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలను ధ్వంసం చేయడంతో పాటు, అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై దాడికి పాల్పడ్డారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే శామీర్‌పేట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఘటనలో ప్రత్యక్షంగా పాల్గొన్న 13 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు పంపింది. అనంతరం వారిని చెర్లపల్లి కేంద్ర కారాగారానికి తరలించారు.ఇక, ఈ ఘటనలో పాల్గొన్న మరికొందరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించారు. భూమిపై వివాదం ఉందని తెలిసినా, డబ్బుల ఆశతో పనికి వచ్చిన వారి పాత్రపైనా విచారణ కొనసాగుతోందన్నారు.ఈ సందర్భంగా శామీర్‌పేట్ ఎస్‌హెచ్‌ఓ ఎస్. శ్రీనాథ్ మాట్లాడుతూ, భూముల ఆక్రమణ, దురాక్రమణ యత్నాలు, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. భూవివాదాలను చట్టబద్ధ మార్గాల్లోనే పరిష్కరించుకోవాలని సూచించారు. 'సెటిల్‌మెంట్' పేరుతో వివాదాల్లో జోక్యం చేసుకుని శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే, అలాంటి వారిపై పీడీ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.25ఎస్ ఎమ్ పి టి 1 సంఘటన స్థలంలో భూ కబ్జాదారులు



## మే 1వ తేదీ నుండి 11 వరకు పాలిటెక్నిక్ ఉచిత శిక్షణ తరగతులు

**: ప్రిన్సిపల్ నాగరాజ్.**




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని..: పాలిటెక్నిక్ ఎగ్జామ్స్ మే 13న ఉండడంతో, మహేశ్వరం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కాలేజీలో మే 1 నుండి 11వ తేదీ వరకు ఎగ్జామ్స్ సంబంధించిన ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ పి నాగరాజు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిక్షణ తరగతులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉంటాయి, అలాగే పాలీసెట్ 2026 హాల్ టికెట్ పొందిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, పాలిటెక్నిక్ అడ్మిషన్ల గురించి హెచ్ సి ఎల్ హెల్ప్ లైన్ సెంటర్ కూడా ఈ సంవత్సరం నుండి ఇక్కడ నిర్వహించబడుతుంది, వివరాలకు సంప్రదించవలసిన నెంబర్స్,8465039668,9490120175, సంప్రదించవచ్చు.



Sri P.NAGARAJU M.E. PRINCIPAL

## తొలగని ప్రైవేట్ లెక్చరర్, ఉద్యోగుల వెతలు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రైవేట్ కళాశాలలో డిగ్రీపై పనిచేసే ఉద్యోగులకు గత కొద్ది నెలలు గా జీతాలు చెల్లించకపోవడంతో ఆర్థిక బాధలకు గురి అవుతున్నారు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు సకాలంలో చెల్లించకపోవడం ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. లెక్చరర్ల కు యాజమాన్యాలు ఇచ్చే జీతాలపై ఆధారపడటంతో సకాలంలో చెల్లించకపోవడంతో పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు, నిత్యావసర వస్తువులు వంటి వాటిని కూడా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని యాజమాన్యాలు సకాలంలో చొరవ తీసుకొని కొంత మేరకు చెల్లిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఆయా కళాశాలలో పనిచేసిన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆర్థిక బాధలు ఎదురవుతున్న కళాశాల యాజమాన్యం సంబంధ బాంధవ్యాలు అనుబంధాల వల్ల జీతాలు సకాలంలో ఇవ్వకపోయినా సర్దుబాటు చేసుకుంటున్నారు. అయినప్పటికీ ఒకటి రెండు నెలలయితే సర్దుబాటు చేసుకోవచ్చు కానీ నాలుగైదు నెలలు చెల్లించుకోవడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారు. ఎక్కువ శాతం విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారానే చదవడం వల్ల కళాశాలకు వచ్చే ఆదాయం అంతంత మాత్రమే ఉంటుందని, అవి జీతభత్యాలకు సరిపోని పరిస్థితి. వచ్చిన ఆదాయం మెయింటెనెన్స్ టాక్సు, చిరు ఉద్యోగులకే చెల్లించడం జరుగుతుంది. ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా సకాలంలో చెల్లిస్తామన్న బకాయి కూడా ఆర్థిక భారం కళాశాల యాజమాన్యాలు పై పడుతుంది. తద్వారా అది ఆ కళాశాలలో పనిచేసే ఉద్యోగులపై వారి జీతభత్యాలపై పడుతుంది. కావున ప్రభుత్వం ఇకనైనా చొరవ చూపి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే ఉద్యోగుల బాధలు వేతనం తొలగిపోయి రెగ్యులర్ గా జీతం అందించే ఆస్కారం యజమాన్యాలకు ఏర్పడుతుంది. గత ప్రభుత్వంలోని ఈ రియంబర్స్మెంట్ పేరుకుపోయి ఉన్నాయి. పెండింగ్ లో ఉన్నాయి. ప్రభుత్వం దశలవారీగా పాత బకాయిలతో పాటు ఈ ప్రభుత్వం వచ్చినాటి నుంచి చెల్లించాల్సిన వాటిని చెల్లిస్తే ఉద్యోగులకు ఊరట కలిగిస్తుంది.

అందరికీ హామీలు ఇస్తూ కొన్ని పథకాల వారికి డబ్బులు వేస్తూ ఫీజు రియంబర్స్మెంట్ విషయంలో జాప్యం చేయడం వల్ల విద్యార్థులు తమ చదువు ముగించుకున్న సర్టిఫికెట్లను తీసుకోలేని పరిస్థితి ఉంది. బాకీ లో ఉన్న ఫీజు బకాయిలను చేలిస్తేనే సర్టిఫికెట్లను కొన్ని కళాశాలలు ఇస్తున్నారు. కొందరు హామీ పత్రం తీసుకొని విద్యార్థులు చదువులకు మా ఆటంకం కలిగించకుండా వారి సర్టిఫికెట్లను తిరిగి ఇస్తున్నారు.

ఎప్పటికైనా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉంటుంది.

## దోమలు పుట్టకుండా, కుట్టకుండా చర్యలు తీసుకోవాలి

- దోమలను నివారించి మలేరియ లేకుండా చేద్దాం

జిల్లా మలేరియ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని దోమలు పుట్టకుండా, కుట్టకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఖమ్మం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో అర్బన్ మలేరియా సిబ్బంది "దోమలు పుట్టకుండా , కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు.దోమల పెరుగుదలను అరికట్టడం వల్ల మలేరియాను అంతం చేయగలమని, ఆరోగ్యం మన హక్కు, దానిని కాపాడుకోవడం మన బాధ్యత అని, మలేరియా నివారణకు పాటించవలసిన ముఖ్యమైన చర్యలు ఇళ్లలో, పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని, నీటి ట్యాంకులు, డబ్బాలు మూతలతో మూసి ఉంచాలని, రాత్రి పూట దోమతెర వినియోగించాలని, దోమల నివారణ కోసం జాగ్రత్తలు పాటిస్తూ దోమలను నివారించే మందులను, మాస్కిటో బ్యాట్ ను వినియోగించాలని, తగిన

జాగ్రత్తలు తీసుకుంటే - మలేరియా దూరమవుతుందని,జ్వరం, చలి, వణుకు, ఒళ్లు నొప్పులు, వాంతులు, అలసట వుంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకుని మందులు వాడాలని, మన సంకల్పం - మలేరియా రహిత భారత్ అని, మన చర్యలు, మన రక్షణ ఆరోగ్యకరమైన కుటుంబం - సురక్షితమైన సమాజం అని, మలేరియా రాకుండా ప్రతి ఒక్కరూ కలసి కృషి చేద్దామని, దోమల పెరుగుదలను ఆపుదాం,మలేరియాను నిర్మూలిద్దాం, తగిన జాగ్రత్తలు తీసుకుంటే మలేరియా తప్పక దూరమవుతుందని అయన తెలిపారు. కార్యక్రమంలోహెల్త్ ఎడ్యుకేటర్ వేణు గోపాల్, హెల్త్ ఇన్స్పెక్టర్ మహ్మద్ మన్నన్, ఇతగాని వెంకటేశ్వర్లు, అర్బన్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు మార్కింగ్-పనులు ప్రారంభం



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 25 నేటి శుభోదయ: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ వసంతాపూర్ లో డబుల్ సిసి రోడ్డు నిర్మాణ పనుల కోసం రోడ్డు మార్కింగ్,అర్ అండ్ బి అధికారలు,టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ గద్దె బాబు పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వసంతాపూర్ ప్రభుత్వ పాఠశాల హనుమాన్ జంక్షన్ నుండి అంగన్వాడి పాఠశాల జంక్షన్ వరకు డబుల్ సిసి రోడ్డు మంజూరు కావడంతో మున్సిపల్ సంబంధిత అర్ అండ్ బి అధికారులు,టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి రోడ్డు మార్కింగ్ ఇవ్వడం జరిగింది.రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్ కు తెలుపుతూ,జరుగుతున్న అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.తమతో పాటు సంబంధిత అర్అండ్ బి ఏఈ రాజశేఖర్,టౌన్ ప్లానింగ్ అధికారి కృపాకర్,బొజ్జ వినేష్,గ్రామపెద్దలు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చాడ కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొన్న ప్రముఖులు




మియాపూర్ అక్షిత ప్రతినిధి.. : మియాపూర్ డివిజన్ నివాసితులు ఫౌండేషన్ సభ్యులు చాడ కమలాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు వెంకట్రావు, వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, పవన్, బాలు, చిన్న, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, కంచర్ల పవన్ రెడ్డి, గోపి పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం , సద్భావనకు చిహ్నం గా నిలచింది.

## జిల్లా పోలీస్ కార్యాలయం, ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ

వెంకటరాములు కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి జిల్లా పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్.



సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 25 నేటి శుభోదయప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలకు నారాయణఖేడ్ పట్టణంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ హాజరై, వెంకటరాములు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వెంకటరాములకు రావలసిన అన్ని రకాల ప్రయోజనాలు (బెనిఫిట్స్) సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు తేది 23.04.2026న నారాయణఖేడ్ నుండి జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌కు బైక్‌పై వెళ్తుండగా, ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో న్యాల్కల్ మండలం, చాల్కి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం కొండాపూర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ నిన్న రాత్రి ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట జహీరాబాద్ డిఎస్పీ సైదా నాయక్, జహీరాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, జహీరాబాద్ రూరల్ ఎస్ఐ కాశీనాథ్, నారాయణఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల ప్రభంజనం







ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల ప్రభంజనం వైభవం కొనసాగింది. భవిష్యత్తులో కూడా కొనసాగు వచ్చునని భావిద్దాం. తొలుత ప్రముఖ నటుడు తెలుగుజాతి ఖ్యాతిని దేశవ్యాప్తంగా నినదించి దేశ రాజకీయాలను శాసించే విధంగా కీర్తి పతాకాన్ని ఎగురవేసిన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించి దశాబ్ద కాలం ఎన్టీ రామారావు చంద్రబాబు వంటి వారు అధికారంలో ఉన్నారు. అలాగే ప్రముఖ నటుడు మెగాస్టార్ చిరంజీవి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేసి సుమారు 19 కు పైగా సీట్లు గెలుచుకొని అప్పటి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేసి కేంద్ర పదవులు అనుభవించడం జరిగింది. తదునంతరం ప్రజారాజ్యం పార్టీని రద్దు చేసుకొని రాజకీయాల నుండి వైదొలగటం జరిగింది. అలాగే ప్రముఖ రాజకీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి వై ఎస్ ఆర్ సి పి పార్టీ ఏర్పాటు చేసి పార్లమెంట్ కొన్ని అసెంబ్లీ సీట్లను గెలుచుకోవడం జరిగింది. అలాగే మరో నటుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని ఏర్పాటు చేసి ఉమ్మడి రాష్ట్రాలలో ఆ పార్టీ క్యాడర్ ఏర్పాటు చేసుకొని ప్రత్యక్ష రాజకీయాల్లో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు పోటీ చేయలేదు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలుగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్ర సమితి ని కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏర్పాటు చేసి తెలంగాణ పోరాటం సాగించి తెలంగాణ సిద్ధించిన అనంతరం ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగిడి దశాబ్ద కాలం అధికారంలో కొనసాగటమే కాక తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములయ్యారు. మారుతున్న కాలమాల పరిస్థితుల దృశ్య కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె కవిత ఆ పార్టీని వీడి నూతన పార్టీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు . అలాగే ప్రముఖ సుప్రీంకోర్టు లాయర్ డాక్టర్ ఈడ శేషగిరిరావు సమాజంలో నూతన మార్పులను నూతన వరవడిని బడుగు బలహీన వర్గాల సంక్షేమ మే ధ్యేయంగా ఆధార పార్టీ ఆవిర్భావింప చేయడం జరిగింది. స్థానిక ఎన్నికలలో పోటీ కూడా చేయడం జరిగింది. రానున్న అసెంబ్లీ కార్పొరేషన్ వంటి ఎలక్షన్లలో పోటీలో పాల్గొనేందుకు రంగం సిద్ధం చేసుకుంటుంది. తీన్మార్ మల్లన్న సైతం పార్టీ ఏర్పాటు చేసి స్థానికల ఎన్నికలలో పోటీ చేసి గట్టి పోటీని ఇవ్వడం జరిగింది. తెలంగాణలో స్థానిక ఎన్నికలలో కొన్నిచోట్ల పోటీ చేసిన జనసేన తెలుగుదేశం పార్టీలు కొన్ని చోట్ల విజయం సాధించాయి. ఉమ్మడి రాష్ట్రంగా విడిపోయి తొలినాళ్లలో ఆంధ్రప్రదేశ్లో ప్రాంతీయ పార్టీలైన వైఎస్ఆర్సిపి తెలుగుదేశం పార్టీలో అధికారంలో కొనసాగాయి. ప్రస్తుతం జనసేన తెలుగుదేశం బిజెపి ఉమ్మడి కూటమిగా ఆంధ్ర ప్రదేశ్ లో అధికారాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడ ప్రాంతీయ పార్టీలైన వైఎస్ఆర్సిపి తెలుగుదేశం జనసేన వంటి పార్టీ లా హవా కొనసాగుతుంది. రానున్న స్థానిక ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలలో హోరాహోరీగా తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ గెలుపు ఓటములు కేంద్ర ప్రభుత్వం పై ప్రభావం చూపి వారిని శాసించే విధంగా కూడా ప్రభావితం చేయవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జాతీయ పార్టీ పార్టీలైన బిజెపి కమ్యూనిస్టు కాంగ్రెస్ వంటి పార్టీల ప్రభావం అంతగా కనిపించకపోవడం దురదృష్టకరం. యువత మహిళలు వృద్ధులు బడుగు బలహీన వర్గాలు ప్రాంతీయ పార్టీల వైపై మగ్గుచూపుతున్నాయి. కేంద్రంలో జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రభావాన్ని బట్టి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి ఏ పార్టీ వైపు మొగ్గుచూపుతోందో మీ పార్టీకి మద్దతిస్తుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం తెలుగుదేశం జనసేనకు అండగా బిజెపి ప్రభుత్వం సహకరిస్తుంది. పరిస్థితులు మారితే వేరే వారితోనైనా పొత్తు పెట్టుకో వచ్చు. తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటరిగానే పోటీ చేస్తుంది. స్థానిక ఎన్నికల్లో అక్కడి పరిస్థితులు దృశ్య వివిధ పార్టీలలో పొత్తులు పెట్టుకొని గెలుపొందడం జరిగింది. రానున్న నగర కార్పొరేషన్ ఎన్నికలలో బిజెపి తన మిత్రపక్షం జనసేనతో తెలుగుదేశంతో పొత్తు కుదుర్చుకుంటుందా లేదా వేచి చూడాల్సిన అవసరం. బిజెపి ఒంటరి బరిలో దిగితే తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీలు కూడా ఒంటరిగా దిగుతాయా వేచి చూడాల్సిన అవసరం ఉంది. బిఆర్ఎస్ పార్టీ సైతం రానున్న ఎన్నికలలో తన పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం సంతరించుకోవడం కోసం అహర్నిశలు కష్టపడుతూ ప్రజల మధ్యలో నిరంతరం తిరుగుతూ పోరాటాలు కొనసాగిస్తుంది. అలాగే ఈ పార్టీ ఒంటరిగా చేస్తుందా లేదా ఎవరితోనైనా పొత్తు పెట్టుకుందాం వేచి చూడాల్సిన అంశం. కొత్తగా ఏర్పాటు చేయనున్న కల్వకుంట్ల కవిత సైతం రానున్న స్థానిక కార్పొరేషన్ ఎన్నికలలో బరిలోకి దిగుతుందా లేదా ఎవరితోనైనా పొత్తు పెట్టుకుని దిగుతుందా చూడాల్సిన అవసరం ఉంది. తెలంగాణ...

# మేడిగడ్డ బ్యారేజ్ పనులు ప్రారంభం

- సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో కరువు పరిస్థితులు
- ఎట్టకేలకు పునరుద్ధరణకు గ్రీన్ సిగ్నల్
- రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశాలు
- వచ్చే మే - జూన్ నెలలో కాళేశ్వరం మోటార్ల జలగర్జన ప్రారంభం
- శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీరులేక అవస్థలు
- రాష్ట్ర రైతుల పంటలకు నీరు అందించే విధంగా ముందస్తుగా ప్రభుత్వం చర్యలు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఎట్టకేలకు కీలక మలుపు తిరిగిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మేడిగడ్డ బ్యారేజ్ పునరుద్ధరణ పనులకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు వెంటనే పనులు ప్రారంభించగా, రెండునెలల్లో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన డెడ్‌లైన్ ఇచ్చారు. ఇప్పటికే నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిస్థితే దీనికి ప్రధాన కారణంగా మారింది. రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అత్యవసర చర్యలకు దిగింది. వచ్చే మే-జూన్ నాటికి కాళేశ్వరం ప్రాజెక్ట్ మోటార్లు మళ్లీ జలగర్జన చేయనున్నాయని అధికారులు చెబుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సమస్యకు ఉపశమనం లభించే అవకాశం ఉంది.రైతుల పంటలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తుగా నీటి సరఫరా చేపట్టేలా ప్రభుత్వం వ్యూహాత్మక చర్యలు ప్రారంభించింది. మేడిగడ్డ పనులు వేగంగా పూర్తి చేస్తే, కాళేశ్వరం ప్రాజెక్ట్ మళ్లీ పూర్తి సామర్థ్యంతో పనిచేసే దిశగా అడుగులు పడనున్నాయి.మేలోగా బ్యారేజీ పునరుద్ధరణకు అవసరమైన డిజైన్లను సిద్ధం చేసే పనిలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తలమునకలైంది.సూపర్ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో కరువు పరిస్థితులు తలెత్తే అవకాశముండటంతో, కాళేశ్వరాన్ని ఎలాగైనా సిద్ధం చేయాలని ఇప్పటికే నిపుణులు ప్రభుత్వానికి సూచించినట్లు సమాచారం. బోర్ తవ్వకాల ద్వారా కీలక సమాచారం లభించే అవకాశముండటంతో, రోటర్ టైప్ డ్రిల్లింగ్ విధానంతో ముమ్మరంగా తవ్వకాలు చేపడుతున్నారు. ఈ తరహా యంత్రాలు దేశవ్యాప్తంగా పరిమితంగా ఉండటంతో, వాటిని సమకూర్చేందుకు ఎన్డీఎస్ఏ కృషి చేస్తోంది.మేడిగడ్డ బ్యారేజీలో 2023 అక్టోబరులో ఏడో బ్లాకులోని రెండు పిల్లర్లు కుంగినప్పటి నుంచి నీటిని దిగువకు వదులు తున్నారు. దీంతో సంవత్సరానికి సుమారు 500 టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. రాబోయే కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని శాస్త్రవేత్తలు సూచించారు.ఇప్పటికే కుంగిన ప్రాంతాల పునాదుల్లోకి ఇసుక, నీటి ప్రవాహం చేరింది. ప్రస్తుతం ర్యాఫ్ట్ వద్ద బోర్ డ్రిల్లింగ్ పనులు చేపడుతున్నారు. ఈ తవ్వకాల సమయంలో కుదుపు లేకుండా ఉండేందుకు రోటర్ టైప్ ఆధునిక యంత్రాలను వినియోగిస్తున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద ఒకేసారి పనులు చేపట్టాలంటే 100కు పైగా డ్రిల్లింగ్ యంత్రాలు అవసరమని ఎన్డీఎస్ఏ సూచించింది. ఈ మేరకు సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ నిపుణుల పర్యవేక్షణలో పరీక్షలు కొనసాగు తున్నాయి. మేడిగడ్డలో గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ స్కానింగ్, ఎలక్ట్రికల్ రెసిస్టివిటీ టెస్టులు, డ్రోన్ సర్వేలు చేపట్టాల్సి ఉంది. మే తర్వాత వర్షాలు కురిసే అవకాశ ముండటంతో పనుల్లో వేగం పెంచాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించింది. ఈ పరీక్షల అనంతరం మేడిగడ్డ పునరుద్ధరణకు అవసరమైన చర్యలపై స్పష్టత రానుందని అధికారులు తెలిపారు. పరీక్షల ఆధారంగా డిజైన్లను కన్సల్టెంట్ సంస్థ రూపొందించనుంది. ఈ పనులకు ఐఐటీ ముంబయి నిపుణులు సహకరించనున్నారు. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాల మేరకు నీటిపారుదల శాఖ బ్యారేజీల పునరుద్ధరణ చర్యలను జాగ్రత్తగా చేపడుతోంది. పరిశోధనలకు అవసరమైన యంత్రాలను ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించడంతో అధికారులు ఆ పనుల్లో నిమగ్నమయ్యారు.

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమరోత్సాహంతో పని చేయాలి: నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి: సిద్దిపేట క్యాంపు ఆఫీస్ లో కాంగ్రెస్ సన్నాహక సమావేశం..పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించి, జిల్లాలోని అన్ని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో జయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీల అమలు తీరును క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. గత పదేళ్ల పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగిస్తూ, నేడు ఇందిరమ్మ రాజ్యం పేదవాడి ఇంటికి సంక్షేమం అభివృద్ధి జరిగేట్లుగా పాలన కొనసాగిస్తున్నామన్నారు. రుణమాఫీ మొదలుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలు ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచాయని ఇదే ఉత్సాహంతో ఎన్నికల బరిలోకి దిగాలని ఆయన స్పష్టం చేశారు.ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో మళ్ళీ పార్టీ జెండాను రెపరెపలాడించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన గుర్తు చేశారు. కార్యకర్తలే పార్టీకి అసలైన పట్టుకొమ్మలని, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల్లో గెలుపు ద్వారానే గ్రామీణ స్థాయి వరకు అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని, అందుకే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో గ్రూపు విభేదాలకు తావు లేకుండా, అందరూ ఒకే తాటిపై నడవాలని నీలం మధు పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపికలో కష్టపడి పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేసేలా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరాలని, మెదక్ పార్లమెంట్ పరిధిలో క్లీన్ స్వీప్ చేయడమే మన లక్ష్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు, అనంతరం సిద్దిపేట టౌన్ లోని శ్రీ పెద్దమ్మ దేవాలయంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకోవడం జరిగింది, అలాగే స్థానిక కాంగ్రెస్ నాయకులు చెంది శ్రీనివాస్ మరియు ఇబ్రహీం షా గారి నివాసాలలో తేనేటి విందులో పాల్గొన్నాను.. ఈ కార్యక్రమాలలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు భూధం లక్ష్మీ, మండల అధ్యక్షులు బిక్షపతి, బ్రహ్మ



రామచందర్, కౌన్సిలర్స్ ఎల్లమ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నారాయణ, కలియుద్దీన్, దాస్ అంజన్న, మార్క్ సతీష్ గౌడ్, పెద్దన ఆలయ గౌరవ అధ్యక్షులు చింతమడక రాజయ్య, గుడి చైర్మన్ నాయిని శేఖర్, నిర్వాహకులు గడిల శ్రీనివాస్, సత్య నారాయణ, గుర్రాల శ్రీహరి, చాంది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ 29వ వార్డులో డ్రైనేజ్ సమస్యపై వినతి పత్రం

కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన నాగారం వినోద్ కుమార్

కాల్వలో దుర్వాసనరాత్రి అయితే దోమల బెడద వార్డు ప్రజలకు రోజు ఇబ్బందులు



ఏప్రిల్ 25 నేటి శుభోదయ: వికారాబాద్ పట్టణంలోని 29వ వార్డులో బీజేఆర్ చౌరస్తా నుండి రామయ్యగూడకు వెళ్లే ప్రధాన మార్గంలో తీవ్ర డ్రైనేజ్ సమస్య నెలకొన్నది. డ్రైనేజ్ పైపులు లీక్ అవుతూ మురుగు నీరు తాగునీటిలో కలుస్తున్న పరిస్థితి ఏర్పడటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ29వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు నాగారం వినోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ మార్గంలో గత కొంతకాలంగా కాల్వలు సరిగా శుభ్రం చేయకపోవడంతో మురుగు పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోంది. కాల్వలపై ఉన్న పైకప్పులను తొలగించి ఇప్పటి వరకు తిరిగి ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రజలు రోజువారీగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వలు తెరిచి ఉండటంతో ప్రమాదాల భయం నెలకొనడంతో పాటు చిన్నపిల్లలు, వృద్ధులు వెళ్లడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడింది.దాదాపు రెండు నెలలుగా ఈ సమస్య కొనసాగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం స్థానికుల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ముఖ్యంగా మురుగు నీరు తాగునీటిలో కలుస్తుండటంతో ఆరోగ్య సమస్యలు





తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దోమలు పెరుగుతూ వ్యాధులు వ్యాపించే పరిస్థితి ఏర్పడుతుందని కూడా వారు పేర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన నాగారం వినోద్ కుమార్ వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా కాల్వలను వెంటనే శుభ్రం చేయించి పైకప్పులను తిరిగి ఏర్పాటు చేయాలని, డ్రైనేజ్ లీకేజీని పూర్తిగా నివారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల సమస్యలను అర్థం చేసుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యం, భద్రతకు సంబంధించి ఉన్న ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని వార్డువాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మహేశ్వరం డిపో ఎదుట సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల పాలాభిషేకం



( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ కార్మికులు.. గత మూడు రోజులుగా సమ్మె చేస్తున్న సందర్భంలో జేఏసీ నాయకులతో ప్రభుత్వం మాట్లాడి ఆర్టీసీ కార్మికులకు కట్టుబడి ఉన్నాము అంటూ కార్మికులను ప్రభుత్వ రంగంలో చేరుస్తామని చెప్పడంతో.. డిపో సిబ్బంది కార్మికులు సమ్మెను విరమించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి పాలాభిషేకం చేయడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో డిపో మేనేజర్ లక్ష్మీ సుధా ఏ ఎఫ్ జనార్ధన్ మరియు జేసీ చైర్మన్ శంకర్ నాయక్ కన్వీనర్ పాషా జితేందర్ జయేందర్ కృష్ణ షరీఫ్ ఖాన్ జగన్ సుధాకర్ ఆర్ పి నాయక్ రాఘవేందర్ మరియు మెకానిక్ సోదరులు కార్మికులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## విద్యుత్ సమస్యలపై ఏడీని కలిసిన సర్పంచ్ సంగమేష్ పటేల్



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో ఉన్న విద్యుత్ ఏడీ కార్యాలయంలో శనివారం తొర్నల్ గ్రామ సర్పంచ్ సంగమేష్ పటేల్ మర్యాదపూర్వకంగా విద్యుత్ ఏడీని కలిసి గ్రామంలో నెలకొన్న పలు విద్యుత్ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, తక్కువ వోల్టేజ్, లైన్ల మరమ్మతులు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరగా, విద్యుత్ ఏడీ స్పందిస్తూ సమస్యలను ప్రాధాన్యతగా తీసుకొని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మానుర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు: సుభాష్ పటేల్, మాజీ సర్పంచ్ పండరి పటేల్, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాడ కమలాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాల్గొన్న ప్రముఖులు



మియాపూర్ నేటి శుభోదయ.. : మియాపూర్ డివిజన్ నివాసితులు ఫౌండేషన్ సభ్యులు చాడ కమలాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారిని కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు వెంకట్రావు, వినోద్ చౌదరి, ఎం ఆర్ కె చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, పవన్, బాలు, చిన్న, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, కంచర్ల పవన్ రెడ్డి, గోపి పుట్టినరోజు సందర్భంగా మన డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.ప్రసాద్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ సంప్రదాయ శాలువాతో ఆయనను సత్కరించడం గౌరవం , సద్భావనకు చిహ్నం గా నిలచింది.

## కాలనీల అభివృద్ధి నీటి సంరక్షణపై సైబరాబాద్ మున్సిపల్ అధికారుల సమీక్షా సమావేశం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :సైబరాబాద్ పరిధిలోని కాలనీల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా శనివారం రోజు మున్సిపల్ కమీషనర్ సృజన, జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడే ఇతర ఉన్నతాధికారులతో కలిసి వివిధ కాలనీ అసోసియేషన్ల ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో చర్చించిన ప్రధాన అంశాలు నీటి పొదుపు - ఇంకుడు గుంతల నిర్మాణం రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి వృధాను అరికట్టాలని అధికారుల కోరారు. ప్రతి ఇంట్లో,కాలనీ ఖాళీ ప్రదేశాలలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల భూగర్భ జల మట్టం పెరుగుతుందని, భవిష్యత్తులో నీటి ఎద్దడి ఉండదని వివరించారు.పార్కుల అభివృద్ధి: కాలనీలలోని పార్కులను సుందరీకరించడంతో పాటు, పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పార్కులలో వాకింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆటస్థలాలు మరియు సరైన లైటింగ్ వ్యవస్థ ఉండేలా చూడాలని కాలనీ అసోసియేషన్లకు సూచించారు.పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ: చెత్తను ఎక్కడికక్కడ వేయకుండా, తడి-పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. కాలనీలను 'జీరో వేస్ట్' జోన్లుగా మార్చేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు.కాలనీ అసోసియేషన్ల భాగస్వామ్యం: స్థానిక సమస్యల పరిష్కారంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లు (ఆర్ డబ్ల్యు ఏ) క్రియాశీలక పాత్ర పోషించాలని, అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ కాలనీల అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జోనల్ అధికారులు, సర్కిల్ స్థాయి అధికారులు వివిధ కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన చిర్రా రవీందర్ యాదవ్

### ప్రతిభ కనబరించిన విద్యార్థులకి కేటీఆర్ తో కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సన్మానం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. :భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శేరిలింగంపల్లిలోని తాజా రాజకీయాలపై సుధీర్ఘంగా చర్చించారు. పార్టీ కార్యక్రమాల అమలు తీరును కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్బంగా చిర్రా రవీందర్ యాదవ్ ను కేటీఆర్ అభినందించారు. అనంతరం కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ తిరుపతి శ్రీవారి ప్రసాదంను అందించారు. అలాగే ప్రతిభ కనబరించిన పలువురు విద్యార్థులను కేటీఆర్ తో కలిసి చిర్రా రవీందర్ యాదవ్ సన్మానించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గంపెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు పండించిన వరి ధాన్యానికి సరైన ధర లభించేలా ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందన్నారు. గ్రేడ్-ఎ రకం వరికి క్వింటాల్‌కు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర నిర్ణయించి రైతుల వద్ద నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు మధ్యవర్తుల బారిన పడకుండా, పారదర్శకంగా మరియు వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ సాగేందుకు ఈ కేంద్రాలు దోహదపడతాయని చెప్పారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులురైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశుసంవర్ధక సేవలలో వెటర్నరీ వైద్యుల పాత్ర అమూల్యం: బైండ్ల కృష్ణ



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామ వెటర్నరీ వైద్యుల కార్యాలయంలో శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు బైండ్ల కృష్ణ గ్రామ వెటర్నరీ వైద్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధిలో వెటర్నరీ వైద్యుల సేవలు ఎంతో కీలకమని, రైతు కుటుంబాలకు వారి సేవలు అమూల్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొని వెటర్నరీ వైద్యుల సేవలను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు కూడా పాల్గొని వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరిస్తాం

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి - పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ అజెండా -- భద్రత, భరోసా కల్పనపై దృష్టి**

**- ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు స్వీకరించడం మంచి పరిపాలనకు నిదర్శనం**

**- ప్రతి క్లస్టర్‌లో ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యలపై ప్రత్యక్ష అవగాహన**

**- తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




ఖమ్మం, తిరుమ లాయపాలెం, నేటి శుభోదయ ::: ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన సమస్యను గరిష్టంగా మూడు నెలలలోపు పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి భద్రత, భరోసా కల్పించడమే అజెండాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. అభివృద్ధిని ఎక్కడా చిన్న చూపు చూడకుండా పెండింగ్ పనులను పూర్తి చేస్తూ, గత ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ ఎన్నికల హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.పేద ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్ల లోనే అధికారులను ప్రజల వద్దకు పంపి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించి సంక్షేమ కార్యక్రమాలు అందించామని మంత్రి తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి వారం ఒక శాఖ ఆధ్వర్యంలో గ్రామాల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మేలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలోనీ గ్రామ పంచాయతీలలో ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజా దర్బార్‌లో వచ్చిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.నేలకొండపల్లి మండలంలో వచ్చిన దరఖాస్తుల్లో దాదాపు 55 శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చినవేనని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేయడంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. మే నెలలో రెండవ విడత, తదుపరి విడతల్లో కూడా అర్హులైన పేదలకు ఇండ్లు అందిస్తామని తెలిపారు. ధరణి కారణంగా ఏర్పడిన భూ సమస్యలను భూభారతి ద్వారా పరిష్కరించే ప్రయత్నం జరుగుతోందని, సాదా బైనమా దరఖాస్తులను పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఆసరా పెన్షన్, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్రమపద్ధతిలో పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజలు తొందరపడకుండా ప్రశాంతంగా దరఖాస్తులు సమర్పించాలని, ప్రతి ఒక్కరి దరఖాస్తును స్వీకరించి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు. సుబ్లేడు గ్రామానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరుకు ప్రభుత్వ అనుమతి తీసుకొని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ప్రజల వద్దకే వచ్చి సమస్యలు స్వీకరిస్తున్నారని చెప్పారు. కొన్ని సమస్యలు వెంటనే, మరి కొన్ని కొంత సమయం తీసుకున్నప్పటికీ ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ఉదయం నేలకొండపల్లి మండలంలో ప్రజా దర్బార్ విజయవంతంగా నిర్వహించామని, ప్రస్తుతం తిరుమలాయ పాలెం మండలంలో కొనసాగుతోందని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం మంచి పరిపాలనకు సూచిక అని పేర్కొన్నారు. ప్రతి అర్జీపై ఫాలోఅప్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్, మండల ప్రత్యేక అధికారి, వివిధ శాఖల ఉన్నతాధికారుకు, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ శాఖ, సంగారెడ్డి జిల్లా నకిలీకి అడ్డుకట్ట.. రైతుకు భరోసా!


**విత్తన 'నాణ్యత'పైనే సర్కారు దృష్టి రైతన్నకు నమ్మకమైన విత్తనమే అందించడమే లక్ష్యం**

**పంట మార్పిడితోనే పసిడి లాభాలు**

**విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి.**




సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో వ్యవసాయశాఖ అధికారులు, విత్తన డీలర్లు, సహకార సంఘాలు, ఎఫ్పీఓల ప్రతినిధులతో నిర్వహించిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "యదా బీజం తదా సస్యం" అనే సూత్రాన్ని ప్రస్తావిస్తూ




నాణ్యమైన విత్తనాల ప్రాముఖ్యతను వివరించారు. జిల్లాలో పత్తి, వరి, జొన్న, సోయాబీన్, కందులు, మినుములు వంటి పంటలు సాగవుతున్నందున రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో కల్తీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితుల్లో వారిని నాణ్యమైన విత్తనాల వినియోగం వైపు మళ్లించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్వేష్ రెడ్డి అన్నారు.వరి సాగుపైనే కాకుండా, రైతులు లాభదాయకమైన ఇతర పంటల వైపు మొగ్గు చూపాలని చైర్మన్ సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా పెసర, కంది, మినుము, శనగ, వేరుశనగ, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారాఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు.విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై విత్తన ఉత్పత్తి చేపడుతుందని, కఠినమైన ప్రమాణ పరీక్షల తర్వాతే వాటిని ధృవీకరించి రైతులకు అందజేస్తున్నామని భరోసా ఇచ్చారు.వానకాలం సీజన్కు సిద్ధం- ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు సంబంధించి జిల్లాల్లో విత్తనాల కొరత లేదని ఆయన వెల్లడించారు. సన్న రకాలు బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అలాగే దొడ్డ రకాలు కెఎన్ఎం 118, ఎమిటియు 1010 కూడా రైతులకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.ప్రభుత్వం సూచించిన ఈ రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని, విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను ప్రతి విత్తన డీలర్ అమ్మాలని కోరారు. అలాగే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలను సకాలంలో అందజేస్తామని పేర్కొన్నారు.ఈ వానకాలంలో సుమారు 1.57 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని, ఇందుకు 40 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని అంచనా వేశారు. ఇందులో కనీసం 20 వేల క్వింటాళ్లను విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. త్వరలో రాబోయే నూతన విత్తన చట్టం రైతుల హక్కులతో పాటు డీలర్ల ప్రయోజనాలను కూడా కాపాడుతుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ కె. శివప్రసాద్ గారు మాట్లాడుతూ డీలర్లు నకిలీ విత్తనాలను విక్రయించకూడదని, ప్రైవేట్ కంపెనీల ప్రలోభాలకు లోనై రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు కృత్రిమ కొరత సృష్టించరాదని, గరిష్ట చిల్లర ధర (ఎమ్మార్పీ) కంటే ఎక్కువకు అమ్మకాలు జరపరాదని సూచించారు.విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లు ప్రతి నెల 5వ తేదీ లోగా మండల వ్యవసాయ అధికారి/ఏడీఏ/డీఏఓ/సిడీఏ కార్యాలయాలకు స్టాక్ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేయబడ్డాయని, ముఖ్యంగా సరిహద్దు ప్రాంతాల్లో హెచ్టీ పత్తి విత్తనాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మే 4 నుండి 9 వరకు నిర్వహించే ఫార్మర్స్ వీక్ సందర్భంగా రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేసి, సరైన లేబులింగ్ మరియు ధృవీకరణ కలిగిన విత్తనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. డీఎస్పీ శ్రీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 8712656777 కు కాల్ చేయాలని సూచించారు. సమాచారాన్ని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, నకిలీ విత్తనాల విక్రయంపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.వ్యవసాయ శాఖ ద్వారా ఇప్పటికే డీలర్లకు సీడ్ యాక్ట్ మరియు ఎరువుల చట్టాలపై శిక్షణలు నిర్వహించినట్లు, నకిలీ విత్తనాల విక్రయం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో డీసీఓ శ్రీ కిరణ్ కుమార్, డీహెచ్ఎస్ఓ శ్రీ సోమేశ్వర్, డీఎస్పీ శ్రీ సత్తయ్య గౌడ్, ఎస్బీ ఇన్స్పెక్టర్, మార్క్ఫెడ్ డీఎం, టీజీ సీడ్స్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ శర్మ, టీఎస్ఎస్ఓసీ రీజినల్ మేనేజర్ అతుల్ కుమార్ జైన్, వ్యవసాయ శాఖ ఏడీఏలు, ఏఓలు, పీఏసీఎస్ సీఈఓలు, విత్తనాలు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి/జేడీఏ సంగారెడ్డి జిల్లా-టీజీ



## బేగంపేటలో రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలి

**కారు తో ఢీకొట్టిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**మృతుని బంధువు మబ్బు తిరుపతి**



మంథని, ఏప్రిల్-25, నేటి శుభోదయ: మంథని డివిజన్ లోని రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ఈనెల 20వ తేదీ రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన యువకుడి కుటుంబానికి న్యాయం చేయాలని, కారు తో ఢీకొట్టిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుని బంధువు మేనమామ మబ్బు తిరుపతి అధికారులను శనివారం ఒక ప్రకటనలో కోరారు. ముత్తారం మండలం మైదంబండ గ్రామ పంచాయతీ లోని సర్వారం గ్రామానికి చెందిన పెయ్యల సాయి (23) ఓసిపి-2 లో ప్రైవేట్ ఉద్యోగం చేసుకొని జీవిస్తున్నాడని, అతను ఈనెల 20వ తేదీ రాత్రి ఓసిపి-2 లో ఉద్యోగానికి వెళుతుండగా రామగిరి మండలం బేగంపేట గ్రామంలో ముత్తారం గ్రామానికి చెందిన కారు ఢీ కొట్టి వెళ్లిపోయిందని, ఈ ప్రమాదంలో సాయి అక్కడికక్కడే మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. కారు తో ఢీ కొట్టి యువకుడి మృతికి కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని, పేద కుటుంబమైన సాయి తల్లిదండ్రులను ఆదుకోవాలని తిరుపతి తెలిపారు. లేనియెడల కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తిరుపతి తో పాటు బంధువులు ఆకుల ఓదెలు, పిడుగు రవి, సాదుల వినయ్, ఊదరి శివ శంకర్, పందుల అజయ్ హెచ్చరించారు.

## నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేరుస్తాం

**: ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని మార్డి గ్రామానికి చెందిన కట్కే ప్రియాంక భర్త రమేష్ గారి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై, గృహ ప్రవేశాన్ని శుభాకాంక్షల మధ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కలగడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సురక్షితమైన నివాసం కలిగి ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.లబ్ధిదారురాలు కట్కే ప్రియాంక కుటుంబ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ, వారి కొత్త ఇంటిలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి రవీందర్ రెడ్డి గ్రామ సర్పంచ్, నరసింహా రెడ్డి సి డి సి మాజీ చైర్మెన్, జిత్తూ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తుమ్నూర్ గ్రామంలో పంచాయతీ రాజ్ దినోత్సవం అవగాహన కార్యక్రమం



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం తుమ్నూర్ గ్రామంలో శుక్రవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ సంజీవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభల ప్రాధాన్యత, ప్రజల భాగస్వామ్యం, గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, పారదర్శకత వంటి అంశాలపై గ్రామస్థులకు వివరించారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ మరణం పోలీసు శాఖకు తీరని లోటు

**: ఎస్పీ పరితోష్ పంకజ్**



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి:రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలకు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ నారాయణఖేడ్ పట్టణంలో హాజరై మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను పంచుకుని అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వెంకటరాములకు రావలసిన అన్ని రకాల సేవా ప్రయోజనాలు మరియు ఆర్థిక సహాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకటరాములు ఈ నెల 23న నారాయణఖేడ్ నుండి జహీరాబాద్‌కు బైక్‌పై వెళ్తుండగా న్యాల్...

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

**దొడ్డు రకం ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశం**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ :ఇందల్వాయి మండలం చంద్రాయణపల్లి, గన్నారంలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రైతులను పలుకరించి,ధాన్యం సేకరణ తీరుతెన్నుల గురించి అడిగి తెలుసుకున్నారు.ధాన్యం అమ్మకం విషయంలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీయగా,ఎలాంటి సమస్యలు లేవని రైతులు తెలియజేశారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన రైతులు వేచిచూడాల్సిన పరిస్థితి తలెత్తకూడదని,నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని తూకం జరిపించి,వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని అధికారులకు సూచించారు.ఎక్కడ కూడా రవాణాపరమైన ఇబ్బందులు ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.కేంద్రాలలో ధాన్యం సేకరణలో జాప్యం చేయడం,కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరిగితే,అకాల వర్షాల వల్ల ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణ ప్రక్రియలో అలసత్వానికి తావు లేకుండా పకడ్బందీగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు.సన్నరకంతో పాటు దొడ్డు రకం ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని,దొడ్డు రకం సేకరణపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు.రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురి కాకుండా చూడాలన్నారు.వేసవి తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాలలో షామియానాలు,తాగునీరు వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.ట్యాబ్ ఎంట్రీలు సకాలంలో పూర్తయ్యేలా పర్యవేక్షణ జరపాలని,తద్వారా ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ హితవు పలికారు.ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగులు వంటి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు.నిర్ణీత ప్రమాణాలకు లోబడి రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చేలా క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని అన్నారు.కలెక్టర్ వెంట డీ.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీ.ఎం ప్రవీణ్,డీసీఓ శ్రీనివాస్, డీ.ఏ.ఓ వీరస్వామి, ఎ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి,ఎం.పీ.డీ.ఓ అనంత్ రావు తదితరులు ఉన్నారు.



## గ్రామాభివృద్ధికి కృషి చేయాలని నర్ముల సంతోష్ కు సన్మానం



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో మానూర్ మండల పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షుడిగా నర్ముల సంతోష్ ఎన్నికైన సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ జిల్లా అధ్యక్షుడు బైండ్ల కృష్ణ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి మరియు ప్రజాసేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్ పాల్గొనగా, ఇతర ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్థులు హాజరయ్యారు.

## అదనపు కలెక్టర్ తో మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుల భేటీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ :నిజామాబాద్ జిల్లా నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు శనివారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో శనివారం ఆయన ఛాంబర్లో భేటీ అయ్యారు.జిల్లా డీఎంఏసీ సభ్యులను పరిచయం చేసుకుని,వారికి సభ్యత్వ పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓకు అనుగుణంగా అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ అయ్యేలా కృషి చేయాలని సూచించారు.ఈ విషయంలో కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని,పారదర్శకంగా ఈ ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు.త్వరలోనే కలెక్టర్ అధ్యక్షతన జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని అన్నారు.ఈ సమావేశంలో డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ,డీఎంఏసీ సభ్యులు ఏ.నర్సింలు,ఆర్.భూపతి,జి.సాయి ప్రసాద్, సీ. హెచ్. జాన్సన్,ఎంఏ.మాజిద్,కే.రాందయానంద్, ఎండీ.గౌస్,ఎల్.బాల్ కుమార్, ఎస్.శ్రీకాంత్, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎన్హెచ్ అధికారులను అడ్డుకున్న రైతులు

**నష్టపరిహారం చెల్లించకుండా పనులు ఎలా ప్రారంభిస్తారు**

**పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందన లేదు పోతారం గ్రామ రైతులు**



ముత్తారం:నేటి శుభోదయ:ఏప్రిల్– 25:ముత్తారం మండలం పోతారం గ్రామంలో జాతీయ రహదారి (ఎన్హెచ్) పనులు చేపట్టేందుకు వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్న సంఘటన ఉద్రిక్తతకు దారితీసింది.గత మూడు సంవత్సరాలుగా భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం కోసం కార్యాలయాల,అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఎలాంటి పరిష్కారం లభించలేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో శనివారం రోజు ఎన్హెచ్ అధికారులు యంత్రాలు, వాహనాలతో పనులు ప్రారంభించేందుకు అక్కడికి చేరుకోగా రైతులు వారిని నిలదీశారు.”మాకు నష్టపరిహారం ఇవ్వకుండా పనులు ఎలా ప్రారంభిస్తారు” అంటూ రైతులు అధికారులపై ధ్వజమెత్తారు.పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు.

నష్టపరిహారం ఇవ్వకుండా పనులు ప్రారంభించేందుకు రావడంతో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా,అధికారులు పరిస్థితిని సమీక్షించి తిరిగి వెళ్లినట్లు సమాచారం.రైతుల సమస్యల కోసం అధికారులు ఇప్పటికైనా జోక్యం చేసుకోవాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

**నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం**

## కదం తొక్కిన జాగృతి నాయకులు

**టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కప్పటి.**

**పాండు రంగారెడ్డి జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు**




( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:): రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి.పాండురంగారెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాజకీయ యవనికపై సరికొత్త చరిత్రకు నాంది పలకబోతున్న తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారి నూతన పార్టీ ఆవిర్భావ సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి కార్యకర్తలు, యువకులు మరియు మహిళలు భారీ ఎత్తున తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్ వేదికగా జరగనున్న ఈ చారిత్రాత్మక సభ కోసం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో యువకులు మహిళలు సమరశంఖం పూరించారు.ఈ ర్యాలిని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. వాహనాల్లో బయలుదేరిన కార్యకర్తల నినాదాలతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి తరలివెళ్ళారు.ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మరియు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి సంయుక్తంగా విలేఖరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు: ?”రాష్ట్ర ప్రజల పూర్తి ఆశీర్వాదం కవితక్కకు ఉందని. తెలంగాణ ప్రగతి రథంలో సరికొత్త యుగాన్ని ఆవిష్కరించడమే లక్ష్యంగా ఈ నూతన పార్టీ ఆవిర్భవిస్తోందని. రాబోయే రోజుల్లో కవితక్క రాష్ట్ర పగ్గాలు చేపట్టి, ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ఆశాభావం వ్యక్తం చేసారు. ఇది కేవలం ఒక పార్టీ స్థాపన కాదు, తెలంగాణ పునర్నిర్మాణం కోసం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం.” అని ప్రజా సమస్యలే అజెండాగా.. ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసే కవితక్కకు పేద ప్రజల అండ పుష్కలంగా ఉందని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం, మెజారిటీ ప్రజల ఆకాంక్ష మేరకే ఈ నూతన రాజకీయ ప్రయాణం మొదలైందని వారు స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారు విమర్శలు గుప్పిస్తూ.. “నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికొదిలేసి, కేవలం నిధుల సమీకరణలోనే నిమగ్నమై ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడమే మా నూతన టిఆర్ఎస్ పార్టీ ప్రధాన ఉద్దేశ్యం” అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో యువత, మహిళా విభాగానికి చెందిన కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 1)కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ,జాగృతి( టిఆర్ఎస్) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు 2)మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి,తెలంగాణ జాగృతి (టిఆర్ఎస్) రంగారెడ్డి జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు

## ఎంఆర్ఎఫ్ అంకనపల్లి ప్లాంట్ లో బిఆర్ టి యు సిఐటియు ఘనవిజయం

**ఈ గెలుపు ఎంఆర్ఎఫ్ ఏపిఎల్ కార్మికులకు అంకితం**



సదాశివపేట ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఎంఆర్ఎఫ్ ఐపీఎల్ పరిశ్రమలు జరిగిన గుర్తింపు ఎన్నికల్లో బి ఆర్ టి యు సంఘంపై సిఐటియుసంఘం భారీ ఘన విజయం సాధించిందని ఈ భారీ ఘనవిజయం ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ కార్మికుల యొక్క విజయంగా భావిస్తున్నామని సిఐటియు జిల్లా అధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు బి మల్లేష్ అన్నారు ఈరోజు పరిశ్రమలో మొత్తం 63 ఓట్ల గాను 578 ఓట్లు పోలవగా సిఐటియు సంఘానికి 4 83 బిఆర్టియు సంఘానికి 86 ఓట్లు ఇన్ వ్యాలీడు ఓట్లు ఓట్లు 9 పడ్డాయి 397 ఓట్ల మెజార్టీతో భారీ ఘన విజయం బ్రహ్మాండమైన విజయం సిఐటియు సాధించడం జరిగింది..సిఐటియు సంఘం గెలవడంతో కంపెనీ ముందు కార్మికులు టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా బి మల్లేశం మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ పరిశ్రమలో ఇంతటి ఘన విజయం సాధించిన ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ కార్మికులకు ఆయన ధన్యవాదములు తెలియజేశారు బి ఆర్ టి యు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ వాళ్లు ఎన్ని అబద్ధ అసత్య ప్రచారాలు నిర్వహించిన కార్మిక సోదరులు నీతి నిజాయితీ గల పోరాడే శక్తి ఉన్న సిఐటి సంఘాన్ని బలపరచడం జరిగింది అన్నారు. భవిష్యత్తులో ఈ పరిశ్రమలో కార్మిక సంక్షేమం కోసం కార్మిక హక్కుల కోసం ఈ గెలిచిన యూనియన్ పని చేస్తుందని ఆయన కార్మికులకు చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అతిమాల మాణిక్యం సదాశివపేట క్లస్టర్ కమిటీ నాయకులు మల్లేశం శ్రీనివాస్ వేణుగోపాల్ సందీప్ ఎంఆర్ఎఫ్ ఏపీఎల్ కార్మికులు పాల్గొన్నారు

## నాగపల్లి అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే, అక్షరాభ్యాసం



మంథని, ఏప్రిల్–25, నేటి శుభోదయ: మంథని మండలం నాగపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే మరియు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుమ్మడి సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల భవిష్యత్తుకు పునాది అంగన్వాడి స్థాయిలోనే పడుతుందని, విద్యతో పాటు పోషకాహారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. పిల్లల అభివృద్ధికి అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు సృజన, లక్ష్మి, అంగన్వాడి హెల్పర్ మమత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

## అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీ సభ్యులకు మండల కమిటీ సభ్యులకు అందరికీ ధన్యవాదాలు ఉప్పరి లక్ష్మణ్



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ మండలం సంజీవ్ రావు పేట గ్రామానికి చెందిన ఉప్పరి లక్ష్మణ్ సంగారెడ్డి జిల్లా సాగర సంగం అధ్యక్షులుగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల తనకు ఎంతో సంతోషంగా ఉందని జిల్లా అధ్యక్షులుగా మూడోసారి ఎన్నుకున్నందుకు జిల్లా కమిటీ సభ్యులకు మండల కమిటీ సభ్యులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్షులు అయిన ఉప్పరి లక్ష్మణ్ చేరుకున్నారు సాగర సంగం తరపున ఈ సమస్యలు ఉన్న తన వంతు కృషి చేస్తూ పోరాటం చేస్తూ సమస్యలు పరిష్కరించుటకు ముందు ఉంటానని ఆయన పేర్కొన్నారు సంఘటితంగా ఐకంగా అందరము కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించుటకు ముందుకు సాగుతామని ఆయన తెలిపారు సాగర సంగం భవనం నిర్మాణానికి జిల్లా కేంద్రంలో నిర్మించుటకు కృషి చేసేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన తెలిపారు అన్ని నియోజకవర్గాల్లోనూ సాగర సంగం కమ్యూనిటీ భవనాలను నిర్మించుటకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## నేటి నుండి జన గణన స్వీయ నమోదు ప్రక్రియ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ : జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యావంతులు, ప్రజలు అందరూ జన గణన స్వీయ నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.జన గణన స్వీయ నమోదు కోసం ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు.ళ్ట్రజూం://ంవ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ పోర్టల్ ద్వారా ఎవరికి వారు జన గణన స్వీయ నమోదు చేసుకోవచ్చని తెలిపారు.భారత ప్రభుత్వం జన గణన -- 2027 ప్రక్రియను రెండు దశలలో చేపడుతోందని అన్నారు.మొదటి దశలో మే 11 నుండి జూన్ 09వ తేదీ వరకు ఇండ్ల గణన చేస్తారని కలెక్టర్ వివరించారు.రెండవ దశలో 2027 ఫిబ్రవరి 09వ తేదీ నుండి 28వ తేదీ వరకు జనాభా గణన,కుల గణన ఉంటుందన్నారు.ఇందులో భాగంగానే ఈ నెల 26 నుండి స్వీయ గణన ప్రారంభం అవుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.ఇండ్ల గణన కోసం11.05.2026 నుండి 09.06.2026 వరకు మీ ఇంటి వద్దకు వచ్చే నమోదు అధికారికి అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు.జన గణన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు.ప్రజలందరూ తప్పనిసరిగా స్వీయ నమోదు చేసుకుని,ఇండ్ల గణనకు వచ్చే అధికారికి సరైన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.

## మానవత్వం చాటిన జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీసులు



నారాయణఖేడ్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జహీరాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ మాసాని వెంకటరాములు అంత్యక్రియలకు జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ శాఖ సిబ్బంది నారాయణఖేడ్ పట్టణంలో హాజరై మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి బాధను పంచుకున్నారు. అంత్యక్రియల సందర్భంగా ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుండే పోలీసులు మరోసారి తమ మానవత్వాన్ని చాటిచెప్పారు. స్థానికంగా నిర్వహించిన అంతిమయాత్రలో పోలీసు సిబ్బంది స్వయంగా పాడె మోసి చివరి యాత్రలో పాల్గొని మృతునికి గౌరవప్రదంగా తుదివీడ్కోలు పలికారు. ఈ సంఘటనతో అక్కడున్న ప్రజలు పోలీసుల సేవాభావాన్ని అభినందించగా, విధి నిర్వహణతో పాటు మానవీయ విలువలను కాపాడుతున్న పోలీసు సిబ్బందిపై ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డిఎస్పి సైదా, జహీరాబాద్ సిఐ శివలింగం, నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ రూలర్ ఎస్సై కాశినాథ్,రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్, హద్నూర్ ఎస్సై దోమ సుజిత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాడ ఉదయ్ నగర్ లో కొనసాగుతున్న అక్రమణల పరంపర

**వీరనారిమనుల సంఘం పేరుతో అధిపత్యం – స్వచ్ఛంధ సంస్థల పేరుతో ఇంటి స్థలాల ఆక్రమణ – న్యాయం కోసం అర్వలత , రామకృష్ణ ల పోరాటం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరానికి కూత వేటు దూరంలో ఉన్న పువ్వాడ ఉదయ్ నగర్ లో అమాయకపు జనానికి చెందిన ఇండ్ల స్థలాల ఆక్రమణ పర్వం యదేచ్ఛగా కొనసాగుతున్న సంబంధించిన అధికారులు స్పందించక పోవడం శోచనీయం. కేవలం అక్కడ ఉన్న అమాయక ప్రజలను టార్గెట్ చేస్తూ స్వచ్ఛంధ సంస్థల పేరుతో స్థలాలను ఆక్రమించుకోవడం చోటు చేసుకున్నాయి. ఇక్కడ వీర నారిమనుల సంఘం పేరుతో అధిపత్యం చెలామణి చేస్తూ పెద్ద ముఠాగా ఏర్పడి దౌర్జన్యం చేసి అమాయకుల స్థలాలను ఆక్రమించుకోవడం జరుగుతుంది. ఆక్రమణకు గురైన బాధితురాలి కుటుంబం అర్వలత, రామకృష్ణ కుటుంబం అధికారులను ఆశ్రయించారు. ఆ కుటుంబం తమ ఇంటి స్థలంలో ఓ స్వచ్ఛంద సంస్థ పేరుతో నిర్మాణం పేరుతో ఆక్రమణలు చేసి తమపై భౌతిక దాడులకు పాల్పడ్డారని పోలీసులు, రెవెన్యూ, తదితర శాఖల అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయినా ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవడంలో సంబంధించిన అధికారులు మీనా మీసాలు లెక్కిస్తున్నారు అనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. పువ్వాడ ఉదయ్ నగర్ లో వీర నారిమనుల సంఘం అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర భాయ్ అనే వ్యక్తి గ్రామంలో అనేక సమస్యల్ని సృష్టించి ఇబ్బందులకు గురి చేయడం చేస్తున్నారు అని ఆరోపించారు. గ్రామంలో సంఘం పేరుతో అవినీతి పరులకు కొమ్ము కాస్తున్న విషయం తెలిసిందే. పువ్వాడ ఉదయ్ నగర్ లో అర్వలత, రామకృష్ణ లకు 2009 లో అప్పటి ప్రభుత్వం 192 సర్వే నెంబర్ లో ఫ్లాట్ నెంబర్ 193 లో 75 గజాల స్థలాన్ని కేటాయించారు. అయితే వారు వారి కూతురు చదువు నిమిత్తం ఖమ్మం లో నివాసం ఉంటున్న తరుణంలో ఆ స్థలాన్ని పరిశీలించి తాము కాపాడుకోవడం జరిగింది అని తెలిపారు. అయితే ఇదే గ్రామానికి చెందిన వీర నారిమనుల సంఘం పేరుతో చెలామణీ అవుతున్న భూక్యా ఉపేంద్ర అనే వ్యక్తి ఎవరు రావడం లేదని ఫ్లాట్ నెంబర్ 193 ను ఆక్రమించి చూట్టు రేకులు కట్టుకొని, ఇల్లు ఏర్పాటు చేసుకుని ఉన్నారు. ఈ విషయం పై వారిని నీలదీస్తే తమకు ఇక్కడ అందరి అండ ఉందని మీరు ఏమీ చేయలేరని బెదిరింపులకు గురి చేసింది అని ఆరోపించారు. ఆ ఫ్లాట్ ఓనర్ అర్వలత, రామకృష్ణ లు సంబంధించిన పోలీసులు, రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయితే అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్వలత, రామకృష్ణ లకు చెందిన భూమిని వారికే ఇవ్వమని చెప్పడం జరిగింది. అయితే సంఘం పేరుతో వారంతా కలిసి తమకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో మరోసారి విచారణ జరిపి తమకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని కోరుతున్నారు.

**AFFIDAVIT**

With reference to the application for change of name submitted by Sri SRI KADTHAL SUDHAKAR, S/O SRI KADTHAL MAISAIAH, residing at H No. 3-72/31/A, PJR NAGAR, KHAJAGUDA, SERILINGAMPALLY Mandal, HYDERABAD District, Telangana - 500032, in respect of his minor daughter has been verified and found to be genuine. This is to certify that "S K RITA D/0 SRI KADTHAL SUDHAKAR" qualifies for recognition as a citizen of India. This communication has been issued to enable her name change from SK RITA D/o SRI KADTHAL SUDHAKAR to KADTHAL RITHIKA D/o KADTHAL SUDHAKAR and therefore, it has no legal validity whatsoever.
This certificate is issued for the purpose of Gazette Notification and necessary corrections in official records such as Aadhaar, School Records, and other Government documents.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## దురాక్రమణ,యుద్ధ భారాలకు వ్యతిరేకంగా,4 లేబర్ కోడ్ ల రద్దుకై ఉద్యమిద్దాం

**టియుసిఐ పిలుపు 140వ మే డే పోస్టర్ల ఆవిష్కరణ**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ :ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 140 వ మేడే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా,అధ్యక్ష,కార్యదర్శులు ఎం.నరేందర్,ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ....1886 లో చికాగో నగరంలో 08 గంటల పనిదినాల అమలు కోసం,పనికి తగ్గ వేతనంకై,పెట్టుబడిదారుల శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే అని అన్నారు.ఆనాడు కార్మిక నాయకుల త్యాగం,వారి పోరాట ఫలితమే నేడు ప్రపంచవ్యాప్తంగా 08 గంటల పని దినం అమలవుతుందన్నారు.కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదన్నారు.అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందన్నారు.పశ్చిమాసియా దేశాలలోని ఆయిల్ సంపదపై కన్నేసిన అమెరికా సామ్రాజ్యవాద దేశం ఇజ్రాయిల్ తో జతకట్టి ఇరాన్ పై యుద్ధం చేస్తుందన్నారు.ఈ యుద్ధ ప్రభావం వల్ల దేశంలో గ్యాస్,పెట్రోల్,డీజిల్ కొరత ఏర్పడి పేద,మధ్యతరగతి ప్రజలపై,ముఖ్యంగా కార్మికవర్గంపై భారాలు పెరిగాయన్నారు.మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై,యుద్ధాలకు వ్యతిరేకంగా పెరుగుతున్న శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న,డి.రాజేశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్,డి.కిషన్ కోశాధికారి సాయరెడ్డి జిల్లా నాయకులు కిరణ్,రవి,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరా పై హెల్ప్ లైన్లు ఏర్పాటు చేయాలి

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతో నిరంతర నీటి సరఫరా నిర్ధారించాలి నాలుగు రోజుల్లో పెండింగ్ త్రాగునీటి సమస్యల పరిష్కరించాలి. జిల్లా కలెక్టర్ అంకిత్.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (నేటి శుభోదయ),వేసవికాలంలో త్రాగునీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో హెల్ప్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కార్యాలయం నుండి నిర్వహించిన జూమ్ సమావేశం ద్వారా భద్రాచలం పి.ఓ రాహుల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులతో కలెక్టర్ వేసవిలో త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ బాధ్యత ఎంపీడీవోలదేనని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రతి గ్రామానికి నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నీటి వనరులు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి మండలం, గ్రామంలో బోర్‌వెల్లు, చేతి పంపులు వంటి ప్రత్యామ్నాయ వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే చేపట్టాలని స్పష్టం చేశారు.మోటార్లలో లోపాలు తలెత్తినపుడు తక్షణమే మరమ్మతులు చేయడానికి అదనపు మోటార్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా పరిస్థితిపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎంపీడీవో, ఎంఆర్ఓ కార్యాలయా ల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని, గ్రామాల్లో చివరి దూర ప్రాంతాలకు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్య తలెత్తిన వెంటనే గరిష్టంగా 24 గంటల్లోపు పరిష్కరించాలన్నారు.మున్సిపల్ కమిషనర్లు ప్రతి వార్డులో ఉదయం నీటి సరఫరా సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించి, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం మండలాల వారీగా త్రాగునీటి సమస్యలపై సమగ్ర సమీక్ష నిర్వహించిన కలెక్టర్, ముఖ్యంగా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో గుత్తికొయ హ్యాబిటేషన్లలో సమస్యలు అధికంగా ఉన్నాయని గుర్తించి, వాటికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పాల్వంచలో 55, చర్లలో 54, దుమ్ముగూడెంలో 55 త్రాగునీటి సమస్యలు ఉన్నప్పటికీ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన 99 రోజుల కార్యాచరణలో వాటిని ఎందుకు పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారా ఇంకా పనులు పెండింగ్‌లో ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు.నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేస్తూ, నాలుగు రోజుల్లోపే అన్ని త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని గట్టిగా ఆదేశించారు. రానున్న మూడు నెలలు అత్యంత కీలకమని , ఎక్కడా నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికలు సమర్పించి, తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## ఎవరెన్ని కుట్రలు చేసినా .. చర్చలు సఫలం

**షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"**

**ఆర్టీసీ సమ్మె విరమణ శుభ పరిణామం.. యధావిధిగా బస్సు సర్వీసుల పునరుద్ధరణ! ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడడం మా బాధ్యత**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 25 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ( టీజీఎస్ ఆర్టీసీ) కార్మికులు తమ సమ్మెను విరమించుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం శుభ పరిణామమనీ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగ సంఘాల మధ్య జరిగిన చర్చలు విజయవంతం కావడంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. దీనితో శనివారం తెల్లవారుజామున మొదటి షిఫ్ట్ నుంచే రాష్ట్రవ్యాప్తంగా 100 శాతం బస్సు సర్వీసులు పునరుద్ధరించబడ్డాయనీ ఎమ్మెల్యే శంకర్ స్పష్ట చేశారు. ప్రభుత్వంతో జరిగిన చర్చలు అత్యంత సానుకూల వాతావరణంలో జరిగాయని, కీలక డిమాండ్లపై ఉభయ పక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని ఆయన తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియకు ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని, దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలోనే ఖరారు చేస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే, 2021 వేతన సవరణ ( పిఆర్సి) అమలుకు కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ ఉద్యోగుల మరో ప్రధాన డిమాండ్ అయిన కార్మిక సంఘాల పునరుద్ధరణ, గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. సమ్మె కాలంలో ప్రయాణికులకు కలిగిన ఇబ్బందుల పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇకపై అన్ని డిపోల నుంచి బస్సులు యథావిధిగా నడుస్తాయని, ప్రయాణికులు తమ ప్రయాణాలను నిశ్చింతగా ప్లాన్ చేసుకోవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. అటు టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కోసం అధికారులు, కార్మిక సంఘాలతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారనీ ఎమ్మెల్యే శంకర్ గుర్తు చేశారు. ఆర్టీసీ జేఏసీ నేతలతో సుదీర్ఘంగా చర్చించిన ఆయన 11 శాతం పీఆర్‌సీ అమలుపై సానుకూలంగా స్పందించారనీ శంకర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్, బిజెపి ఎన్ని ఫోటోలు చేసిన చివరకు ప్రభుత్వం కార్మికుల సమిష్టి బలంతో వివాదాన్ని దాటామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుదీర్ఘమైన ఆర్టీసీ సమ్మె వల్ల 36 మంది ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఇది చరిత్రలోనే ప్రదర్శనకరమైన సంఘటనాని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో విలీనం చేస్తామని కాకమ్మ కబుర్లు చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీని తీవ్రంగా మోసం చేశారని అన్నారు. నేడు ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణాలు చేపట్టి దేదీప్యమానంగా ఆర్టిసి ఆర్థిక పరిపుష్టితో వెలుగొందుతోందని కోట్లాదిమంది ఉచిత ప్రయాణాలు చేస్తున్నారని గుర్తు చేశారు. ఆర్టీసీపై పూర్తిగా చిత్తశుద్ధి ఉన్న ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని కొనియాడారు.

## అన్ని ఊర్లు నా సంతూర్లే..!

**రాజకీయ కక్ష సాధింపులు లేవు..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 25 : షాద్నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని ప్రతి ఊరు నా సొంత ఊరేనని, అభివృద్ధి తన అభిమతమని, గడచిన రెండేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశానని,మాకు రాజకీయ కక్ష సాధింపులు లేవని ఎమ్మెల్యే, వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం నందిగామ మండలంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం కోసం వచ్చిన ఆయన కాసేపు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వీర్లపల్లిలో జరిగిన పల్లె ప్రకృతి వనంలో మొక్కలు పీకేశారని రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఆ స్థలంలో రూ.1 కోటి 75 లక్షలతో మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. అందరూ అభివృద్ధినీ స్వాగతించాలని, మొక్కల పంచాయతీ రాజకీయం చేయొద్దన్నారు.అవసరమైతే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎల్కగూడెం సర్పంచ్ బందెయ్యపై హత్యాయత్నం

**ఈదమ్మ దేవత జాతరలో ఘటన**

**హుటాహుటిన వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 25: రంగారెడ్డి జిల్లా చౌదరిగుడ మండలం ఎలుకగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచి బందెయ్యపై అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాంరెడ్డి రెడ్డి తదితర వర్గీయులు హత్యాయత్నం చేశారు. గ్రామంలో ఈదమ్మ జాతర సందర్భంగా సర్పంచి బందెయ్య అన్ని ఏర్పాట్లు చేశారు. రజక కులానికి చెందిన సర్పంచి బందేయ్య గ్రామంలో జాతర పనులను తన భుజస్కందాలపై వేసుకొని చేస్తుండగా ఇది గిట్టని గ్రామ మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి శనివారం సాయంత్రం సర్పంచి పై దాడికి తెగబడ్డాడు. తన అనుచరులతో కలిసి మరణాయుధాలతో వెంటాడి వేటాడి మరి దారుణంగా హత్యాయత్నం చేసినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ దాడి ఘటనలో సర్పంచి తలకు ఇతర భాగాలలో తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పార్టీ నాయకులతో కలిసి హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. అక్కడ సర్పంచి కుటుంబ సభ్యులను వెళ్లి కలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అకారణంగా తన భర్త పై అందరు చూస్తుండగానే దాడికి తెగబడ్డారని, తక్కువ కులస్తుడు ఊరిలో జాతర జరపడం చూసి ఓర్వలేక అగ్రకుల అహంకారంతో అతనిపై హత్యాయత్నానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శంకర్ ముందు రోధిస్తూ చెప్పారు. కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శంకర్ ధైర్యం చెప్పారు. గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేయాలని చౌదరిగుడా పోలీసులకు ఎమ్మెల్యే ఆదేశించారు. అదేవిధంగా ఈ ఘటనపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మారుతున్న సమాజంలో మనం మారాల్సింది పోయి ఎక్కువ కులం తక్కువ కులం అనే వివక్షతో బందయ్యపై దారుణంగా అత్యాయత్నం చేయడం అత్యంత విషాదకరమని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని నేరస్తులు ఎంత పెద్ద వారైనా చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. సర్పంచి చేస్తున్న మంచి పనులను చూసి జాతరలో ఓర్వలేక ఈ హత్యాయత్నం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన సర్పంచిని పరామర్శించడానికి ఎమ్మెల్యే బయలుదేరి వెళ్లారు. వైద్యశాఖ అధికారులతో వెంటనే ఆయన ఫోన్ లో మాట్లాడుతూ మెరుగైన చికిత్స అందించాలని ఒకవేళ ప్రాణాపాయస్థితి ఏర్పడితే వెంటనే హైదరాబాద్ కు తరలించాలని ఎమ్మెల్యే సిబ్బందిని ఆదేశించారు..

## చేగూర్‌లో టిబి ముక్త్ భారత్ అభియాన్ కు శ్రీకారం,

**క్షయవ్యాధి నిర్మూలనకు వైద్యశాఖ ప్రత్యేక చర్యలు,**



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, ఏప్రిల్ 25:దేశవ్యాప్తంగా కొనసాగుతున్న టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నందిగామ మండల్ చేగూర్ గ్రామంలో అవగాహన కార్యక్రమం స్థానిక సర్పంచ్ మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో నిర్వహించారు ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు ఏఎన్ఎంలు పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామ ప్రజలకు క్షయవ్యాధి (టిబి) లక్షణాలు నివారణ మార్గాలు చికిత్స విధానాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు జ్వరం బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు వైద్యులు టిబి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా పరీక్షలు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు రోగులు మందులను మధ్యలో ఆపకుండా పూర్తిగా కోర్సు పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో భాగంగా అనుమానితుల నుంచి కఫం నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించారు అలాగే గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది స్క్రీనింగ్ నిర్వహించారుస్థానిక నాయకులు మాట్లాడుతూ టిబి నిర్మూలన కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కోరారుఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, చంద్రమోహన్,అమృత,చంద్రకళ, సూపర్వైజర్ మేఘన,రజిత,టిబి సూపర్వైజర్ రవి,జయేందర్, శివలీల, మహేశ్వరి,సునీత, శోభ, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## శ్రీ భాషిత పాఠశాలలో పిల్లల ఎదుగుదల పై తల్లిదండ్రులకు అవగాహన సదస్సు,అకాడమిక్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ :ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాలలో శుక్రవారం రోజు ఆర్ట్ ఆఫ్ పేరెంటింగ్,అకాడమిక్ ఎక్స్ లెన్స్ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్ తిరునగరి శ్రీహరి(సైకాలజిస్ట్,పేరెంట్ కోచ్)మదం మహిపాల్(ఎడ్యుకేషనల్ కౌన్సిలర్)హాజరయ్యారు.ఈ కార్యక్రమం మొదటి భాగంలో తల్లిదండ్రుల పాత్ర,పిల్లల మానసిక వికాసం,విలువల పెంపకం,ఆధునిక విద్యా విధానాల్లో తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి ముఖ్య అంశాలపై వివరంగా మాట్లాడారు.అంతేకాకుండా తల్లిదండ్రులు పిల్లలతో సానుకూలంగా మెలగడం,వారి భావాన్ని అర్థం చేసుకోవడం,చదువుతో పాటు సంస్కారం,క్రమశిక్షణను పెంపొందించడంలో వారి బాధ్యత ఎంతో అవసరమని,తల్లిదండ్రులకు పిల్లల విజయాల్లో వారి పాత్ర ఎంత ముఖ్యమో సులభంగా అర్థమయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమం రెండవ భాగంలో ఈడిఓఎస్ సీఈవో లక్ష్మీకాంత్ మాట్లాడుతూ "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్"ని శ్రీ భాషిత పాఠశాల ఎలా వినియోగించుకుంటుంది అన్న విషయాన్ని వివరించారు.అంతేకాకుండా ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యార్థులకు ఎలా ఉపయోగపడుతుంది,పోటీ పరీక్షలకు టైం మేనేజ్మెంట్ ఎలా ఉండాలి,వెనుకబడిన




విద్యార్థుల కోసం శ్రీ భాషిత పాఠశాల ఎపిక్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులను ముందంజలో తీసుకురావడానికి చాలా ప్రయత్నం చేస్తున్నారు.ఇలాంటి నూతన టెక్నాలజీని ఉపయోగిస్తున్న శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ....ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు నిర్వహించాము.ప్రతి తల్లిదండ్రి తన పిల్లల భవిష్యత్తుపై ఉన్న ఆశలు,ఆకాంక్షలను నెరవేర్చడం మా బాధ్యతగా భావిస్తున్నాము విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని,వారి అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా అవసరమని తెలిపారు.అనంతరం విశిష్ట ప్రతిభ కనబరిచిన ఐఐటి,నీట్ విద్యార్థులకు మెడల్స్,ఒలంపియాడ్ మెడల్స్ అందజేశారు.విద్యార్థుల కృషి,పట్టుదల సాధించిన విజయాలను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్స్,మెడల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ అతిథులు, కరస్పాండెంట్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**స్వామి వారి పల్లకి సేవలో పాల్గొన్న షాద్ నగర్ సీఐ సీతారాం దంపతులు**

**భక్తులకు అన్నదానం చేసిన మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఏప్రిల్ 25: షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. షాద్నగర్ సిఐ కె సీతారాం దంపతులు శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో సన్మానించారు. అదేవిధంగా మున్సిపాలిటీ 6వ వార్డు మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతాశ్రీ శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన మాజీ కౌన్సిలర్ పులిమామిడి లతా శ్రీ శ్రీశైలం గౌడ్ కుటుంబ సభ్యులను పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మండువేసవిలో భక్తుల దాహార్తి తీర్చేందుకు దాత బొట్టు రమేష్ చల్లని మంచినీటిని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## మలేరియా రహిత సమాజమే లక్ష్యం.. ఎంజిఎంలో కలెక్టర్ ర్యాలీ

**-ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వరంగల్ లో అవగాహన ర్యాలీ నిర్వహించిన కలెక్టర్ డాక్టర్,సత్య శారద**




వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 25 నేటి శుభోదయ: వరంగల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మలేరియా వ్యాధిని అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్,సత్య శారద పిలుపు నిచ్చారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భం గా వరంగల్ డింహెచ్వో డాక్టర్ సాంబశివరావు ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ పాఠశాల నుంచి ఎంజీఎం జంక్షన్ సెంటర్ వరకు వైద్యఆరోగ్య శాఖ సిబ్బందితో నిర్వ హించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎంజీఎం అకాడమిక్ హాల్లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ మలేరియావ్యాధి అరి కట్టడానికి 2008 సంవత్సరం నుండి ప్రపంచ మలేరియా దినముగా ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు.

మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి 2030 సంవత్సరం నాటికి మలేరియా అంతం మన పంతం అనే నినాదంతో ప్రజల్లో అవగాహన కల్పించ డానికి ర్యాలీలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపర్డెంట్, డాక్టర్లు మలేరియా అధికారులు, ఆర్డీవో,ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు,

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి**



కుకునూర్ పల్లి, 25 ఏప్రిల్ 2026 : నేటి శుభోదయ :రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరూపాక శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం కుకునూర్ పల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, తిప్పారం, మెదినిపూర్, మాత్ పల్లి, లకుడారం మరియు దుద్దెడ గ్రామాల్లో ఐకెపి మరియు పిఎసిఎస్ (రాజూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ప్రభుత్వ భరోసా ఈ సందర్భంగా విరూపాక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి, తాలు లేకుండా నిబంధనల ప్రకారం కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేష్ రియల్ ఏస్టేట్ వ్యాపారి మూడు కోట్ల రూపాయలు కుఐపీ

ఖమ్మం లీగల్, నేటి శుభోదయ ::: ఖమ్మం పట్టణానికి చెందిన కొండపల్లి గణేష్ రూ.3 కోట్ల 5 లక్షల 95 వేల కు స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐపీ దాఖలు చేశారు. కేసులో మొత్తం 95 మందిని రుణదాతలను ప్రతి వాదులుగా చేర్చి, తనగణేష్ రియల్ ఏస్టేట్ వ్యాపారంలో ఒడుదోడుకులు రావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నందున అప్పులు చెల్లించే పరి స్థితి లేదని, దివాలాదారునిగా ప్రకటించాలని కోరుతూ తన న్యాయవాది ద్వారా కోర్టులో ఐపీ దాఖలు చేశారు.

## ఆర్టీసీ చర్చలు సఫలం: ఆర్టీసీ కార్మికులకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బాల మురళి కృష్ణ (చిన్నా ముదిరాజ్) శుభాకాంక్షలు



పటాన్చెరు : ఏప్రిల్ 25( నేటి శుభోధయ )పటాన్ చేరు: ఆర్టీసీ కార్మికుల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడం పట్ల టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ (చిన్నా ముదిరాజ్) హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించినందుకు ఆయన ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికుల చిరకాల వాంఛలైన కీలక అంశాలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కొనియాడారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనే నిర్ణయం కార్మికుల భవిష్యత్తుకు భరోసానిస్తుందని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న 11 శాతం పీఆర్సీని ప్రకటించడం ద్వారా కార్మికుల ఆర్థిక ఇబ్బందులు తొలగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య పద్ధతిలో గుర్తింపు సంఘాల ఎన్నికల నిర్వహణకు మొగ్గు చూపడం శుభపరిణామమని ఆయన అన్నారు.ఆర్టీసీ కార్మికుల కష్టాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ముఖ్యమంత్రికి,మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ ఈ విజయం ఆర్టీసీ కార్మికులందరిదీ," అని బాల మురళి కృష్ణ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.ఈ నిర్ణయాల పట్ల ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం ఇలాగే ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరా

# రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి చిత్తశుద్ధితో ఉంది

**ఆర్టీసీ కార్మికులతో చర్చలు సఫలం కావడం పట్ల హర్షం**
**కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ**
**గత పదేళ్లలో ఆర్టీసీని బీఆర్ఎస్ నిర్వీర్యం చేసిందని ధ్వజం**
**ఆర్టీసీని అభివృద్ధిలో నడిపేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని స్పష్టీకరణ**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ :ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.ఆర్టీసీ కార్మికులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలం కావడం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని ఎమ్మెల్యే పునరుద్ఘటించారు.ఈ మేరకు శనివారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో నిర్వీర్యానికి గురైన ఆర్టీసీ సంస్థను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ఆర్టీసీని అభివృద్ధి వైపు నడిపించడం జరుగుతుందన్నారు.ఎన్నో కోట్ల బకాయిలను గణనీయంగా తగ్గించి ఆర్టీసీ సంస్థకు పునరుద్ధరించడం జరిగిందన్నారు.

### గత పదేళ్ల బీఆర్ఎస్ - నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఆర్టీసీ పట్ల అవలంబించిన తీరు వ్యత్యాసం:

ఉద్యోగుల సంక్షేమం (పే రివిజన్ అండ్ డి ఏ) 2014--2023 (బీఆర్ఎస్ హయాం) పే పే రివిజన్ ఆలస్యంగా అమలు,2013 వేతన సవరణన 44%తో అమలు చేసి,బకాయిల కోసం బాండ్లు జారీ చేయబడింది.అలాగే 2017 వేతన సవరణలో భాగంగా,జూలై 2018 నండి 16% ఇంటరిమ్ రిలీఫ్ (ఐఆర్)అమలు చేయబడింది.ర్థలీఫ్ (×=) అమలు చేయబడింది.డి ఎ ఆలస్యంగా,అరియర్స్ లేకుండా అమలు,ఉదాహరణకు:01.07.2019 న ఇవ్వాల్సిన డిఏ 2022లో మాత్రమే అమలు చేసి బకాయిలు చెల్లించలేదు.2023--2026 నేడు కాంగ్రెస్ హయాంలో పే రివిజన్ పూర్తిస్థాయిలో అమలు,2017 వేతన సవరణ ఫిట్మెంట్ ను మే-2024 లో అమలు చేశారు.అలాగే 2013 వేతన సవరణకు సంబంధించినా మిగిలిన % బాండ్ బకాయిలను కూడా 2024 సంవత్సరంలో చెల్లించడం జరిగింది.డి ఎ సమయానికి ం అరియర్స్ తో అమలు,జనవరి 2024 నండి రావాల్సిన డిఏ లను అరియర్స్ తో సహా ఉద్యోగులకు చెల్లించబడింది.

### గత బిఆర్ఎస్ హయాంలో (2023 వరకు)

లి సిసిఎస్ రూ.1096.90 కోట్లు ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి (2023-2026) నేటి వరకు సిసిఎస్ బకాయిలు రూ.862 కోట్లకు చేర్చడం జరిగిందన్నారు.అదేవిధంగా పిఎఫ్ బకాయిలో గతంలో రూ.2108.15 కోట్లు ఉంటే నేడు వాటిని రూ.1714.39 కోట్లకు నియంత్రించగలిగామని చెప్పారు.గత పాలనలో ఎస్ఆర్బిఎస్ అండ్ ఎస్బిటి బకాయిలు: ?513.00 కోట్లు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం నాటికి అవి నియంత్రించి ?493.02 కోట్లకు పరిమితం చేయడం జరిగిందన్నారు.బ్యాంకు రుణాలు గత పదేళ్ల బీఆర్ఎస్ లో రూ. 1480.00 కోట్ల (2014 నుండి 2023 వరకు) నుండి రూ.2215.00 కోట్లకు చేరడం జరిగిందని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి (2023-2026) నేటి వరకు బ్యాంకు రుణాలు రూ. 2685.02 కోట్లు (మార్చి 2026 నాటికి) చేర్చి ఆర్థిక నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యల ద్వారా స్థిరత్వం సాధించామని వివరించారు.



### నియామకాలు ఉద్యోగ అవకాశాలు

2014--2023 నాడు కేవలం 12 జూనియర్ అసిస్టెంట్లు మాత్రమే నియామకం.2023--2026 నేడు4538 పోస్టులకు ప్రభుత్వం ఆమోదం,మెడికల్ ఆఫీసర్లను ఇప్పటికే నియమించబడడం,ట్రాఫిక్ మెకానికల్ సూపర్వైజర్ల రాత పరీక్షలు పూర్తి చేసుకొని,ప్రస్తుతం సర్టిఫికెట్ ధ్రువీకరణ ప్రక్రియ కొనసాగుతుంది.శ్రామికుల నియామక ప్రక్రియ ప్రస్తుతం సర్టిఫికెట్ ధృవీకరణ దశలో ఉంది.డ్రైవర్లు,కండక్టర్ల విషయంలో గతంలో నిర్లక్ష్యం వహించగా నేడు కాంగ్రెస్ హయాంలో ప్రస్తుతం భారీస్థాయిలో నియామకాలు చేపట్టామన్నారు.

### బస్సుల కొనుగోలు,సేవల విస్తరణ

2014--2023(గత బిఆర్ఎస్ హయాం) 2556 బస్సుల కొనుగోలు.

వ్యయం 700.51 కోట్లే,నవంబర్ 2023 నాటికి మొత్తం బస్సుల సంఖ్య 9,0742023--2026 నేడు కాంగ్రెస్ హయాంలో 2815 బస్సులు కొనుగోలు.వ్యయం 1078.04 కోట్లు,మార్చి 2026 నాటికి మొత్తం బస్సుల సంఖ్య 10,100.ఇలా గత పదేళ్లలో ఆర్టీసీ సంస్థ,ఆ సంస్థ కార్మికుల పట్ల బీఆర్ఎస్ అలసత్వం వహించి సంస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ 2023 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రస్తుతం టీ జి ఎస్ ఆర్ టి సి లో సమగ్ర అభివృద్ధి,ఆర్థిక పునరుద్ధరణ,ఉద్యోగ అవకాశాల పెరుగుదల,సేవల విస్తరణ స్పష్టంగా కనిపిస్తున్నాయి అన్నారు.గతంతో పోలిస్తే ప్రస్తుత కాలం అభివృద్ధి దిశగా గణనీయమైన మలుపు తీసుకుందన్నారు.


## పర్యావరణవేత్త సత్యనారాయణ పై దాడి అమానుషం

**కొంటు సాంబయ్య**



ఏన్కూర్, నేటి శుభోదయ::జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ పర్యావరణవేత్త దూషర్ల సత్యనారాయణపై సూర్యాపేట జిల్లా రాఘవపురంలో జరిగిన దాడిని సామాజిక ఉద్యమకారుడు, వన ప్రేమికుడు కొంటు సాంబయ్య తీవ్రంగా ఖండించారు. నాలుగు దశాబ్దాలుగా ఫ్లోరైడ్ విముక్తి కోసం, జల సాధన కోసం అపర భగీరథుడి లా పోరాడుతూ, 70 ఎకరాల్లో ప్రకృతి వనాన్ని సృష్టించిన మహోన్నత వ్యక్తిపై దుండగులు భౌతిక దాడికి దిగడం హేయమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి సత్యనారాయణ కి మెరుగైన వైద్యం అందించాలని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు.

## నాదేండ్ల భాస్కర్ రావు మృతి పట్ల సంతాపం తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఇటీవల పరమపదించిన ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదేండ్ల భాస్కర్ రావు మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్ళి నాదేండ్ల చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు . అనంతరం వారి కుమారుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ రావు ని పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## శ్రీరామగిరి పంచాయతీలో ముమ్మరంగా అభివృద్ధి పనులు



ఏన్కూరు , నేటి శుభోదయ::మండలంలోని శ్రీరామగిరి పంచాయతీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించిన స్థానిక నాయకులు వెంటనే చర్యలు చేపట్టారు. కాలనీలో నీరు సరిగా వెళ్లకపోవడంతో ఇబ్బందులు తలెత్తగా, జెసిబి యంత్రంతో కాలువను తవ్వించి నీరు సజావుగా ప్రవహించేలా మరమ్మత్తులు నిర్వహించారు.ఈ పనులను మాజీ ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు స్వయంగా పర్యవేక్షిస్తూ పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరా సాంబయ్య, పంచాయతీ కార్యదర్శి అనిల్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. స్థానికులు సమస్య పరిష్కారానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.



## 69 వ జాతీయ స్కూల్ గేమ్స్ సాఫ్ట్ బాల్ పోటీలలో కాంస్య పతకం సాధించిన కలగడ్డ కనిష్క,ప్రద్యున్న



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ :ఈనెల 16 నుండి 22 వరకు ఢిల్లీలో త్యాగరాజ్ స్టేడియంలో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ జాతీయ అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలలో జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులు కలగడ్డ కనిష్క,కలగడ్డ ప్రద్యున్న లు భారత సి బి ఎస్ సి జట్టు తరపున పాల్గొని జట్టుని తృతీయ స్థానంలో విజయంలో కీలక పాత్ర పోషించి కాంస్య పతకం అందుకున్న సందర్భంగా జక్రాన్ పల్లి గ్రామంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.జాతీయ పోటీలలో పతకాలు సాధించిన కలగడ్డ కనిష్క,కలగడధ ప్రద్యున్న ల విజయానికి కృషిచేసిన కోచ్ అనికేత్ లను జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ బండి పద్మ సత్యం,ఉపసర్పంచ్ నట్ట భోజన్న,జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్,సంయుక్త కార్యదర్శి చిప్ప నవీన్,జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్,తేజ హై స్కూల్ కరస్పాండెంట్ శంకర్,విద్యార్థుల తల్లిదండ్రులు రఘు కిషన్ తదితరులు ఘనంగా సన్మానించారు.

## సమ్మర్ క్యాంపును పరిశీలించిన

**:జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి : ఏప్రిల్ 25 నేటి శుభోదయ: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణల్లో భాగంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఖిలా వరంగల్ మండలం శంభునిపేటలో మైనారిటీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్‌లను శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, మరియు సమ్మర్ క్యాంప్‌లో నేర్చుకుంటున్న నైపుణ్యాలను పరిశీలించారు. విద్యార్థినుల ప్రతిభ, కార్యక్రమాల నిర్వహణపై అభినందించారు.చదువుతో పాటు ఇతర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వ్యక్తిగత వికాసానికి ఇలాంటి వసతులు దోహదపడతాయన్నారు.ఇందులో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారుల సిబ్బందికి పలు విషయాలు సూచించన చేశారు ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్,వార్డెన్స్ క్యాంపు సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయ రంగంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా,ఎన్ని పేర్లు మారినా కెసిఆర్ కు తిరుగులేదు

**ప్రజల హృదయంలో "తెలంగాణ గుండె చప్పుడు"గా నిలిచింది భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)**

**:ఎస్ వెంకటేష్**

రాజేంద్రనగర్,ఏప్రిల్25(నేటి శుభోదయ):తెలంగాణ రాజకీయ రంగంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా,ఎన్ని పేర్లు మారినా,ప్రజల హృదయంలో "తెలంగాణ గుండె చప్పుడు"గా నిలిచింది భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్)అనే భావనను ఎవరూ సులభంగా చెరపలేరని కాటేదాన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఉద్ఘాటించారు.ఒక పార్టీని కేవలం ఎన్నికల యంత్రంగా కాదు,ఒక ఉద్యమ చిహ్నంగా,ఒక ఆత్మగౌరవ ప్రతీకగా ప్రజలు గుర్తించినప్పుడు అది సాధారణ రాజకీయ సంస్థ కాదు,అది చరిత్రగా మారుతుందని ఆయన తెలిపారు.బిఆర్ఎస్ అలాంటి చరిత్ర.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ఒక్కరోజులో వచ్చిన ఫలితం కాదు.దశాబ్దాల అవమానం,అన్యాయం,నిర్లక్ష్యం,నీళ్ల కోసం,నిధుల కోసం,నియామకాల కోసం సాగిన దీర్ఘ పోరాటం ఫలితం.ఆ పోరాటానికి రాజకీయ రూపం ఇచ్చింది తెలంగాణ రాష్ట్ర సమితి అన్నారు.కేసీఆర్ నాయకత్వం ఆ ఉద్యమానికి దిశ,ధైర్యం,ధ్వని ఇచ్చిందన్నారు.ఉద్యమం వీధుల్లో నినాదంగా ఉండగా,దాన్ని ఢిల్లీ వరకు వినిపించిన శక్తి టిఆర్ఎస్.అందుకే ప్రజల మదిలో ఈ పార్టీకి ప్రత్యేక స్థానం ఏర్పడింది.ఇప్పుడు రాజకీయ పరిణామాల నేపథ్యంలో కొత్త పార్టీలు వస్తున్నాయి.పేర్లలో తెలంగాణ ఉంటుంది,జెండాల్లో




గులాబీ రంగు కనిపించవచ్చు,నినాదాల్లో ఉద్యమ స్ఫూర్తి వినిపించవచ్చు.కానీ చరిత్రను కాపీ చేయలేరు.ప్రజల గుండెల్లో నిలిచిన నమ్మకాన్ని కేవలం పేరుతో సంపాదించలేరు.ఒక ఉద్యమాన్ని వారసత్వంగా ప్రకటించడం సులభం,కానీ ఆ ఉద్యమాన్ని నిర్మించిన విశ్వాసాన్ని నిలబెట్టడం కష్టం.బిఆర్ఎస్‌పై విమర్శలు ఉండవచ్చు.అధికారంలో ఉన్న ప్రతి పార్టీలా తప్పులు జరిగి ఉండవచ్చు.కానీ తెలంగాణ నిర్మాణంలో ఆ పార్టీ పాత్రను ఎవరూ తిరస్కరించలేరు.రైతు బంధు,రైతు బీమా,కల్యాణ లక్ష్మి,మిషన్ భగీరథ,కాళేశ్వరం వంటి పథకాలు కేవలం పాలన కాదు,తెలంగాణకు స్వీయగౌరవం ఇచ్చే ప్రయత్నాలు.గ్రామీణ అభివృద్ధి నుంచి హైదరాబాద్ గ్లోబల్ ఇమేజ్ వరకు ఒక రాజకీయ దిశ కనిపించింది.ఈరోజు ప్రజల్లో అసంతృప్తి ఉన్నా,అది ఉద్యమ జ్ఞాపకాన్ని చెరపలేదు.అందుకే ప్రత్యామ్నాయం గురించి మాట్లాడినప్పుడల్లా ప్రజల చూపు మళ్లీ బిఆర్ఎస్ వైపు తిరుగుతుంది.ఎందుకంటే వారికి అది కేవలం పార్టీ కాదు,తమ పోరాటపు గుర్తు. ఒకసారి హృదయంలో చోటు సంపాదించిన శక్తిని ఎన్నికల ఓటమితో కొలవలేరు.తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తులు రావచ్చు.ప్రజాస్వామ్యంలో అది సహజం.కానీ "తెలంగాణ గుండె చప్పుడు" అనే స్థానాన్ని సంపాదించాలంటే కేవలం పార్టీ స్థాపన సరిపోదు,ప్రజల బాధలో నిలబడాలి,వారి ఆశలో నడవాలి,వారి చరిత్రలో భాగం కావాలి.ఆ పరీక్షలో నిలిచిన పార్టీ బిఆర్ఎస్.ఎన్ని పార్టీలు వచ్చినా,ఎన్ని విభజనలు జరిగినా,తెలంగాణ ఆత్మతో పుట్టిన ఉద్యమానికి అసలు ప్రతిరూపం బిఆర్ఎస్ అనే భావన బలంగా ఉంది. రాజకీయాలు మారవచ్చు, నాయకులు మారవచ్చు,కాలం మారవచ్చు-కానీ ఒక జాతి గుండె చప్పుడు మారదు. తెలంగాణ గుండె చప్పుడు ఇప్పటికీ బిఆర్ఎస్





## రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ చేరవేసేందుకు కృషి

**అమెజాన్,హెడ్ హెల్లయ్ ఫౌండేషన్**




రాజేంద్రనగర్,ఏప్రిల్ 25(నేటి శుభోదయ):రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ చేరవేసేందుకు కంకణ బద్దులై ఉన్నామని తెలిపారు.శనివారం అమెజాన్,హెడ్ హెల్లయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపాలిటీ ఖాజీగల్లీలోని అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వ పథకాల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా కేంద్రప్రభుత్వ,రాష్ట్ర ప్రభుత్వ అనేక పథకాల గురించి అవగాహన కల్పించడమే కాకుండా అర్హులైన అభ్యర్థులకు దగ్గరుండి అప్లికేషన్ పూర్తి చేయించారు.ఈ అవకాశాన్ని అక్కడి ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు.ఈకార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందించే పథకాలను ప్రజల వద్దకు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో అమెజాన్,హెడ్ హెల్లయ్ ఫౌండేషన్స్ వారికి సహాయ సహకారాలు అందించిన అంగన్వాడీ కేంద్రం టీచర్ రిస్వానా,అంగన్వాడీ కేంద్రం సూపర్వైసర్,స్థానిక పెద్దలు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నామని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## శంషాబాద్ విమాన ఆశ్రయానికి మరోసారి బాంబు బెదిరింపు



రాజేంద్రనగర్, ఏప్రిల్,25 (నేటి శుభోదయ): శంషాబాద్ ఎయిర్ పోర్టుకు మరోసారి బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది.విమాన ఆశ్రయం టెర్మినల్ లో బాంబు పెట్టినట్లు అగంతకులు మెయిల్ వేశారు.దీంతో ఏర్పోర్ట్ మొత్తం ఒక్కసారిగా కలకాలం రేగింది.బాంబు బెదిరింపు విషయం తెలిసిన ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.మరో వైపు సిఐఎస్ఎఫ్ సెక్యూరిటీ వింగ్ వెంటనే తనిఖీలు చేపట్టింది.తనిఖీల అనంతరం ఎటువంటి బాంబు లేదని నిర్ధారించింది. ఎవరో ఆకతాయిలు ఉద్దేశ పూర్వకంగా ఈ చర్యకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు.దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.కాగా ఇటీవల దేశవ్యాప్తంగా పాఠశాలలు విమానాశ్రయాలు న్యాయస్థానాలు వంటి వాటికి తరచుగా ఇలాంటి ఈమెయిల్ వస్తున్నాయి.

## సంగారెడ్డి జిల్లాలో నూతన అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ప్రారంభించిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులు సురేపల్లి నంద



సంగారెడ్డి ఏప్రిల్ 25 శుభోదయప్రతినిధి: సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం నాడు నూతన అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మరియు సంగారెడ్డి జిల్లా పరిపాలనా న్యాయమూర్తి సురేపల్లి నంద ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, అనిల్ కుమార్ జుకంటి హాజరయ్యారు.ఈ కార్యక్రమం సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భావాని చంద్ర ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సంజీవ రెడ్డి మరియు ఇతర సభ్యుల సమక్షంలో నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భావాని చంద్ర మాట్లాడుతూ, ఈ కోర్టులో పటాన్ చెర్వు మరియు బీడీఎల్ భానూర్ పోలీస్ స్టేషన్‌లకు సంబంధించిన కేసుల విచారణ జరుగుతుందని తెలిపారు. జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి అమిషి జగియన్ ఈ కోర్టుకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి న్యాయవాదులు, న్యాయ శాఖ అధికారులు మరియు సంబంధిత అధికారులు హాజరయ్యారు.



## కొత్త రాజకీయ పార్టీకి అంకురార్పణ

**పార్టీ జెండా రంగుల చీరలో మెరిసిన కవిత**



హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ స్టేట్ పాలిటిక్స్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకోబోతోంది. మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇవాళ తన కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావానికి అంకురార్పణ చేశారు.ముహూర్తం ప్రకారం బంజారాహిల్స్ లోని తన నివాసంలో ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు.- పార్టీ జెండా రంగుల చీరలో కవిత పార్టీ ప్రకటనకు ముందు కవిత నివాసం వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తన భర్త అనిల్ కుమార్‌తో కలిసి ఆమె పూజలు నిర్వహించగా, అనంతరం ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత ధరించిన చీర అందరి దృష్టిని ఆకర్షించింది. కొత్త పార్టీ జెండాకు ఎంపిక చేసిన ప్యారెట్ గ్రీన్, డార్క్ బ్లూ అంచుతో ఉన్న రంగులతో కూడిన చీరను ఆమె ధరించారు. ఇది ఆమె సిద్ధాంతాలకు, పార్టీ కొత్త అజెండాకు సంకేతమని కార్యకర్తలు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు.- మేడ్చల్ వేదికగా భారీ బహిరంగ సభ నివాసం వద్ద పూజల అనంతరం కవిత మేడ్చల్ జిల్లా మున్నేరాబాదు లో జరగనున్న భారీ బహిరంగ సభకు బయలుదేరారు. అక్కడే ఆమె తన కొత్త పార్టీ పేరు, జెండా, విధివిధానాలను అధికారికంగా ప్రకటించనున్నారు. 'వాయిస్ లేని వారికి గొంతుకగా' తన పార్టీ నిలుస్తుందని ఆమె ఇప్పటికే స్పష్టం చేశారు. కాగా సెప్టెంబర్ 2025లో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత, ఇప్పుడు సొంతంగా పార్టీ పెట్టి రంగంలోకి దిగడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలే తన ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించడంతో, రాబోయే రోజుల్లో రాజకీయ పోరు మరింత రసవత్తరంగా మారనుంది.

## ఆర్టీసీ జేఏసీ నాయకులతో, కార్మికులతో భేటీ అయిన నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ :ఆర్టీసీ కార్మికుల సమ్మె విరమించిన సందర్భంగా నగర కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ డిపో 1 కి వెళ్లి ఆర్టీసీ జేఏసీ నాయకులతో,కార్మికులతో మాట్లాడుతూ.... మొన్న ఆర్టీసీ సమ్మెలో కార్మికుల వద్దకు వచ్చి వారి డిమాండ్లను విని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని,పలు చర్చల తర్వాత డిమాండ్లకు ఆమోదం తెలిపిన సందర్భంలో హర్షం వ్యక్తపరుస్తూ,కెసిఆర్ ప్రభుత్వం ఆర్టీసీలో యూనియన్లని తీసేస్తే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం యూనియన్లను ప్రవేశపెడుతున్నదని అలాగే అతి త్వరలో యూనియన్ ఎలక్షన్స్ కూడా ఆర్టీసీలో నిర్వహించబడతాయని,2021 పి ఆర్ సి 11% వేతనాలు పెంచడానికి అంగీకారం కుదిరిందని,ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసుకోవడానికి ప్రక్రియ కూడా ప్రారంభించడం జరిగిందని,హైదరాబాదులో ఉన్న ఉద్యోగులను ఎలక్ట్రిక్ బస్సుల రాకతో ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడం అనేది నిలుపుదల చేస్తున్నారని తెలిపారు.ఆర్టీసీలో ఈ పెంచిన పనిభారాలు తగ్గించబడతాయని చట్టం ప్రకారం ఆర్టీసీ వారికి కూడా అందరిలాగా 8 గంటల పని సమయం వర్తిస్తుందని,12 గంటలు పని ఉంటే స్పెషల్ ఆఫ్ లు ఇవ్వబడతాయని తెలిపారు.ఇవేగాక ఇంకా ఆర్టీసీ డిమాండ్లలో 30 వరకు ఆమోదం తెలుపుతూ ప్రజాప్రభుత్వంలో ఎవరు కూడా ఇబ్బంది కలగకుండా చూసే బాధ్యత కాంగ్రెస్ సర్కార్ తీసుకుంటుందని ఈ సందర్భంగా మాట్లాడారు.

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



ఆందోల్ నియోజకవర్గం - మునిపల్లి ఏప్రిల్ 25 నేటి శుభోదయ ప్రతినిధి: మండలంలో బుదేరా లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్ వార్షికోత్సవం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలో మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ ను ప్రారంభించామన్నారు. తెలంగాణ ప్రాంతంలో మొట్టమొదటి రెసిడెన్షియల్ స్కూల్ ఆందోల్ నియోజకవర్గంలోని బుదేరాలో



ప్రారంభించడం జరిగిందన్నారు. బుదేరా రెసిడెన్షియల్ స్కూల్ లో డిజిటల్ విద్యను అందిస్తున్నామన్నారు విద్యార్థుల కోసం ఆధునిక బెడ్స్ కిచెన్ వేర్స్ అందించమన్నారు విద్యార్థినులకు అవసరాల కోసం ఉజ్వల భవిష్యత్తు ,బలమైన పునాది కోసం మౌలిక



సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రెసిడెన్షియల్ స్కూల్లో క్రీడా సదుపాయాలు కల్పనకు, డిజిటల్ లైబ్రరీ, పుస్తకాలను సమకూర్చామని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. బుదేరా రెసిడెన్షియల్ స్కూల్ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ రెసిడెన్షియల్ స్కూల్ గా అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆకాంక్షించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో విద్యా , వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఆందోల్ నియోజకవర్గం విద్య, వైద్య రంగాల హబ్ గా అభివృద్ధి చెందుతుందన్నారు. ఆధునిక మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడారు. విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెడల్స్, ప్రశంస పత్రాలను అందజేశారు.

## మహేశ్వరంలో ఘనంగా హిందూ సమ్మేళనం

### ధర్మ పరిరక్షణకు ఐకమత్యమే మార్గం





( నేటి శుభోదయ మహేశ్వరం ఏప్రిల్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం ఉప మండలం ఆధ్వర్యంలో శనివారం రోజున నిర్వహించిన హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. హిందూ సమాజ ఐక్యతను చాటిచెబుతూ జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ముఖ్య అతిథుల సందేశం:ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమాన్ యోగేష్ ప్రభు స్వామీజీ జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మేళనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,... సనాతన ధర్మం ప్రపంచానికి శాంతిని బోధిస్తుందని, అటువంటి ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి హిందువుపై ఉందన్నారు. ముఖ్య వక్తలుగా పాల్గొన్న శ్రీ కుర్ర జయదేవ్ మరియు శ్రీమతి తిరుమల వనజ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా హిందూ సమాజం ఐకమత్యంతో ఉన్నప్పుడే ధర్మ బలోపేతం సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు.భారీగా తరలివచ్చిన జనసందోహం:మహేశ్వరం ఉప మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు మరియు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. హిందూ సమాజ బలోపేతం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు: కార్యక్రమంలో భాగంగా శ్రీ అక్షర స్కూల్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తి పాటలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.ముగింపు: హిందూ సమాజంలో చైతన్యం నింపడానికి, యువతలో ధర్మం పట్ల అవగాహన కల్పించడానికి ఇటువంటి సమ్మేళనాలు దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. జై శ్రీరామ్ నినాదాలతో మహేశ్వరం పురవీధులు మారుమోగాయి.సౌజన్యంతో: నిర్వాహకులు, హిందూ సమ్మేళనం,మహేశ్వరం ఉప మండలం.

## యోగి పాలనలో పరాకాష్టకు మహిళలపై అత్యాచారాలు

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ లో యోగి ప్రభుత్వ పాలనలో మహిళలపై అత్యాచారాలు పరాకాష్టకు చేరాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, లోక్ సభ ఎంపి ప్రియాంక గాంధీ శనివారం పేర్కొన్నారు. ఒక మహిళపై అత్యాచారం జరిగిన ప్రతిసారి బాధితురాలి కుటుంబాన్ని మరింత వేధించడం లిఖించని చట్టంగా మారిందని మండిపడ్డారు. ఘాజీపూర్ లో ఒక బాలిక హత్య, ఆందోళనలకు, నిరసనలకు దారితీసిన ఘటనపై ప్రియాంక గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘాజీపూర్ లో బాలిక హత్య కేసులో , మొదట కేసు నమోదు చేసేందుకు విముఖత చూపడం, ఆ తర్వాత బాధితురాలి కుటుంబానికి బెదిరింపులు, అధికార హోదాలో ఉన్న వ్యక్తులు గందరగోళం సృష్టించడం వంటి రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని స్పష్టం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి పాలనలో మహిళపై అత్యాచారం జరిగినప్పుడల్లా, బాధితురాలిని మరింత వేధించడం అనేది లిఖించని చట్టంగా మారిందని అన్నారు. మహిళల గురించి ప్రధాని మోడీ ఇచ్చే వాగ్దానాలు కేవలం బూటకమని అన్నారు. ఉన్నావో, హత్రాస్, ప్రయాగ్ రాజ్, ఘాజీపూర్ ఎక్కడైతే మహిళలపై అన్యాయం జరిగిందో, అక్కడ బిజెపి తనకున్న పూర్తి అధికారంతో బాధితురాలికి వ్యతిరేకంగా, అణచివేసే వారి పక్షాన నిలుస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఈ అన్యాయాన్ని చూస్తున్నారని అన్నారు. బిజెపి పాలనలో అణగారిన, వెనుకబడిన వర్గాలపై అక్రమాలు అనేక రెట్లు పెరిగాయని యుపి కాంగ్రెస్ నేత అనిల్ యాదవ్ పేర్కొన్నారు. అధికారుల మద్దతుతోనే ఘాజీపూర్ లో రాజకీయ కార్యకర్తల బృందంపై దాడి జరిగిందని, తమ హక్కులను డిమాండ్ చేసే గొంతుకలను అణచివేయడానికి బిజెపి ప్రభుత్వం గూండాలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. గతవారం ఘాజీపూర్ లోని కటారియాలో విశ్వకర్మ సామాజిక వర్గానికి చెందిన 16ఏళ్ల బాలిక హత్యకు గురైన సంగతి తెలిసిందే.

## జపాన్ లో కార్చిచ్చు

న్యూఢిల్లీ : ఉత్తర జపాన్ లోని ఒక పట్టణంలో నివాస ప్రాంతాల సమీపంలో అడవుల్లో కార్చిచ్చు రగులుకుంది. వేర్వేరు ప్రాంతాల్లో రెండు అగ్నిప్రమాదాలు జరగడం వల్ల నివాసితులు త్రీవ ఇబ్బందులు పడ్డారని అధికారులు శుక్రవారం వెల్లడించారు. దాదాపు మూడు వేల మందిని ఆ ప్రదేశం నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. బుధవారం మధ్యాహ్నం ఇవాటే ప్రిఫెక్చర్‌లోని ఒక పర్వత ప్రాంతంలో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత సుమారు రెండు గంటల తర్వాత దాదాపు 10 కిలోమీటర్ల (6.2 మైళ్ల) దూరంలో ఉన్న ఒట్సుచి పట్టణం సమీపంలో మరో అగ్నిప్రమాదం సంభవించింది. అయితే అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు అర్పేందుకు ప్రయత్నిస్తున్నటికీ శ్రుకవారం రోజుకి కూడా ఇంకా అదుపులోకి రాలేదని ప్రభుత్వ ప్రసార సంస్థ ఎన్ హెచ్ కె తెలిపింది. కాగా, ఈ అగ్నిప్రమాదాల వల్ల సుమారు 2,905 ఎకరాలకు పైగా ఉన్న వన్యజాతి నాశనమైంది. 1,541 కుటుంబాలు, 3,233 మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరందరిని అగ్నిమాపక సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఒక గృహంతోపాటు, ఏడు భవనాలకు మంటలు అలుముకున్నాయి.

# ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ ఏప్రిల్ 25 నేటి శుభోదయ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని కీటక జనిత వ్యాధుల నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నిజాంబాద్ నగరంలోని వినాయక్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రపంచ మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి రాజశ్రీ జండా ఉపి ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం ప్రాంతంలో వీధుల గుండా ర్యాలీలో దోమల నివారణ,పరిసరాల పరిశుభ్రత,ఫ్రైడే డ్రై డే,చిన్న ప్రాణులు పెద్ద ప్రమాదం,మనందరి పంతం మలేరియా అంతం,దోమలు పుట్టొద్దు దోమలు కుట్టొద్దు,నీటి నిల్వలను తొలగించండి,దోమతెరలను వాడండి,మన ఆరోగ్యం మన చేతుల్లో లాంటి అవగాహన కలిగించే నినాదాలు చేస్తూ తిరిగి పట్టణ ఆరోగ్య కేంద్రం వద్దకు చేరుకొనీ అక్కడ అవగాహన కలిగించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా మలేరియా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తారీకు రోజున నిర్వహించుకుంటామని,ప్రజలందరూ దోమల నివారణలో భాగస్వాములు కావాలన్నారు,ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ఇచ్చిన నినాదం "మలేరియాను అంతం చేసే దిశగా కృషి,ఇప్పుడు మనం చేయగలశీ,ఇప్పుడు మనం తప్పక చేయాలి" అనే నినాదంతో సంవత్సరం పొడుగునా మలేరియా నివారణ చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి ఒక్కరూ ఇల్లు,ఇంటి పరిసరాల్లో నీరు






నిల్వ ఉండకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని,దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వీధుల్లో ఉండే మున్సిపల్,గ్రామపంచాయతీ త్రాగునీటి నల్లాలకి ఆన్ ఆఫ్ టూటీలను నిర్మించుకోవాలని ఇంటి చుట్టుపక్కల ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి ఒక్కరూ కిటికీలకు,డోర్లకు దోమతెరలను వాడాలని,జిల్లాలో గత ఐదు సంవత్సరాల నుండి మలేరియా వ్యాధి నమోదు కాలేదని కానీ దోమల ద్వారా వ్యాపించే ఇతర వ్యాధులు నమోదు అవుతున్నాయని డెంగీ లాంటి వాటిని కూడా నమోదు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఏఎన్ఎంలు ఆశాలు గృహ సందర్శనలో జ్వర సర్వేను నిర్వహించి రక్తపూతలను పకడ్బందీగా సేకరించాలన్నారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ఒకవేళ నమోదవుతే ఆ ఇంట్లో ఇంటి చుట్టుపక్కన నివసించే 100 ఇండ్ల వరకు యాంటీ లార్వెల్ స్ప్రే,కాంటాక్ట్ రక్త పూతల సేకరణ జరపాలని,ఫ్రైడే డ్రైడే నీ పకడ్బందీగా నిర్వహించాలని,పంచాయతీరాజ్,మునిసిపల్,మిగతా శాఖల సమన్వయశీతో కార్యక్రమాలు చేపట్టాలని ఇంటి చుట్టూ పాత టైర్లు,పగిలిన కుశీడలు,కుండీలు,ప్లాస్టిక్ గ్లాసులు,కొబ్బరి బొండాలు,కొబ్బరి చిప్పల్లో మొదలగు వాటిల్లో నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో నిజామాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ సికందర్ నాయక్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలత,ఏఎంఓ సలీం,డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,సబ్ యూనిట్ అధికారులు,హెచ్ఈఓలు వెంకట్ రవి,గోవర్ధన్,నాగరాజు లింభారెడ్డి,రవిచందర్,పిహెచ్ఎన్ సుకన్య,కిషన్,అశోక్ మధుసూదన్ శాంత కుమారి,పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇలాంటి ఓ అంతర్యుద్ధం జరుగుతోందని తెలుసా?

మనుషుల చరిత్రలో యుద్ధాలు, అంతర్యుద్ధాలు తరచుగా కనిపిస్తాయి. రాజ్యాల కోసం, మతాల కోసం, జాతుల కోసం జరిగిన ఈ పోరాటాలు సమాజాలను శాశ్వతంగా మార్చేశాయి. కానీ మనం ఇప్పుడు చెప్పుకోబోయేది కాస్త ఆశ్చర్యకరమైన విషయమే. ఇలాంటి అంతర్యుద్ధాలు జరుగుతాయని.. వాటి ఫలితంగా 11 ఏళ్లుగా నిత్యం కారడవిలో రక్తపాతం జరుగుతోందని మీకు తెలుసా?.. ఉగాండాలోని కిబాలే నేషనల్ పార్క్.. ప్రపంచంలోనే అతిపెద్ద చింపాంజీ సమూహంగా పేరుగాంచిన న్గోగో కమ్యూనిటీకి కేరాఫ్. సాధారణంగా చింపాంజీలు 50 లోపే ఒక సమూహంగా ఉంటాయి. కానీ, న్గోగో జాతివి మాత్రం 200లకు పైనే కలిసి ఉండేవి. ఇది పరిశోధకులను ఎంతో ఆశ్చర్యపరిచేది. ఒకప్పుడు కలిసే ఉంటూ.. కలిసే వేటాడుతూ.. కాలం వెళ్లదీస్తుంటాయివి. అలాంటిది ఓరోజు అనూహ్యమైన పరిస్థితి చోటు చేసుకుంది. ఉన్నట్లుండి.. ఆ చింపాంజీ గ్రూప్ రెండుగా విడిపోయింది. ఒకదానితో మరొకటి విచిత్రంగా ప్రవర్తించడం మొదలుపెట్టాయి. నెమ్మదిగా అది ఘర్షణలకు దారి తీసింది. మనుషుల్లాగే.. అవి గ్యాంగ్ వార్‌లు చేస్తుండడం, పక్కా ప్లానులతో ప్రత్యర్థులు దాడులు చేయడం ఆశ్చర్యం కలిగించాయి. చివరకు వాటిలో అవి కొట్టుకుని చంపుకునే దాకా వెళ్లింది పరిస్థితి. అలా.. 2015 నుంచి ఇప్పటిదాకా ఏడు పెద్ద చింపాజీలు, మరో 17 పిల్ల చింపాంజీలు మరణించాయి. మరో 14 చింపాంజీలు జాడ లేకుండా పోయాయి. ప్రస్తుతం వెస్టర్న్ గ్రూప్, సెంట్రల్ గ్రూప్‌ల మధ్య అంతర్యుద్ధంతో నిత్యం కిబాలేలో రక్తం చిందుతోంది. ప్రఖ్యాత పరిశోధకుడు ఆరన్ సాండెల్ ఈ సంఘటనను "చింపాంజీల సివిల్ వార్"గా అభివర్ణించారు. 2014లో ఆ కమ్యూనిటీని అదుపు చేసిన కొన్ని చింపాజీలు వ్యాధులతో చనిపోవడం.. కొత్త 'ఆల్ఫా మేల్' రావడం వల్ల సంబంధాలు బలహీనపడ్డాయని చెబుతున్నారాయన. ఆయన మాటల్లో.. ఇది



మనుషుల మధ్య మతం, జాతి కోసం జరుగుతున్న యుద్ధంలా కాదు. సంబంధాలు, ఆధిపత్యం, సామాజిక బంధాలు బలహీనపడటం వల్లే చింపాంజీల మధ్య విభజన జరిగింది అని అభిప్రాయపడ్డారు. ఈ సంఘటనను 70వ దశకంలో జేన్ గూడాల్ గోంబే నేషనల్ పార్క్(టాంజానియాలోని అతి చిన్న నేషనల్ పార్క్)లో జరిగిన "ఫోర్ ఇయర్ వార్"తో పోలుస్తున్నారు. అప్పట్లో కూడా ఒకే సమూహంలో పెరిగిన చింపాంజీలు.. కహామా, కసకెలా కమ్యూనిటీలుగా విడిపోయి చంపుకున్నాయి. అయితేనీ వైరంతో తక్కువ కాలంలోనే ఆ జాతి మొత్తం తుడిచిపెట్టుకుని పోయింది. న్గోగో చింపాంజీల యుద్ధం ఎలా ముగుస్తుందో పరిశోధకులకు అంతుచిక్కడం లేదు. ఇక్కడ మూడు అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. ఒకటి.. సెంట్రల్ గ్రూప్ తమను తాము బలపరుచుకుని రక్షించుకోవడం. రెండోది.. వెస్టర్న్ గ్రూప్ పూర్తిగా ఆధిపత్యం సాధించి సెంట్రల్ గ్రూప్‌ను అంతమొందించడం. మూడోది.. రెండు గ్రూపులు మళ్లీ కలిసిపోవడం. అయితే చివరిది చాలా అరుదుగా జరిగే అవకాశం అని పరిశోధకులు చెబుతున్నారు.

# 'డిజిటల్' కేసులో పరిహారం!

జేబులు కొట్టడం, దారి దోపిడీలు చేయడం, దొంగతనాలకు పాల్పడటం, నమ్మించి మోసగించటం... ఇవన్నీ పాతకాలపు నాటు పద్ధతులు. 2016లో పెద్దనోట్ల రద్దుతర్వాత దేశంలో ఆన్‌లైన్ చెల్లింపులు మొదలై వీటన్నిటినీ మరపించేలా కొత్త కొత్తదోపిడీ విధానాలు రంగప్రవేశం చేస్తున్నాయి. అందులో తాజాగా వచ్చిచేరిన 'డిజిటల్ అరెస్టు' వీటన్నిటినీ తలదన్నింది. ఈ మార్గాల్లో పౌరులు కోల్పోతున్న సొమ్ము వందల్లోంచి వేలల్లోకి... అక్కడి నుంచి లక్షలు దాటి ఇప్పుడు కోట్లాది రూపాయలకుచేరటంతో మన వ్యవస్థల్లో చలనం వచ్చినట్టుంది. అందుకే కావొచ్చు... ఇటీవల రిజర్వ్ బ్యాంకు స్వతంత్ర ప్రతినిధి (అంబుడ్స్‌మన్) ఈ తరహాలో రూ. 22.93 కోట్లు పోగొట్టుకున్న నరేష్‌చంద్ర అనే బాధితుడికి కోటీ 31 లక్షల పరిహారం చెల్లించాలని అయిదు బ్యాంకుల్ని ఆదేశించింది. ఆన్‌లైన్ లావాదేవీల్లో లక్షలాది రూపాయలు నష్టపోతున్న బాధితులు తమ మూర్ఖత్వాన్నీ, తెలివితక్కువతనాన్నీ తిట్టుకుని రోదిస్తు న్నారు. 'డిజిటల్ అరెస్టు'లో రూ. 8 కోట్లు కోల్పోయిన ఉదంతంలో పంజాబ్ మాజీ ఐజీ అమర్‌సింగ్ చాహల్ ఆత్మహత్యాయత్నం చేశారు. ఫిర్యాదులిచ్చినా తిరిగి రాబట్టుకునే సొమ్ము అంతంతమాత్రంగానే ఉంటున్నది. సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేయ టానికి వెళ్తే 'ఆ మాత్రం తెలియదా?' అంటూ ఎదురయ్యే చీవాట్లను భరించటంఅదనపు కష్టం. ఇలాంటి పరిస్థితుల్లో అంబుడ్స్‌మన్ నిర్ణయం బాధితులకు ఉపశమనంకలిగిస్తుంది. ఈ మోసాలు పౌరులకు పెద్ద తలనొప్పిగా మారాయి. సాక్షాత్తూ ప్రధాని నరేంద్ర మోదీయే 'మన్ కీ బాత్'లో 'డిజిటల్ అరెస్టు' మోసాల గురించి ప్రస్తావించాక, మీడియాలో రిజర్వ్ బ్యాంకు తరఫున భారీ ప్రకటనలివ్వటం మొదలైనాక జనంలో ఏదోమేరకు చైతన్యం వచ్చిన సంగతి వాస్తవమే. అయితే ఇంకా మోసపోయేవారిసంఖ్య తగ్గటం లేదు. గత ఆర్థిక సంవత్సరంలో ఈ మోసాల కారణంగా జనం రూ. 34,771 కోట్లు కోల్పోయారని రిజర్వ్ బ్యాంకు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో కేవలం 'డిజిటల్ అరెస్టు'ల వాటాయే రూ. 1,900 కోట్లు ఉంది. 2022లో 10.29లక్షలున్న కేసులు 2024 నాటికి 22.68 లక్షలకు చేరాయి. గత మూడేళ్లలో జనం నుంచి మాయగాళ్లు కొట్టేసిన సొమ్ము 1.25



లక్షల కోట్లు! సిబ్బంది కొరత మాటెలావున్నా, పోలీసు విభాగాల్లో సైబర్ నేరాల దర్యాప్తు, ఆచూకీ రాబట్టడం వగైరాల్లో చాలామందికి పకడ్బందీ శిక్షణ లేదు. ఈ మాదిరి నేరాలకు పాల్పడేవారు వేరే రాష్ట్రాలకూ, వేరే దేశాలకూచెందినవారు కావటం, దర్యాప్తు చేయటానికి పెద్ద ఆటంకంగా మారింది. నియంత్రణ వ్యవస్థలు ఈ మోసాలను అరికట్టడానికి కొత్త ఉపకరణాలు కనుక్కొనే లోగానే నేరగాళ్లు ఏఐతో, ఇతరేతర మార్గాల్లో జనాన్ని బురిడీ కొట్టిస్తున్నారు. 2000 సంవత్సరంలో వచ్చిన ఐటీ చట్టం, 2023 నాటి డేటా పరిరక్షణ చట్టం వంటివి మధ్యస్తంగా ఉండే సంస్థలపై బాధ్యత మోపాయి. కానీ ఆచరణలో పెద్దగా ప్రయోజనం లేదు. అంబుడ్స్‌మన్ నిర్ణయం ఈ నేరాలను అరికట్టడంలో ముందడుగు. అసలు ఖాతాదార్లకు తెలియకుండా దొంగసొమ్ము రాకపోకలకు నేరగాళ్లు వాడుకునే 'మ్యూల్ అకౌంట్‌ల' పనిబట్టేందుకు ఇటీవల ప్రయత్నాలు మొదలయ్యాయి. బ్యాంకుల నిష్క్రియాపరత్వం కావొచ్చు... సిబ్బంది కుమ్మక్కుకావటం వల్ల కావొచ్చు ఇవిఇన్నాళ్లూ నిర్నిరోధంగా సాగిపోయాయి. తెలుగు రాష్ట్రాల్లో నేరగాళ్లకు సహకరించేబ్యాంకు సిబ్బందిని పోలీసులు ఈమధ్యే అరెస్టు చేశారు. ఈ మార్గంలోనే అంబుడ్స్‌మన్ సైతం ఖాతాదారు వివరాలు సేకరించటానికి, ద్రవ్య అక్రమ చలామణిని అరికట్టడానికి ఉన్న నిబంధనల్ని పాటించటంలో అలసత్వం ప్రదర్శించినందుకు నరేష్‌చంద్ర కేసులో పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. అయితే దీంతో ఆయన సంతృప్తిపడదల్చుకోలేదు. రిజర్వ్‌బ్యాంకు మార్గదర్శకాలు పాటించని ఆ బ్యాంకులనుంచి తాను కోల్పోయిన మొత్తం రూ. 22.93 కోట్లు ఇవ్వటంతోపాటు నష్టపరిహారం, వడ్డీ, క్యాపిటల్ గెయిన్స్ పన్నుకయ్యే ఖర్చుతో సహా వెనక్కి ఇప్పించాలని నరేష్‌చంద్ర పోరాడతానంటున్నారు. ఆన్‌లైన్ మోసాల్లో బాధితులుగా మారుతున్నవారు పోలీసు కేసులు పెట్టడంతోపాటు, బ్యాంకుల అలసత్వం ఉన్నపక్షంలో వాటిపై కూడా న్యాయపోరాటం చేయటానికినరేష్‌చంద్ర కేసు స్ఫూర్తిగా నిలుస్తుందనటంలో సందేహం లేదు.